Issued—15-11-1954



ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

MONDAY, 11th JANUARY 1954

VOLUME III — No. 4

CONTENTS

PRINTED BY SREE PANDURANGA PRESS, ELURU
FOR THE OFFICER-IN-CHARGE
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1954

PRICE, 6 *annas*

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Monday, 11th January 1954

The House met in the Assembly Chamber, Kurnool, at Nine of the Clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

I. QUESTIONS AND ANSWERS

I. STARRED QUESTIONS

Amendments to the Constitution

94-AQ - Sri T. LAKSHMINARAYANA REDDI :— Will the Hon. the Minister for Finance and Law be pleased to state whether the Andhra Government are asked by the Central Government to propose any amendments to the Constitution ?

The Hon. Sri T. VISWANATHAM :—Yes, Sir.

Sri T. LAKSHMINARAYANA REDDI :—వారికి ఏమి సలహాలు యిచ్చారండీ?

The Hon. Sri T. VISWANATHAM :—కొంత సమాధానము యిచ్చాము, ఇంకా చేయువలసిన సూచన లున్నాయి.

Sri C. V. K. RAO :—కేంద్ర ప్రభుత్వమువారు ఏమి అడిగారు?

The Hon. Sri T. VISWANATHAM :— లక్ష్మీనారాయణ రెడ్డిగారు చేసిన ప్రశంసపైన అడిగారు.

Sri C. V. K. RAO :—లక్ష్మీనారాయణరెడ్డిగారు ఏమని అడిగారో చెప్పుతారా ?

The Hon. Sri T. VISWANATHAM :— వారి ప్రశ్న చదువమని మనవి చేస్తున్నాను.

Sri T. LAKSHMINARAYANA REDDI :— కేంద్ర ప్రభుత్వము ఈ ప్రభుత్వాన్ని ఏమి అడిగింది? ఈ ప్రభుత్వము ఏమి సలహాలు ఇచ్చింది ?

Mr. SPEAKER:-This would have been conveniently put in the main question itself.

The Hon. Sri T. VISWANATHAM :— వారు దీనిని చాలా రహస్యంగా అడిగారు. సమాధానము ఇవ్వడానికికూడ 10 రోజులుమాత్రమే time ఇచ్చారు. ఈ 10 రోజులలో, ఈ విషయములో అన్ని డిపార్టుమెంటులను consult చేసి వారి అభిప్రాయములు సేకరించడం చాలాకష్టము. కాబట్టి ఎంతవరకు information ఉందో, అంతవరకు మంచివని తోచినటువంటి సలహాలు కొంతమట్టుకు ఇచ్చాము. తక్కిన విషయాలన్నీ చెప్ప డానికి సాధ్యంకాదు.

Sri K. VENKIAH :— ప్రభుత్వమువారు కేంద్రప్రభుత్వానికి కొంతమట్టుకు వ్రాశామని చెప్పుతున్నారు. ఆ వ్రాసిన విషయాలైన సభ్యులకు చెప్పటకు అవకాశ ముంటుందా ?

Mr. SPEAKER:—The answer to this question is contained in the previous answer. The Hon. Minister says that he cannot divulge them now.

Sri P. PUNDARIKAKSHA CHARYULU :— ప్రభుత్వమువారు మంచివని తోచినసలహాలు ఇచ్చామంటున్నారు. అవేవో సభ్యులకు తెలియజేస్తారా ?

Mr. SPEAKER :— That is begging the question

Tenali Municipal Drainge Scheme.

*94-B. Q. - Sri A. VENKATARAMAIAH :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state :—

(a) whether the Tenali Municipal Drainge Scheme is under consideration ;

(b) whether the Government have received any representation regarding it; and

(c) if so, when the Government propose to put it into execution ?

The Hon. Sri D. SANJIVAYYA :— The scheme is not ready for consideration. It will be considered in its turn according to the priority assigned to it.

Sri C. V. K. RAO :— ఈ drainage schemes వివిధ municipalities కు ఏ ఆర్డరులో ఉన్నాయి? అవి తీసుకోడానికి ఇంకా ఎంతకాలము పడుతుంది ?

The Hon. Sri D. SANJIVAYYA :— 1947 వ సంవత్సరములో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీవారు priority list ఒకటి తయారుచేశారు. దాని ప్రకారము ఇవి తీసుకోబడుచున్నవి. ఈ స్కీము తీసుకోవడానికి ఇంక ఎంతకాలము పట్టుతుందో చెప్పడానికి వీలులేదు.

Sri A. VENKATARMAIAH :— అయ్యా, priority list ఒకటి ఉన్నదని అంటున్నారు. దాంట్లో ఈ స్కీము ముందుగా execute చేయడానికి ప్రభుత్వమువారు ప్రయత్నము చేస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— ఆ priority list ప్రకారము. ఈస్కీము నాలుగవదిగా ఉన్నది. దీనికి ప్రత్యేకంగా funds లేనప్పుడు, అంతకంటే ముందుగా తీసుకోవడానికి వీలు లేదు.

Sri G. LATCHANNA :— ఈ municipal drainage schemes యొక్క priority లకు, ప్రాతిపదికలు ఏమిటండీ ?

The Hon. Sri D. SANJIVAYYA :—I am afraid I will not be able to answer this question. A separate question should be put.

Sri M. VEERABHADRAM :— Priority list లో ఇది నాలుగవదన్నారు. అయితే మిగతా మూడు ఏవో సెలవిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— A separate question may be put.

Sri K. SUBBA REDDI :— ఈ స్కీము తీసుకోవడానికి ఇంకా ఎంత కాలము పట్టుతుంది? దీనికి ముందు priority ఇచ్చి త్వరగా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :—Priority త్వరగా ఇవ్వడం అనేది ఉండదు Local funds raise చేసి దానికి కావలసిన డబ్బు ఉన్నదని తెలియ జేస్తే ఆ పని ముందుగా తీసుకోవడానికి వీలుంటుంది.

Sri G. JOSEPH:— తెనాలి మునిసిపాలిటీలో జనసంఖ్య అధిక మగుటచే పట్టణము కిక్కిరిసి ఉన్నది. కనుక ఆ ప్రజల ఆరోగ్య మును దృష్టిలో ఉంచుకొని ఈ స్కీమును త్వరగా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వము కృషిచేస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA:—ప్రతి మునిసిపాలిటీలో గూడ ప్రజలు విశేషంగా ఉంటున్నారు. అన్నీగూడ ఈ విధం గానే కిక్కిరిసి ఉంటాయి. కనుక ఒక దానికి, ఇంకొకదానికి వ్యత్యాసము చూపడానికి వీలులేదు.

Sri A VENKATRAMAIAH:—అయ్యా, తెనాలి మునిసి పాలిటీలో చాలాకాలముగా ఈ drainage scheme కొరకు ప్రత్యే కముగా tax వేసి కొంత ధనాన్ని సేకరించి ఉంచిన సంగతి ప్రభుత్వము వారికి తెలుసునా ?

The Hon. Sri D. SANJIVAYYA:-వారు దీనికొరకు ప్రత్యే కంగా కొంత tax వేసిన సంగతి తెలియును. కాని ఎంత వసూలు అయింది తెలియదు. ఈస్కీము ఖర్చు అంతా భరించేటట్లయితే, దీనిని వెంటనే తీసుకోవడానికి అభ్యంతరం లేదు.

Sri SAKA VENKATA RAO.—ఆ priority list ఎదో సెలవిస్తారా అండీ ?

The Hon. Sri D. SANJIVAYYA:—Notice.

Sri P. RANGA REDDI :— తెనాలి పట్టణము ఆంధ్రలో చాలా ప్రఖ్యాతి చెందినటువంటి, ప్రాముఖ్యతగల పట్టణమనే విషయాన్ని గుర్తించి దీనిని త్వరగా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— తెనాలి పట్టణానికి వారు చెప్పినంతటి ప్రాముఖ్యత ఉన్నదని అనుకోడానికి వీలు లేదు. దాని కంటె పెద్దపట్టణాలు, ప్రాముఖ్యత చెందినవి ఉన్నా యని మనవిచేస్తున్నాను.

Sri R. SIDDANNA GOWD :— ఈ priority list ను తయారు చేయడానికి ఉమ్మడి రాష్ట్రములో ఒక కమిటీ ఏర్పాటు చేయగా, ఆ కమిటీ దీనిని తయారు చేసిందని సెలవిచ్చారు. అయితే

ఈ priority list ను తిరిగి ఆంధ్ర ప్రభుత్వము విచారించుటకు పూనుకొంటారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—ఆ సంగతి వాస్తవమే. ఉమ్మడి రాష్ట్రములో ఇది తయారు కాబడింది. కాని పునః పరిశీలన అవసరమైతే చేయడానికి అభ్యంతరంలేదు.

Sri R. SIDDANNA GOWD :— Priority list ను ఏ principle పైన determine చేస్తారు ? కర్నూలు ఇప్పుడు ముఖ్య పట్టణం అయియుండుటవలన, ఇక్కడకు సభ్యులు వస్తూపోతూ ఈ gutter water వాసనవల్ల చాలా చీకాకు పడుతున్నారు. కనుక ఈ కర్నూలు drainage scheme ను శీఘ్రంగా తీసుకొంటారా ?

Mr. SPEAKER:—Not related to the main question

Sri PILLALAMARRI VENKATESWARLU :— తెనాలిలో మురుగునీరు చాలా ఎక్కువగా ఉంటున్న విషయం తెలుసునా ? అయితే దీనికి సాధ్యమైనంత త్వరగా పూనుకొంటారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— ఆ పట్టణాన్ని నేను కూడా చూచాను. అయితే, ఆ స్కీము priority list లో 4 వ స్థానములో ఉన్నది. దానికి అంతకంటే హెచ్చుస్థానము ఇవ్వడానికి వీలులేదు.

Sri PRAGADA KOTAYYA :—పట్టణాలలో రోజురోజుకూ జనం పెరిగిపోవడంవల్ల ప్రభుత్వం అనవసరమైన వ్యయానికి సిద్ధపడవలసి వస్తోంది. అందువల్ల బస్తీలనుండి గ్రామాలకు ప్రజలను మళ్ళించుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

Mr. SPEAKER :— Does not arise

Sri P. PUNDARIKAKSHACHARYULU :— ఆ నిర్ణయించడంలో ప్రభుత్వం అనుసరించే విధానం ఏమిటండీ ?

The Hon. Sri D. SANJIVAYYA :— I submit that hon. Members are puting questions which require greater details. If only they put separate questions asking for specific details I have no objection to answer them.

Mr. SPEAKER :— If the Hon. Minister gets up and says "Notice" then there is an end of it.

Sri C. V. K. RAO:— మంత్రిగారు ఇంతకంటే ముఖ్యపట్టణం, ప్రాశస్త్యమైన పట్టణం ఉంటే చేస్తాం అన్నారు. తెనాలి 'Andhra Paris' అని పేరుపడింది. అది వారికి తెలుసువా, లేదా ?

Mr. SPEAKER : Next question

Takkavi Loans

*94-C. Q. - Sri Y. V. KRISHNA RAO :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state the amount sanctioned under Takkavi Loans to the flood-affected East Godavari?

The Hon. Sri K. KOTI REDDI :— A sum of Rupees 2,20,000 had been sanctioned for disbursement as loans for the purchase of seed and manure by the Agricultural Department. A further sum of Rs. 10,00,000 has also been sanctioned for disbursement as loans under Land Improvement Loans Act and Agriculturists Loans Act.

Sri Y. V.KRISHNA RAO :— I put the question with regard to takkavi loans, etc.

The Hon. Sri K. KOTI REDDI:—భద్రాచలం, నూగూరు, చోడవరం తాలూకాలకు figures లేవు. వేరే ప్రశ్న వేస్తే చెబుతాం.

Sri SAKA VENKATARAO ;— కాకినాడ తాలూకాకు సంబంధించినంతవరకు ఈ తక్కావీ loans sanction చేయబడినటువంటి రాజకీయ బాధితులు ఎంతమందో, ఏయే గ్రామాలవారో ? వా రెవ రెవరో ? వారికి ఎంత sanction చేశారో Minister గారు చెబుతారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఇది ఏమిపాయింటండీ? ఏమి సంబంధం ?

Mr. SPEAKER:— నోటీసు అని చెప్పండి,

11th January 1954]

Sri P. PUNDARIKAKSHACHARYULU :—తక్కావీ loans sanction చేశామన్నారు. అందులో ఎంత ఖర్చు చేశారో చెబుతారా ?

The Hon. Sri K. KOTI REDDI :—Notice Sir.

Sri K. SUBBA REDDI :— తక్కావీ loans కరువు ప్రాంతాల రైతులకు కూడా ఇచ్చుటకు ప్రయత్నిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :—Notice, Sir.

Sri G. LATCHAŃŃA :—Allot ఐన మొత్తానికీ ఈ మొత్తానికి తేడా ఉన్నదా ?

The Hon. Sri K. KOTI REDDI :—A separate question may be put.

Sri R. SIDDANNA GOWD —12 లక్షలు మంజూరయ్యిందని చెబుతున్నారు, ఎంత మొత్తం disburse చేశారు ?

The Hon. Sri K. KOTI REDDI :—Notice, Sir.

Sri N. SIVARAMI REDDI :—ఈ loans joint పట్టాల వారికి ఇస్తున్నారా లేదా ?

The Hon. Sri K. KOTI REDDI :—Notice, Sir.

Sri Y. V. KRISHNA RAO :— భద్రాచలం, నూగూరు, చోడవరం తాలూకాలు వెనుకబడిన ప్రాంతాలు, కనుక, ఈ loans subsidies చేయుటకు గవర్నమెంటు ఆలోచిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— తప్పకుండా ఆలోచిస్తాం. ఎంత కావలసి వచ్చినా ఇస్తాం.

Godavari Floods

*94-D. Q. - Sri Y. V. KRISHNA RAO :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state, the amounts (out of the 20 lakhs of rupees set apart for the repairs or reconstruction of houses washed away or destroyed by the floods of the Godavari) ear-marked for Bhadrachalam, Nugur and Chodavaram taluks in that Godavari?

The Hon. Sri K. KOTI REDDI :—The information required is not available with the Government, but

I may assure the Honourable Member that funds are allotted according to the actual requirements of the several areas.

Silt Removal in Godavari Flood-affected Area

*94-E. Q. - Sri Y. V. KRISHNA RAO:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state the steps that were or are being taken for the removal of silt in the flood-affected areas of East Godavari?

The Hon. Sri K. KOTI REDDI:—"The Government have ordered that all the charges by way of hire charges for bulldozers for reclaiming sand cast lands shuld be sanctioned as loans free of interest to the individuals concerned in the first instance pending the issue of further orders on the question of waiver of recovery of any portion of the loan".

కావలసిన loans ఇచ్చుటకు గవర్నమెంటు సిద్ధంగాయున్నది. కొంత మొత్తం sanction చేశారు. ఇంకా హెచ్చుగా కావలసివస్తే sanction చేస్తాం. ఇప్పుడు వడ్డీలేకుండా loans ఇచ్చుటకు ఏర్పాటైనది. చిన్న రైతులుగా ఉండే వారికి ఏదైనా subsidy ఇవ్వవలసి వస్తుందేమోనని ఆలోచనలో యున్నది. ఇప్పుడు loan వడ్డీలేకుండా ఇచ్చుటకు గవర్నమెంటు ఒప్పుకున్నది.

Mr. SPEAKER:— The hon. Member has already answered this for the previous question.

The Hon. Sri K. KOTI REDDI:—I am sorry. Bulldozers గవర్నమెంటు ఇచ్చారు. ఆ bulldozers ఉపయోగించవచ్చును. అవి hire కు గాని laon కు గాని ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నాం. వడ్డీలేకుండా బాడుగకు ఇచ్చుటకు తీర్మానం చేశాము. చిన్నరైతులు సహాయం కావాలని కోరితే subsidy రూపంగా ఇస్తాము. 5 instalments లో వడ్డీలేకుండా ఇచ్చుటకు తీర్మానం చేశాము.

Sri T. LAKSHMINARAYANA REDDI:—ఈ సందర్భంలో రష్యా, చైనాలనుంచి వచ్చిన మొత్తాలు ఎంత ? ఆ మొత్తాలు ఈ ప్రాంతంలో ఇళ్ళుకట్టుటకు, silt remove చేయుటకు ఖర్చుపెడతారా ?

The Hon. Sri K. KOTI REDDI:—ప్రత్యేకప్రశ్న వేయాలి. దీనికి దానికి సంబంధం ఏమిటండీ.

Sri N. V. RAMA RAO,— Bulldozers ప్రతిజిల్లాకు సరిపడటంలేదు. ఒకటి, రెండు ఉంటే బాగుచేయడంలేదు. అవి గోదావరి వరదవల్ల పాడైనభూములకు పంపే ఏర్పాట్లు చేస్తున్నారా ?

The Hon. Sri K. KOTI REDDI :— అవసరమైతే పంపుతాము.

Sri K. VENKAIAH :— Silt clearance విషయమై పేదరైతులకు subsidy ఇచ్చుటకు ఆలోచిస్తామన్నారు. ఎప్పుడో తేలుస్తామంటే కాదు? ఇప్పుడు కష్టంగా వున్నది కాబట్టి ప్రభుత్వమువారు పరిష్కారం చేయుటకు పూనుకొంటారా ?

The Hon. Sri K. KOTI REDDI :-ఇప్పుడు loan ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నాం. Subsidy మొత్తం కావలసి వచ్చినప్పుడు ఇచ్చుటకు సిద్ధంగా యున్నాం.

Sri A. VENKATARAMA RAJU :— ఈ Bulldozers ఉపయోగించుకొనుటకు ఇచ్చినప్పుడు గంటకు 8-0-0 లకు sanction చేస్తున్నారు. మీరు ఇచ్చిన అప్పు ఈ విధంగా ఒక ఎకరం silt తీయుటకు ఖర్చుకు రావడంలేదు. కనుక rate తగ్గించుటకు ఆలోచిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— రేటు తగ్గించుటకు వీలుండదు. Subsidy మాత్రం ఇస్తాం.

Sri Y. V. KRISHNA RAO ;— భద్రాచలం, నూగూరు, చోడవరం తాలూకాలకు Bulldozers పంపినారా ?

The Hon. Sri K. KOTI REDDI :— పంపినారో లేదో తెలియదు. కావలసిన చోటికి పంపుతాం.

Sri R. SIDDANNA GOWD :— గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు free of interest మీద bulldozers [illegible]పంపి, silt

remove చేయిస్తాం అని చెప్పినారు. ప్రత్యేకపరిస్థితులవల్ల agricultural department వారు ఉచితంగా bulldozers సహాయంతో silt remove చేయుటకు ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI:— ఇదివరకే చెప్పినాను. చిన్నచిన్న రైతులకు subsidy రూపంగా ఇచ్చుటకు వీలుంటుంది. వడ్డీ లేకుండా 5 సంవత్సరాలలో తీర్చుకొనుటకు వీలుండేటట్లు చేస్తాం.

Sri SAKA VENKATA RAO:—చిన్నరైతులు, పెద్దరైతులని మంత్రిగారు అంటున్నారే! చిన్న, పెద్దరైతులంటే మంత్రిగారి నిర్వచన మేమిటో ?

The Hon. Sri K. KOTI REDDI:— ఈ దినం నిర్వచనం చేసేదానికి కాదు. కలెక్టర్లు దగ్గరనుంచి statement తీసుకుని ఏ రైతులు-చిన్న, ఏ రైతులు పెద్ద అనే దానిపై నిర్ణయిస్తాము.

Mr. SPEAKER:—I request the Hon. Minister to answer to the point.

Sri K. MALAKONDAYYA:—వ్యవసాయ కూలీలనుకూడా రైతుల క్రింద చూస్తారా!

The Hon. Sri K. KOTI REDDI:— వ్యవసాయ కూలీలు రైతులనే సంగతి నాకు తెలియదు. భూమి వారికికూడా వుంటే ఏర్పాటు వుండనే వున్నది.

Sri G. NAGESHWARA RAO :— కొన్ని ప్రాంతాలలో వరదవల్ల 2, 3 అడుగుల వరకు ఇసుకమేట్లు వేసినందువలన భూములన్నీ నష్టపోయినాయి. ఇసుక మేట్లు తీయడానికి అయ్యేఖర్చును ప్రత్యేకంగా రైతులే భరించాలనడము న్యాయముకాదు. కనక ప్రభుత్వమే పూర్తిగా భరించడము న్యాయము కాదా ? పోనీ ఎంతవరకు ప్రభుత్వము భరిస్తుందో మంత్రిగారు సెలవిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI:—ప్రభుత్వంవారు చేయదలచుకొన్నది ఏదో ఇదివరకే చెప్పాను.

Sri Y. V. KRISHNA RAO:—నా ప్రశ్నలు 94-C, 94-D లకు సరియైన జవాబులు రాలేదండి, భద్రాచలం వరద బాధితులకు ఇళ్ళు తిరిగి కట్టుకునేందుకు ఎంత మొత్తం వున్నది అనిఅడిగాను.

11th January 1954]

Mr. SPEAKER :— I thought the hon. Member would be putting a supplementary question. He is going to question 94 B, C & D. How is this in order?

Sri R. SIDDANNA GOWD:— గవర్నమెంటువారి అశ్రద్ధ వల్లనే private land సిల్టువలన నష్టపోవడం జరిగింది. కనుక గవర్నమెంటు ఖర్చుతోనే సిల్టును remove చేయకూడదా?

The Hon. Sri K. KOTI REDDI:—Government అశ్రద్ధ ఏమీలేదు, వరదలు వచ్చినాయి. దానివల్ల ఇసుక భూముల్లో పడినది. Silt అంతా కూడా remove చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది అని ఒకచోట అడిగాను. ఆ భూమి ఖరీదు రు. 2000 లు చేస్తుంది, రు. 8000 ల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. ఈ పనులన్నీ గవర్నమెంటు చేస్తే దేశానికి నష్టం లేదు. రైతు స్థితిగతులనుబట్టి రైతులకు ఇప్పించుస్తున్నాము. silt clear అయిన తరువాత రైతు స్థితిగతులను బట్టి application పంపితే, మార్చే సంగతి ఆలోచిస్తాము.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— Silt తీయడానికి బాధ్యత గవర్నమెంటువారిది అవునా కాదా అనేది ఒక సమస్య. ఏమైనా ఈ గవర్నమెంటుని కాదు; వరదవున్నప్పుడు గవర్నమెంటుది బాధ్యత. బాగుచేయాలంటే రు 8000 లు అవుతుంది. అసలు భూమి ఖరీదు రు. 2000 లు మాత్రమే అన్నారు. అందుచేత silt తీసి భూమిని బాగుపరచడం నష్టం అన్నారు. చిన్న రైతులు అడిగితే సహాయం చేస్తాం అన్నారు. చిన్నరైతు అంటే ఎవరో నిర్వచనం చేయలేదు. ఈ పరిస్థితుల్లో చిన్న రైతులకు ఆ రు. 2000 లు ఇచ్చి వేరొక భూమి తీసుకొని సాగుచేసుకొనేదానికి అవకాశము కల్పిస్తారా?

Mr. SPEAKER :—The Hon. Minister need not answer this question, please.

Sri PILLALAMARRI VENKATESWARLU :— On a point of order. స్పీకరుగారు ఏదైనా ప్రశ్నను disallow చేయవచ్చును. అంతేకాని మంత్రిగారిని ఈ ప్రశ్న మీరు answer చేయవద్దు అని చెప్పే సాంప్రదాయం ఇంతవరకులేదు. అది సరికాదు. ప్రశ్న answer చేయడం, మానడం మంత్రిగారి convenience

మీాద ఆధారపడి వుంటుంది. దాన్ని మీారు answer చేయవద్దని సలహాయిస్తే మంత్రులు సభ్యులకు సరియైన సమాధానాలు చెప్పే అవకాశం లేకపోతుంది. Order లో వుంటే సరిగావుంటుంది. Answer చేయడం మానడం మంత్రులకు సంబంధించినది.

Mr. SPEAKER :—It means that the question is disallowed. What I meant was that.

Non-Andhra Officers in the Education Department

*88. Q. - Sri S. NARAYANAPPA ;— Will the Hon. the Minister for Education and Industries be pleased to state the peculiar circumstances under which the Government have entertained non-Andhra Officers when there are best and fully qualified Andhra officers in the Department? (*a*)

Sri C. PULLA REDDI :—Education departmentలో non-Andhras ఎంతమంది వున్నారు ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— వేరే question వేయండి.

Sri T. LAKSHMINARAYANA REDDI :— Prohibition department లో ప్రత్యేకం అరవ వాళ్ళను తీసుకువచ్చారు. వారి బదులు తెలుగువాళ్ళను వేయడానికి వీలువున్నదా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— ప్రశ్న Education department కు సంబంధించినది. Prohibition department కు ప్రశ్న వేస్తే ఎలాగ ?

Sri C. V. K. RAO :— తెలుగు చెప్పడానికి non-Andhras ఎంతమంది వున్నారు ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— నా దృష్టికి వచ్చినంతవరకు ఆగతి ఇంకా పట్టలేదండి.

Sri M. NARAYANASWAMI :—మంత్రిగారు P. A. non-Andhra యేనా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— అక్కడనుంచి వచ్చిన transferred officer.

(*a*)—Answer printed in the proceedings of the Assembly dated 9—1—'54.

Sri M. NARAYANASWAMI :—నా ప్రశ్నకు సరిగా సమాధానం రాలేదండి.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—
Transferred Officer అంటే non-Andhra యే.

Sri S. NARAYANAPPA :—ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత బళ్ళారిలోని 7 తాలూకాలు మైసూరులో కలిపిన తరువాత ఆ ప్రాంతాలలోనుంచి వచ్చిన ఆంధ్రేతరులు అనంతపురం గవర్నమెంటు కాలేజీలో వున్నారని ప్రభుత్వానికి తెలుసా? తెలిస్తే ఏ విధమైన చర్య తీసుకుంటారు?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—
ప్రశ్న సరిగా అర్థం కాలేదండి.

Sri S. NARAYANAPPA :— ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత బళ్ళారి జిల్లాలోని 7 తాలూకాలు మైసూరు ప్రభుత్వానికి వెళ్ళిన తరువాత ఆ 7 తాలూకాల్లోనుంచి ఆంధ్రేతరులు కొందరు అనంతపురం గవర్నమెంటు కాలేజీలో లెక్చరర్లుగా వున్నారని ప్రభుత్వానికి తెలుసా? ఆవిధంగావుంటే ఏవిధమైన చర్య తీసుకుంటారు?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—
నా దృష్టికి తీసుకువస్తే విచారిస్తాను.

Sri M. VEERABHADRAM :— ఆంధ్రులు, ఆంధ్రేతరులు అంటే అర్థం ఏమిటి? ఒక definition అందజేస్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—
దానిని గురించి ఇదివరకే ప్రధానమంత్రిగారు చెప్పివున్నారు.

Sri G. SIVASANKARA REDDI :—N. G. Os. గా non-Andhras ఎంతమంది వున్నారు? వారిని తొలగించి Andhras ను appoint చేస్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—
ఆలోచన చేస్తాం.

Sri C. PULLA REDDI :— బళ్ళారినుంచి వచ్చిన ఆంధ్రేతర ఉద్యోగుల గురించి ప్రశ్న వేస్తే మంత్రిగారు తెలియదు అన్నారు. వారిని తీసుకువచ్చి ప్రవేశపెట్టింది ఎవరు?

[11th January 1954

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— ముందే మనవిచేసి వున్నాను. మళ్ళీ తిరిగి చదువుతాను.

"The special officer and his non-official advisers helped by the Director of Public Instruction who himself is an Andhra, after a thorough analysis of that position found that there were no fully qualified Andhras for the positions in question.

Sri B. SANKARAYYA ;— మంత్రిగారు, ఆంధ్రులలో తగినంతమంది సమర్థులు లేనప్పుడే ఆంధ్రేతరులను తీసుకుంటామంటున్నారు. మంత్రిగారికి Personal Secretary ని వేసుకునేటప్పుడు సమర్థులైన ఆంధ్రులు దొరకకే non-Andhra ని వేసుకున్నారా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO .— ఆ విషయం మంత్రిగారికే విడిచిపెట్టాలి.

Leader of Arthik Samata Movement

* 95 Q. Sri M. VENKATASUBBA REDDI:— Will the Hon. the Chief Minister be pleased to state ;—

(a) whether it is a fact that Sri Goparaju Ramachandrarao, leader of Arthik Samata Movement and a Gandhian was prevented from seeing His Excellency the Governor during his recent visit to Vijayavada on 5th November, and was also arrested along with some volunteers:

(b) if so, why ?

(c) whether it is a fact they were stranded by the roadside from 8 A. M. to 3 P. M.

The Hon. Sri T. PRAKASAM.

(a) the answer is in the negative.

(b) does not arise.

(c) the answer is in the negative.

(a) లేదు.

(b) ఈ ప్రశ్న ఉద్భవించదు.

(c) లేదు.

Sri M. VENKATASUBBA REDDI:— మొదటి ప్రశ్నకు సమాధానం చెపుతూ ఆయనను ఎవరూ prevent చేయలేదు అన్నారు.

పత్రికలలో కూడా ఈ విషయం కనిపించింది. 8 గంటలనుంచి 3 గంటల వరకు రోడ్డుప్రక్కను నిలబెట్టి గవర్నరుగారిని చూడకుండా ఆటంక పరచిన సంగతి వాస్తవం. మంత్రిగారు ఎందుకు లేదంటున్నారో తెలియ పరుస్తారా ?

The Hon. Sri T. PRAKASAM:—పత్రికలలో కనపడినంత మాత్రంచేత అసలు సంగతేమిటో అది నిజమో అబద్ధమో చెప్పడానికి వీలులేదు ఇప్పుడు అడిగిన ప్రశ్నలో గవర్నరుగారిని చూడడానికి పోయినవారిని ఆటంకపరిచారా అని అడిగితే అట్లాంటిది జరగలేదని చెప్పాము.

Sri C. V. K. RAO:— రామచంద్రరావుగారు అరెస్టు చేయ బడ్డారని కూడా పత్రికలో పడింది. అది నిజంకాదని మంత్రిగారు చెప్పు తున్నారు. అది నిజమే అయితే ఆ విధంగా అరెస్టుచేసిన వారిమీద చర్య తీసుకుంటారా ?

The Hon. Sri T. PRAKASAM:— రామచంద్రరావుగారిని ఎక్కడ అరెస్టు చేశారో ఎవరు అరెస్టుచేశారో చెప్పకుండా, అరెస్టు అయ్యారా లేదా అని చెప్పమంటే వీలుండదు. ఎక్కడో అరెస్టు చేయబడి వుంటే అది ఈ గవర్నరుగారి tour కు సంబం ధించింది కాకపోవచ్చు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:-గవర్నరు గారు విజయవాడ వెళ్ళినప్పుడు కృష్ణా D. S. P. గారు, విజయవాడ Dy. S. P. గారు ఇద్దరు వెళ్ళి ఎదురుగా వస్తూవుండే గోపరాజు రామచంద్రరావుగారిని అడ్డగించి వేరేవుంచిన సంగతి మీకు తెలియదా ? ఆరుగంటలు వారిని వేరేవుంచి విడిచిపెట్టారు. మళ్ళీ టీపార్టీకి వెళ్ళి నప్పుడు మళ్ళీ అరెస్టుచేశారు. అది అబద్ధమా ?

The Hon. Sri T. PRAKASAM :— అబద్ధమని చెప్పను. అక్కడ జరిగి వుండవచ్చు. కాని ఈ ప్రశ్నకు ఆ అరెస్టుకు సంబంధంలేదు.

Sri T. NAGI REDDI:— అధ్యక్షా, గవర్నరుగారిని చూడ డానికి వస్తున్న సందర్భములో వారు అరెస్టు చేయబడ్డారని M. L. A. చెప్పినవార్త. ఈ విషయమై ప్రశ్నలో వున్నదని నా అభిప్రాయం. గవర్నరుగారు వచ్చినప్పుడు చూడడానికి వీలులేదని ఆయనను

అరెస్టు చేశారన్న విషయం కాదనడానికి వీలులేదు. ఈ విధంగా చేయడం ప్రభుత్వ కర్తవ్యమా ?

The Hon. Sri T. PRAKASAM:— ఇన్ని సంగతులు వారికి అనుకూలంగా presume చేస్తూ చెబితే ఎవరు చెప్పగలరు ?

Sri T. NAGI REDDI:—ఇది presumption ఏ మాత్రము కాదు. గవర్నరుగారు వచ్చిన సందర్భంలోనే ఇది జరిగింది.

The Hon. Sri T. PRAKASAM:—మీరు చెబుతున్నారు గాని ఎవరూ దీనిని గురించి చెప్పలేదు.

Sri T. NAGI REDDI:—వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారండి.

The Hon. Sri N. SANJEEVA REDDI:—గవర్నరుగారు వచ్చినప్పుడు మాట్లాడడానికి ముందుగా పర్మిషన్ కావాలి. రోడ్డుమీద పోతూవుంటే నిలిపి అడ్డగించడం అన్నది ఏమి విధానమో నాకు తెలియదు.

Detenues

* 96. Q.-Sri T. LAKSHMINARAYANA REDDI:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state the number of persons now being detained for political reasons in the Andhra area?

The Hon. Sri N. SANJEEVA REDDI:— None, Sir. ఎవరూ లేరు.

Memorandum from N. G. Os.

*97-Q.-Sri M. VEERABHADRAM:—Will the Hon. the Minister for Finance and Law be pleased to state:

(a) Whether memoranda from Non-Gazetted Officers Associations, Visakhapatnam and Ramachandrapuram Tq. (East Godavari District) were received by the Government in the month of October, 1953; and

(b) the action taken thereon?

The Hon. Sri T. VISWANATHAM:—

(a) Yes.

(b) The question was considered threadbare before 1-10-53 by the Government of the Composite State; and it was considered not possible to accede to the request for want of resources. The new State of ours is financially worse off than the Composite State; it will not be posible, however much of sympathy the Government may have, to consider the question with any beneficient result for some time to come.

(a) అవును.

(b) ఈ విషయం ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కాకపూర్వం చాలా పర్యాయాలు ఆలోచించబడింది. అప్పుడు డబ్బులేదనే కారణం చేత వారి కోర్కెలు అంగీకరించడానికి వీలు లేకపోయింది. ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కూడా ఎక్కువ సంతృప్తికరంగా లేవు. ప్రభుత్వానికి ఈ విషయంలో సానుభూతి వున్నప్పటికి ప్రస్తుతంలో సహాయం చెయ్యడం కష్టం.

Sri C. V. K. RAO :—ఆంధ్రరాష్ట్రం రావడానికి ముందు జరిగిన విషయమై సమాధానం చెప్తున్నారు. మంత్రిగారు వారి కోర్కెలు ఆనాడైనా సమంజసమని అంగీకరించిన విషయాలను క్రొత్తగా తీస్తూ శలవు రూల్సును మార్చాలనే విషయాలను ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

The Hon. Sri T. VISWANATHAM — సానుభూతి ప్రభుత్వానికి వుందని నా జవాబులోనే చెప్పాను. Leave Rules కు డబ్బుతో సంబంధం లేదనుకుంటున్నాను. ఇప్పుడు 57 లక్షల ఖర్చవుతోంటే మరొక 25 లక్షలు అదనంగా ఖర్చవుతుంది. Revenue deficit పోయి surplus వస్తే మొదటి priority వారికే వస్తుంది.

Sri C. V. K. KAO :—ఆర్థికమంత్రిగారిపైన ఈచిన్న ఉద్యోగులు చాలా ఆశలుపెట్టుకున్నారు. వారి ఆశనిరాశ చెయ్యకుండా చూస్తారా ? ఎంతమాత్రం నిరాశ చెందకుండా వుండడానికి మరొక విధంగా చేయుడానికి ఆలోచిస్తారా ? సర్వీసు కాండక్టు రూల్సును మార్చాలని ప్రభుత్వము ఆలోచిస్తోందా ?

The Hon. Sri T. VISWANATHAM -దీనికి అసలు ప్రశ్నతో సంబంధం లేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU — గా. మంత్రిగారికి తెలుసునన్న ఉద్దేశ్యంతో అడుగుతున్నాను.

The Hon. Sri T. VISWANATHAM :— వాళ్ళు అడిగిన మెమోరాండంలో ఈ సంగతి లేదు. ఆర్థికమైన దేవున్నది. బోనస్, సెంట్రల్ పే స్కేల్సు అమలు పెట్టమనివుంది.

Sri G. SIVASANKARA REDDI :— May I know the contents of the memoranda?

The Hon. Sri T. VISWANATHAM ,— వారు రెండు విషయాలు అడిగినారు. సెంట్రల్ పే స్కేల్సు యివ్వమనీ, బోనస్ యివ్వమని అడిగారు.

Harijan Hostels

* 98. Q. Sri P. GUNNAYYA — Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state how many Harijan hostels are working in Srikakulam district now and how many more are proposed to be sanctioned ?

The Hon. Sri D. SANJIVAYYA :— Three Harijan subsidised hostels are working in Srikakulam district, of which one is a combined scheduled castes and scheduled tribes hostel. In addition there are two subsidised hostels for Scheduled Tribes. The question of recognising additional hostels for grant of boarding grants will be considered after provision of additional funds is made by government.

ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో 3 హరిజన హాస్టల్సు ఉన్నాయి. అందులో రెండు షెడ్యూల్డు ట్రైబ్సువాళ్ళ హాస్టల్సు ఉన్నాయి. ఇంకా కొత్త హాస్టల్సు రెకమండ్ చేయడం విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

Sri P. GUNNAYYA :— ఇప్పుడు శ్రీకాకుళం డివిజన్లో రెండు హాస్టల్సు ఉన్నాయి. 100 మైళ్ళ దూరంలో ఉన్న ప్రదేశంలో

11th January 1954]

ఏమీలేదు. కనుక పార్వతీపురం, చీపురుపల్లి, బొబ్బిలి, సాలూరు, బలిజిపేటల్లో ఈహాస్టల్స్ పెట్టడానికి ఆలోచిస్తున్నారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— Director of Harijan Welfare గారు జిల్లా కలెక్టర్ని ఏఏ ప్రదేశాల్లో హాస్టల్సు పెడితే బాగుంటుందని అడిగారు. ఈ క్రింది ప్రదేశాల్లో పెట్టడానికి వారు రెకమెండు చేశారు.

పోందూరు, ఇచ్ఛాపురం, సోంపేట, బుడితి, నరసన్నపేట, బొబ్బిలి, వీరఘట్టాం, పార్వతీపురం, కురపాం, సాలూరు, మక్కువా. వీటిల్లో ఎక్కడెక్కడ పెట్టాలనేది ఆలోచిస్తుంది.

Sri S. NARAYANAPPA ;— మంత్రిగారు శెలవిచ్చినట్లు ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే అదనపు హరిజన హాస్టల్సు పెట్టడానికి ఆలోచిస్తున్నారా ? లేక రాష్ట్రం మొత్తంమీద వెనుకబడిన ప్రాంతాలన్నిటిలోను పెట్టడానికి ఆలోచిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—ప్రతి తాలూకాలోను High School ఉండే చోట ఒక హాస్టలు పెట్టాలని, ఆ విధంగా ఎక్కడైనా ఉంటే వాటికి ప్రయారిటీ ఇచ్చి హాస్టల్స్ పెడతాం

Sri K. MALAKONDAYYA—ఇప్పుడున్న హాస్టల్స్ అన్నికూడా ప్రస్తుత మేనేజిమెంటువల్ల వ్యాపార కేంద్రాలుగా మారిపోతాయనే సంగతి ప్రభుత్వానికి కూడా తెలుసు. ఇకముందు పెట్టబోయే క్రొత్తహాస్టల్సులోకూడా ఇప్పుడు ఉన్న హాస్టల్ మేనేజర్సుకాక అది ఇంకెవరిచేతనైనా సక్రమంగా నడిపించేట్టుగాని, లేక ప్రభుత్వమే నడిపేట్టుగాని చూస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA:—ఇవి ఒకవేళ వ్యాపార సంస్థలుగా మారిన సంగతి నాకు తెలియదు. ఒక వేళ అలా జరిగితే వాటిని గురించి తగిన ఆలోచన చేస్తాం.

Sri L. LAKSHMANADAS:—కలెక్టరు ఇచ్చిన రిపోర్టులో పాతపట్నంలో హాస్టల్ పెట్టడానికి ప్రొపోజలులేదు. మరి అక్కడ హైస్కూలుకూడా ఉంది. అక్కడ హాస్టలు స్థాపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA:— ప్రతి తాలూకా Head quarter లోను హైస్కూలు ఉంటే హాస్టల్ పెట్టడానికి ప్రభుత్వము చర్యతీసుకుంటుంది.

Sri C. SUBBARAYUDU:—(1) ఈహాస్టల్ మేనేజ్ మెంట్ కమిటీలను ఏప్రాతిపదికమీద వేస్తున్నారు? (2) ఈ హాస్టల్సుకు ఏర్పాటుచేసిన స్థలాలు అన్నికూడా అవి ఆరోగ్యకరమైన ప్రదేశాల్లో పెట్టేట్లు ఆలోచిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— (1) నివాసయోగ్యమైన ప్రదేశంలోనే ఈ హాస్టల్సు స్థాపిస్తున్నారు. (2) ఈకమిటీల విషయంలో దీనికి సంబంధించిన రూల్సు చాలా ఉన్నాయి. అవన్నీ వారికి తెలిసే ఉంటాయి. హరిజన సేవక సంఘంవారు వారి ఆధ్వర్యం క్రింద ఉండే హాస్టల్సుకు కొంతమంది మెంబర్సును నామినేట్ చేసుకొంటారు. లేక కమిటీవారు మేనేజ్ మెంట్ చేస్తుంటే కొంతమంది నామినేట్ చేయవచ్చు.

Sri K. SUBBA REDDI:— ఈ హరిజన హాస్టల్స్ మేనేజ్ మెంట్ గురించి గతంలోకూడా చాలా కంప్లైంట్సు వచ్చాయి. గత అనుభవాన్ని గుర్తించుకొని ప్రభుత్వం నడవడానికి ప్రయత్నిస్తుందా?

The Hon. Sri D. SANJIVAYYA:—ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటే మంచిదనే సంగతి గుర్తించాం. కొన్ని హాస్టల్సు స్వాధీనం చేసుకున్నాం. తరువాత ఏప complaints మీద ఏ ఏ చర్యలు తీసుకున్నారని అడిగారు. అది చాలా జనరల్ విషయం. Details ఇక్కడ చెప్పడానికి వీలులేదు.

Sri P. VENKATASUBBAYYA:— జిల్లా head quarters లో ఉండే hostels గవర్నమెంట్ స్వాధీనం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికైనా పునఃపరిశీలనచేసి గవర్నమెంట్ స్వాధీనం చేస్తునేట్టు చూస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— దాన్ని కొంతవరకు చర్చలో పెట్టాం. ఏలూరులోను ఇంకా కొన్ని ఇతర ప్రదేశాల్లోను District Headquarters లో ఉండే హాస్టల్సును స్వాధీనం చేసుకోవడమైనది.

Sri G. JOSEPH :— హరిజన హాస్టల్సులో అన్యాయం జరుగు తున్నట్లు ప్రభుత్వానికి తెలుసా ? అటువంటివి జరగకుండా ప్రభుత్వం చర్యతీసుకుంటుందా ? ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న 15 రూపాయలు సరిపోడంలేదు కనుక దీని విషయంలో చర్య తీసుకుంటారా ?

The Hon Sri D. SANJIVAYYA :— 15 రూపాయలు చాలవని చెప్పేవారు వారే లాభాలు గుంజుకుంటున్నారని చెప్పే వారు వారే. M. L. A. లను ఈ కమిటీలో వేసే అవకాశం ఉంటే అందులో ఉండే కుళ్లును అంతా తీసేస్తాం అంటున్నారు. కుళ్లు ఉందని పిటీషన్స్ వస్తే వాటిమీద action తీసుకుంటున్నాం.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—On a point of order Sir; Deputy Speaker గారు Houseలో వుండగా పేనల్లో ఉన్న వారు అధ్యక్షులుగా ఉండవచ్చునా ?

Mr. CHAIRMAN (Sri. G. Nagabhushanam) :-అప్పుడు లేదు.

Report of Professor R. V. Parulekar

*99.Q. Sri S. VEMAYYA:—Will the Hon. the Minster for Education and Industries be pleased to state whether the Government received the report of Professor R. V. Parulekar on modification of elementary education ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— YES, అవును.

Sri K. RAJAGOPALA RAO :— ఈ పరులేకర్ కమిటీ రిపోర్టును ప్రభుత్వం పరిశీలించిందా ? దా నిమీద తీసుకున్న చర్యఏమిటి ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— పరిశీలించింది. అది ఇంకా అచ్చైరాలేదు. వచ్చిన తరవాత గౌరవసభ్యులకు అందచేస్తాము. బహుశా 10, 15 రోజుల్లో వస్తుంది.

Sri C. V. K. RAO :— ఈ రిపోర్టుయొక్క భాగాలు కొన్ని పత్రికలలోపడ్డవి. దానినిబట్టి Hindu పత్రికకూడా editorial వ్రాసింది. ఆవిధంగా చాలా పత్రికలు వ్యాఖ్యానించినవి. కాబట్టి యిప్పటికైనా ఆ రిపోర్టును సభ్యులకు అందజేయటానికి పూనుకుంటారా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— నాకు అనేకమైన రిపోర్టులు వచ్చినవి. ఆ పుస్తకములు రాగానే అందజేస్తాను. ఆ విషయములో మీ అభిప్రాయాలుంటే స్వీకరించెదను.

Sri T. NAGI REDDI;— ఈ రిపోర్టు మాకు అందజేసేటప్పుడు మీరు యీ నూతన విద్యావిధానమును అమలు పరచిన తరువాత పాఠశాలల్లో యిప్పుడు ఎట్టి పరిస్థితు లున్నవో గమనించి ఒక చిన్న రిపోర్టుకూడ వాటితో పాటు అందజేస్తే బాగుంటుంది అని అంటున్నాను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO;— అభ్యంతరము లేదు. వివరాలు కావాలంటే అది అనవసరమైన శ్రమ అని అనుకుంటున్నాను.

Complaints of Corruption in Anantapur District.

*100-Q. Sri T. LAKSHMINARAYANA REDDI :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state :—

(a) whether there were any complaints of corruption against forest officials in 1951-52 and 1953 September, in Anantapur district ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri P. THIMMA REDDI :—

(a) Yes. There were complaints of corruption against forest officials in 1951—52 and upto September 1953 in Anantapur district.

(b) the action taken against the forest officials against whom complaints of corruption found to be true were received is given below ;

Designation	Action Taken.
(1) head clerk.	Reduced in time scale.
(2) 1 forester.	Reduced as a forest guard.
(3) 4 forest guards.	Two were removed from service, one was suspended and subsequently restored on appeal and the fourth was let off.

[11th January 1954

(4) 4 forest watchers. The four forest watchers were removed from service.

(a) 1951-52 నుంచి 1953 September వరకు complaints వచ్చినవి.

(b) వాటిపైన తగుమైన చర్య తీసుకోబడింది.

Sri P. PUNDARIKAKSHACHARYULU :—Corruption complaints విషయములో తగిన చర్య తీసుకోబడ్డదని మంత్రిగారు అన్నారు. ఆ చర్య యెలాంటిదో తెలియజేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI :—

(1) ఒక Head clerk కు time scale reduce చేశారు.

(2) ఒక Forester, forest guard గా reduce చేయబడ్డాడు.

(3) నలుగురు Forest guardsలోను ఇద్దరిని service లోనుంచి తీసివేశారు. ఒకరిని suspend చేశారు, కాని అతను అప్పీలు చేసుకుంటే విచారణ పూర్తి అయినతరువాత, అతనిని మరల ఉద్యోగములో పెట్టాము. నాల్గవ forest guard మీద కేసు రుజువు కానందువల్ల అతను వదలిపెట్టబడ్డాడు.

(4) నలుగురు forest watchers ను సర్వీసులో నుంచి తీసి వేయడమయింది.

Sri K. SUBBA REDDI :— ఈ లంచగొండితనము, యీ District officers వాళ్ళ నష్టాలకోసము ఖర్చులకోసము యెక్కువగా జరుగుచున్నవి. Forest watchers posts, permanent గా రద్దు చేయడానికి మంత్రిగారు తగిన చర్యతీసుకొంటారా ?

The Hon. Sri P. THIMMA REDDI :— ఈ లంచగొండితనము ప్రజల లోటుపాట్లు వల్లనే జరుగుచున్నది.

Sri C. V. K. RAO :— ఉన్నతోద్యోగులు తప్పులు చేస్తుంటే, వారి క్రిందవున్న చిన్న వుద్యోగులపైన చర్యతీసుకోవడం జరుగుచున్నది. దీనికి వున్నతోద్యోగులే కారకులుకాబట్టి, వారిపైనే చర్యతీసుకొంటారా?

The Hon. Sri P. THIMMA REDDI :—సభ్యులు అలాంటి ప్రశ్నలు వేయడము బాగుండదు. దానికి, దీనికి సంబంధము పెట్టడం నాకేమీ అర్థము కావడములేదు.

Sri K. SUBBA REDDI :— మంత్రిగారు సెలవిస్తూ పై Officers నే మందలిస్తున్నట్లు చెప్పతున్నారే ? అయితే పై ఆఫీసర్లు లంచగొండితనము అవలంబించుట లేదనే భావిస్తున్నారా ?

The Hon. Sri P. THIMMA REDDI :— పై అధికారులు, క్రింది వుద్యోగులు అని distinction, కేసుయొక్క స్వభావాన్ని బట్టి తెలుస్తుంది.

Sri C. SUBBARAYUDU :— ఈ నాటికిగూడ వున్నతోద్యోగులు సప్లయిలు విపరీతంగా తీసుకొంటున్నారు. ఇందుకుగాను చిన్న వుద్యోగుల తప్పనిసరిగా లంచాలను తీసుకొని వారికి సప్లైలు అందజేస్తున్నారు ఇటువంటి Corruption గురించి ప్రభుత్వము యేమైనా చర్య తీసుకొంటుందా ?

The Hon. Sri P. THIMMA REDDI :— అలాంటిది యేమైనా వుంటే యోచన చేస్తాము.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— గుంటూరుజిల్లాలో ఒక case జరిగింది. ఒక వుద్యోగస్తుని లంచము తీసుకువస్తావాలేదా అని D. F. O. అడిగాడు. అతనువెళ్ళి తీసుకు వచ్చాడు. దానిమీద complaint వచ్చింది.

Mr. SPEAKER :— అది ప్రశ్నగాలేదు. Frame it in the shape of a question.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— అందువల్ల యిప్పుడు దానిని విచారణచేసి, వారిని వుద్యోగమునుండి తొలగించారు. అటువంటిది జరగకుండా చేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI :— ఇది అప్రస్తుతమైన ప్రశ్న అనుకొంటాను.

Government Servants' Conduct Rules.

* 101. Q. Sri K. KRISHNA RAO :— Will the Hon. the Chief Minister be pleased to state :—

(a) whether there is any rule made under Government Servants' Conduct Rules to state that a Government servant should not engage himself

11th January 1954]

habitually in literary or artistic work of any kind without the previous permission of State Government.

(b) whether it is a fact that as per Government Servants' Conduct Rules, any literary or artistic work of a Government servant becomes the property of the Government and the copyrights and other rights which authors of literary and other works of art and culture usually have on their productions, become vested in the Government, if the authors happen to be Government servants.

(c) whether the rules in clauses (a) and (b) were made before the Constitution of India came into force and if so, whether such rules are in force even after the Constitution came into force; and

(d) whether the rules, if any, under clauses (a) and (b) were placed before the State Legislature under Article 31 of the Constitution of India and if not, why it was not so placed before the State Legislature?

The Hon. Sri T. PRAKASAM.

(a) Yes.

(b) No.

(c) The rule referred to was made after the Constitution of India came into force.

(d) Article 31 of the Constitution of India does not apply to this case.

(a) అవును.

(b) లేదు.

(c) పైన చెప్పినటువంటి rule, India Constitution అయిన తరువాతనే చేయబడ్డది.

(d) దానికి Constitution యొక్క 31-వ ఆర్టికిలు అన్వయించదు.

Sri K. KRISHNA RAO:—ఆర్యా, ఈ విషయమును గురించి Constitution యొక్క 31-వ article అన్వయించదని అంటున్నారే, దానికి Advocate - General అభిప్రాయము యిచ్చారా?

Sri K. RAMIAH CHOWDARY :— ప్రభుత్వ డిపార్టుమెంట్సు అన్నింటిలోనూ Corruption వుందని చెబుతున్నారు. C.I.D. బ్రాంచిలో కొంతమందినైనా స్త్రీలను నియమించితే corruption పోవడానికి వీలుంటుంది అందుచేత ప్రభుత్వంవారు ఆ శాఖలో స్త్రీలను నియమించుతారా ?

The Hon Sri N. SANJEEVA REDDI —Corruption విషయము ఏమోగాని, స్త్రీలను నియమించితే యితర రకములైన కొత్త యిబ్బందులు వస్తాయేమోనని నా భయం.

Sri V. CHIDANANDAM ;— Corruption తొలగించటానికి పై అధికార్లనే శిక్షిస్తే corruption విషయంలో న్యాయం జరుగుతుందనుకుంటాను. ఈ విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— అన్నీ ఆలోచిస్తామండి.

Community Projects

* 103. Q. Sri S. VEMIAHA — Will the Hon the Minister for Planning and Public Health be pleased to state-

[a] the amount of money spent on community projects till now from its inception, and

[b] the amount unspent ?

The Hon. Sri D. SANJIVAYYA —

[a] Rs 6,70,036-3-11 [upto 30th november, 1953].

[b] Rs. 22,11,177/- [out of allotments sanctioned upto 31-1-1954]

[a] రు. 6,70,036-3-11 లు 30-11-1953 వరకు ఖర్చుఅయింది.

[b] 31-1-1954 వరకు శాంక్షను అయిన allotment లో రు. 22,11,177 లు ఖర్చు అయింది.

Sri C. V. K. RAO :— ఇందులో ఎంతడబ్బు ఖర్చుచేశారు ? నవంబరువరకు ఆరు లక్షలకుపైగా ఖర్చు చేశామన్నారు. ఇందులో Establishment కు ఎంత ఖర్చుచేశారు ? సహకార కార్యక్రమాలకు ఎంతఖర్చు చేశారు ?

The Hon. Sri D. SANJIVAYYA:— K. C. Canal కు గాను Establishment క్రింద 1,47,911-8-8 న్నూ, సామర్లకోటలో రు. 2,05,152-2-9 లు ఖర్చు అయింది. మిగతాది మిగతా ప్రాజెక్టులకు ఖర్చు అయింది.

Sri C. PULLA REDDI:— మంత్రిగారు యిచ్చిన లెక్కల ప్రకారము ఖర్చుచేసిన ఆరులక్షల రూపాయలలో యంత్రాలకుగాను 3 లక్షలుపైగా ఖర్చు అయినట్లు వుంది దీన్ని తగ్గించటానికి ప్రభుత్వము వారు పూనుకుంటారా?

The Hon. Sri D. SANJIVAYYA:— ఇప్పుడు ఖర్చుపెట్టిన మొత్తము 6 లక్షలు (అది తక్కువగావున్న కారణంచేత, అక్కడఖర్చు పెట్టింది ఎక్కువగా కనుబడుతుంది.

An Hon. Member:— ఇంత ఆలస్యము ఎందుకు అయిందండి?

The hon. Sri D. SANJIVAYYA.—ఈ పని అంత త్వరితగతిని అవుతుందా లేదా అని మీరు తెలుసుకుంటే, మీరు యీ ప్రశ్న వేయరు అనుకుంటాను.

Sri T. N. VENKATASUBBA REDDI:— We were told that the administration of these projects would not cost more than 8 per cent. But now from the report we see that it comes to almost 50 per cent. What is the reason?

The Hon. Sri D. SANJIVAYYA:— మీరు చెప్పినట్లు అంతా నిజమే. కాని అన్ని పనులు పూర్తియైన తరువాత యిది మూడు సంవత్సరములకు సంబంధించిన స్కీము. ఈ మూడు సంవత్సరములలో ఆ స్కీముకు సంబంధించిన ఆఫీసరు ఆ మొత్తమును ఖర్చు పెట్టవలసివుంటుంది. ఇంతవరకు కొంత ఆలస్యము జరిగింది. వచ్చే సంవత్సరములోగా ఆ period తీసుకుంటే ఇదీ one per cent కూడా కాదు.

Sri G. NAGABHUSHANAM.—Is the Government aware that the amount spent on community projects and the improvements effected are highly disproportionate? Will the Hon. Minister visit these places?

The Hon. Sri D. SANJIVAYYA:—I certainly take the suggestion given by the hon. Member and visit the places.

Sri T. N. VENKATASUBBA REDDI,— The Hon. Minister while replying to a supplemontary question said that the high percentage of the cost would be reduced if the other items in the administrative expenses are taken into consideration. This may not be possible. Will the Hon. Minister place the reports of the community projects on the table of the House?

The Hon. Sri D. SANJIVAYYA:—I have no objection to place them on the table of the House. What I submitted was that in the following months we would be spending such huge amounts in view of the fact that we have already sanctioned the overall programme for the projects and we expect their speedy execution. In view of that, the expenditure on the staff would probably be negligible as compared with the total expenditure.

Sri T. NAGI REDDI:— ఇప్పటికే 3,50,000 రూపాయలు administration కు గాను ఖర్చు అయింది. ఈ లెక్కలను బట్టి 8% ఎక్కువగా ఖర్చు అయినట్లుగా వుంది. కాబట్టి దీనిని జాగ్రతగా చూచి అవకాశమువుంటే చర్య తీసుకుంటారా? ఈ ప్రమాదం ఎప్పుడు సంభవించింది?

The Hon. Sri D. SANJIVAYYA:— అట్లా ప్రమాదం కలిగితే దానిని నిజంగా నివారించటానికి ప్రయత్నాలు చేస్తానని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER.—The question hour is over. The rest of the Questions shall be deemed to have been answered and will be printed in the proceedings.

Protection of Handloom Industry

*104-Q. Sri S. VEMAYYA:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state the steps taken by the State Government for the

reservation of bordered dhoties and coloured sarees to protect the handloom industry?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—The State Government addressed the Government of India on this subjeet but that Government, while they reserved in full the manufacture of coloured sarees for handlooms, stated in reply in regard to reservation of bordered dhoties that the present restriction orders now in force limiting production by mills of bordered dhoties to 60% of their production cannot be extended now but that the question would be reviewed after the report of the textile enquiry committee is received.

T. A. to office bearers of panchayats

*105-Q. Sri K. KRISHNA RAO:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) whether the Government are permitting office—bearers of Panchayats to draw travelling allowance from the funds of the Village Panchayats, for the frequent visits they have to make to the District Panchayat Office, the Taluk Office etc., for getting estimates, bills passed and amounts of bills cashed; and

(b) if no such permission is given, the instructions given by the Government about the source from which the expenses will have to be met?

The Hon. Sri P. THIMMA REDDI:—

(a) A copy of the relevant rule [a] issued under the Madras Village Panchayats Act 1920 is placed on the table of the House.

(b) The expenditure on such Travelling Allowance has to be met from Panchayat funds.

---

[a] Vide Appendix I at page 508 infra.

(b) whether surveys of demand for Electricity to places in clause (a) were conducted by the Electricity Department; and

(c) if so when and with what results?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(a) No steps could be taken for building up loads in these places as the prospective consumers have not come forward for supply of power with voluntary contributions under the existing rules.

(b) and (c)· Does not arise.

Co-operative Department

*110-Q. Sri K. KRISHNA RAO:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether the Co-operative department instructed the various stores in the State to wind up the business of purchase of paddy and sale of rice to the consumers.

(b) if so, from which date the stores were instructed to wind up this business;

(c) the reasons for issuing such directive; and

(d) whether there was any reduction in the number of departmental men deputed on Stores, or the withdrawals of departmental men previously deputed consequent on instructions in clause (a)?

The Hon. Sri D. SANJIVAYYA — (a) No, Sir.

The Co-operative Department did not issue any such instructions to the Co-operative Stores in the State. On the other hand every effort is made by the Co-operative Department to persuade the Stores to deal in rice and paddy purchased in the open market. The Co-operative Wholesale Stores have been advised that, if they wish to survive in the free market, they should purchase the required quantity of rice and paddy

at production centres, within their respective zones, during the harvest season when prices would be favourable and that the stocks, so purchased, should be kept in convenient centres in the districts and released to primary co-operative stores and multipurpose rural credit societies in bulk for sale. The Central Banks have also been requested to provide the Co-operative Wholesale Stores with the required funds for the purpose.

(b) & (c): The questions do not arise.

(d) Such of the Stores as were not able to meet the cost of departmental staff working in the institutions on account of reduction in their business requested the withdrawals of the staff by the Department and it was accordingly done.

Passports to Burma

* 111—Sri G. YELLAMANDA REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) Whether the Government issue passports to the unskilled workers intending to proceed to Burma;

(b) if not, why; and

(c) if they are not issued passports, whether the Government will refund the passport fee?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(a) & (b): In pursuance of instructions from the Government of India, passports are not granted to unskilled workers intending to proceed to Burma unless they are in possession of a general or special order issued by the Central Government exempting them from the operation of the ban on emigration of unskilled labour to Burma.

(c): In cases in which the passports are not granted the fee is refunded in full.

Co-operative Credit Societies.

* 112 Q.—Sri K. KRISHNA RAO :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether it is a fact that the Registrar of Co-operative Societies has issued a circular that villages which desire to have a Co-operative Credit Society organised should as a precondition, collect Rs. 1,000 towards the share capital of the proposed society and that applications for registration of societies would be rejected in case they do not collect and remit Rs. 1,000,

(b) if so, when this circular was issued;

(c) whether there is a set of instructions about Rs. 1,000 as minimum share capital as in clause (a) applicable to the formation of new Co-operative Stores in villages: and

(d) if so, when the set of instructions was issued?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) Yes, Sir.

A Circular was issued by the Registrar of Co-operative Societies, Madras to the Deputy Registrars on the recommendation of the Conference of the Deputy Registrars held in August 1952 that no multi-purpose Co-operative Credit Society should be registered if the promoters had not collected at least a sum of Rs. 1,000 towards its Share Capital. Applications are not rejected in all cases. The Registrar had issued instructions in June 1953 that he would however consider individual cases and relax the limit in deserving cases.

(b) The circular was issued on 20-4-1953,

(c) Yes, Sir.

The Circular was issued by the Registrar of of Co-operative Societies, Madras. One of the

conditions imposed for the organisation of Co-operative Stores in rural areas is the collection of Share Capital of Rs. 2,000 and not Rs. 1,000 as put in the question.

(d) These instructions were issued as early as December, 1943.

Rajupalem Madigavada

*113. Q - Sri K. KRISHNA RAO :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state;

(a) whether it is a fact that the inhabitants of Madigavada of Rajupalem in Nellore taluk are forced to drink water drawn from canal that conveys sewage water from Nellore Town in the absence of a well for them; and

(b) if so, the steps taken by the Government to provide them with a drinking water well?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) No The Harijans are using at present a well in the wet fields within 100 yards from the cheri.

(b) A well has been proposed to be dug during 1953-54 and the work will be taken up by the Collector of Nellore soon.

UNSTARRED QUESTIONS

1. Q. Sri S VEMAYYA :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) the number of disputes tried by the Settlement Officers in Nellore district in 1950-51, 1951-52 and 1952-53;

(b) the number of Estates taken over by the Government;

(c) the number of Estates given back to the proprietors after taking over by the Government;

(d) the number of Estates yet to be taken over in the district,

(e) the number of disputes pending before the Settlement Officers now;

(f) the number of cases pending before the Tribunals in the State for 1950-51 and 1951-52 and 1952-53 ;

(g) the number of cases settled ,

(h) the number of cases now pending under the abolition of zamindaris and conversion into ryotwari in the state ;

(i) the number of writ petitions pending in the High Court regarding legality against the orders of Tribunals of Estates Abolition Act 1951-52 and 1952-53, and

(j) the number of writs passed in favour of zamindars ?

A - *Clause (b)* The number of estates taken over by the Government in Nellore District is 1284.

Clauses (a) and (c) to (j) The information asked for is not available with the Government.

2. Q - Sri PRAGADA KOTIAH :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state :

(a) the number of Primary Weavers' Co operatives in the State as on 30-6-1953

(b) the total paid-up share capital of these primaries as on 30-6-1953;

(c) the total amount of Reserve Fund accrued in these primary weavers' co-operatives as on 30-6-1953 ;

(d) the maximum borrowing capacity of these societies as on 30-6-1953 under their existing by-laws ;

(e) deposits and other investments made by the societies including investment of Reserve Fund ;

1. Investment of Reserve Fund.
2. Fixed Deposits.
3. Rural Savings Deposits.
4. Investments in Government Securities.
5. Debentures in Central Land Mortgage Banks.
6. Other kinds of investments,
7. Total.

and,

(f) the total borrowings made from the Co-operative Central Banks outstanding against these societies as on 30-6-1953?

A. (a) 636

(b) Rs. 48, 46, 430/-.

(c) Rs. 35, 59, 434/-

(d) According to the model by-laws of weavers' societies the maximum borrowing power of the societies is 8 times the paid-up share capital plus Reserve Fund.

(e) The particulars of deposits and other investments as classified under the different heads in the question are not available. The particulars under the two broad heads are given below:

1.	Investment of Reserve Fund	Rs.	16,18,062
2.	Other investment of general funds.	Rs.	22,32,359
	Total	Rs.	38,50,421

(f) Rs. 24,50,237.

The particulars furnished above are exclusive of the figures relating to Weavers Co-operative Societies in Alur, Adoni and Rayadrug taluks of the former Bellary District and now included in this State, as separate figures for them are not available.

3. Q Sri T. LAKSHMINARAYANA REDDI:— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state.

The number of Conservators, District Forest Officers, Range Officers, Foresters, Guards and Watchers, working in Andhra State?

A The information asked for in the question is furnished below:—

DESIGNATION:	NO. OF POSTS:
Conservators.	2.
District Forest Officers.	15.
Range Officers.	89.
Foresters.	249.
Forest Guards.	832.
Watchers.	914.

II Adjournment motion re. arrest of workers in Vijayawada.

Sri T. POTHA RAJU :— On a point of order Sir, నిన్న నేను adjournment motion ఇచ్చాను. బెజవాడలో యజమానులు lock out declare చేశారు. 25 మందిని అరెస్టుచేశారు. ఈనాళ కొంతమందిని అరెస్టుచేశారు. ఇప్పటికి 50 మందికి పైగా సంఖ్య పెరిగినట్లు నాకొక వార్త తెలియవచ్చింది. వాళ్ళను పోలీసువారు అరెస్టుచేసి తీసుకొనిపోతున్నారు. ఇది తీవ్రంగా ఆలోచించి చేయవలసిన విషయం. కార్మికులలో అలజడి జాస్తిగా పెరిగిపోతున్నది. దీని విషయంలో ఇప్పుడు అవసరంగా చర్చించవలసిన విషయం కాబట్టి యీ సభను వాయిదా వేయవలసినదిగా అధ్యక్షులవారిని కోరుచున్నాను.

Mr. SPEAKER :— I do not find the motion to be in order. It relates purely to a private grievance and it cannot be brought within the rules. I therefore disallow it.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా ! రూల్సు చూస్తే, రూల్సు violate చేసినట్లుగా ఎప్పుడూ యీ suggestions రాలేదు. రూల్సు ఎవరైనా violate చేశారేమో నాకు తెలియదు. రూల్సును violate చేయమని నేను కోరడం లేదు. కొంచెము liberal గా చూస్తే యేమైనా అవకాశం వుంటుందని చెప్పతున్నాను.

Mr. SPEAKER :—I have given the best of consideration.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Urgent public importance మీరు లేదంటున్నారు. నేను వున్నదంటున్నాను.

11th January 1954]

Mr. SPEAKER :—The hon. Member is discussing the motion. I have disallowed the motion. I gave my anxious consideration to the matter and I feel it is purely a private grievance. Therefore it cannot be brought within the four corners of the expression, "a definite matter of urgent public importance". If people are said to have disobeyed section 144 and are arrested, it cannot be a matter for an adjournment motion.

Sri PILLALAMARRI VENKATESWARLU :—No, I am not discussing the motion.

Mr. SPEAKER.—I hold it is not a definite matter of public importance. Therefore I rule it out of order.

Sri PILLALAMARRI VENKATESWARLU :—144 section ఎక్కడ వున్న ఒకటే. అక్కడ దాని మీద arrest ల విషయములో యీ adjournment motion తీసుకు వచ్చాము. దీనిని తెచ్చినప్పుడు మీరు తీసుకు రాకూడదని అంటున్నారు. దీనికి general గా ruling ఒకటి వ్యాసు చేయుచూస్తున్నారు. కనీసము 55 గురు arrest చేయబడినపుడు యీ adjournment motion తీసుకునివస్తే మీరు అది public importance కాదని త్రోసివేయు చూస్తున్నారు. కాని యిది public కు సంబంధించిన విషయను కాబట్టి నేను point of order ను raise చేస్తున్నాను. కాబట్టి దీనిని విపులీకరించి decision చెప్పతారని ఆశించుచున్నాను.

Mr. SPEAKER:—I hold it to be a private grievance.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఐతే ఒక చిన్న విషయం వుంది. అది ఏమిటంటే ......

Mr. SPEAKER:—The whole matter is now brought before the House and sought to be discussed by indirect means.

Sri PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా! మేము మిమ్ములను, మీ general ruling ను ప్రశ్నించటము కాదు. కనీసము ముఖ్యమైన విషయం వచ్చినపుడు ఆ విషయమును గురించి మేము చెప్పడానికి మాకు హక్కువుంది. మీరు దానిపైన

This covers only the demands which have already been granted and I appeal to the House to immediately take the Bill into consideration and without great discussion, pass it.

Sri K. KRISHNA RAO :—On a point of order, Sir. Article 204 of the Constitution of India relates to annual financial statements and not to statements pertaining to part of the year. Statements pertaining to part of the year are covered by Art. 206 and not Art. 204. Another thing is that Appropriation Bills under Art. 204 relate to expenditure to be made and does not and cannot conceivably cover expenses which have been already incurred and are to be ratified. Such a procedure is not contemplated in the Constitution either under Art. 204 or under Art. 206. Now in this particular case, this is an Appopriation Bill for expenditure incurred from the 1st of October 1953. Therefore it is an Appropriation Bill which covers the expenditure already incurred for four months and also the expenditure to be made for the next two months and such a thing is not covered by Art. 204. I invite your attention to clause (3) of that Article:

"Subject to the provisions of articles 205 and 206, no money shall be withdrawn from the Consolidated Fund of the State except under appropriation made by law passed in accordance with the provisions of this Article."

In fact, when you were giving the ruling yesterday, you also reminded us of this particular provision because when the Appropriation Bill is not passed money in fact cannot be drawn. That refers to a thing after the end of January and up to January the Governor is authorised to incur the expenditure. Therefore it cannot come under Art. 204 at all.

Now I come to Art. 206 of the Constitution. This cannot come even under that Article also, because that article covers cases of votes on account etc. Therefore the expenditure for the first four months, that is from

1st October to the end of January, cannot be covered by any article in the Constitution. The Constitution nowhere contemplates ratification of expenditure already made, but contemplates only expenditure to be made. That is the reason why there is great care to see that the Appropriation Bill is passed before the 31st March of each year. The only remedy seems to me to be to introduce a Ratification Bill under Section 43 of the Andhra State Act covering the four months' period, as a separate Bill, and an Appropriation Bill covering the other two months. That seems to be the only way out of the difficulty. I therefore think that the introduction of this Bill now before the House is entirely out of order.

The Hon. Sri T. VISWANATHAM :— చాలా ఆశ్చర్యకరమైన situation ఒకటి create చేసారు. సొల్యూషను కూడా వారే చెప్పుతున్నారు. ఆంధ్ర ఆక్టులో డిఫికల్టీ లేనే లేదు. 43 వ సెక్షను క్రింద గవర్నరుగారు ఓటు ఆఫ్ అకౌంటు క్రింద ప్యాసుచేసారు. తరువాత రాటిఫికేషను చేసుకున్నాము. 206 లో 203, 204 కూడా ఉదహరించబడి ఉన్నవి. ఓటు ఆఫ్ అకౌంటు తీసుకున్నాము కాబట్టి డిఫికల్టీ లేనేలేదు. కన్సాలిడేటెడ్ ఫండు లోనుంచి తీసుకొనవలెనని కృష్ణారావుగారు అన్న మాట నిజమే. నా బడ్జెటు స్పీచిలో ఈ సంగతి వ్రాసిఉంది. 206 క్రిందైనా సరే, 203 క్రిందైనా సరే 204 క్రింద అప్రోప్రియేషను ఆక్టుచేసి తీసుకొనవలెను. వారు రెండు నెలలకు అంటున్నారు గాని ఆంధ్ర ఆక్టులోనే ఉంది 4 నెలలకు బడ్జెటు ప్యాసు చేసుకొనవలెనని. కృష్ణారావుగారి వాదన సరికాదని నా మనవి.

(Interruption by Sri K. Krishna Rao)

నేను మామూలుగా మాట్లాడానని నేను మాట్లాడినదానిలో ఏమీ points లేవని కృష్ణారావుగారు అనుకుంటున్నారు. గట్టిగా మాట్లాడితే points ఉంటాయని వారి ఉద్దేశం అనుకుంటున్నాను. ఈ Appropriation Bill లోని expenditure విషయమై Andhra Act, 43 వ section లో

వివరించబడి ఉన్నది. అది చూడకండా కృష్ణారావుగారు మాట్లాడారనుకుంటాను. అందులో ఇలా ఉన్నది.

The Governor of Madras may, at any time before the appointed days, authorise such expenditure from the Consolidated Fund of the State of the Andhra and the Consolidated Fund of the State of Madras as he deems necessary for a period of not more than four months beginning with the appointed day pending the sanction of such expenditure by the Legislature of the State of Andhra.

దీనినిబట్టి చూస్తే మనం ఇంతవరకు చేసిన expenditure, అంతా Consolidated Fund లోనిది మాత్రమే అవుతుంది. కాబట్టి ఇది Appropriation Bill ద్వారానే ప్రవేశపెట్టాలి. ఇది Appropriation Bill లోకే వస్తుంది. October నుంచి జనవరి నెలాఖరువరకు అనగా 4 నెలలకు చేసే expenditure అంతా మద్రాస్ గవర్నరుగారు మన ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించిన Consolidated Fund నుంచి ఖర్చు చేయుటకు authorise చేశారు. Andhra Act 13 వ section ప్రకారం మద్రాస్ గవర్నర్ గారి authorisation క్రింద Andhra Consolidated Fund నుంచి ఇంతవరకు చేసిన expenditure ను ఈ ఆంధ్ర శాసనసభయొక్క sanction పొందవలసి యుంటుంది. అందుచేత ఇది Appropriation Bill మాత్రమే అవుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇంతవరకు మద్రాస్ గవర్నర్ గారి authorisation క్రింద Andhra Consolidated Fund నుంచి చేసిన expenditure ను గురించి మీరు చర్చించవచ్చునే కాని దానిని vote of account క్రింద తీసుకొని మీరు vote చేయకూడదని నేను మొదట ఈ బడ్జెట్‌ను ఈ సభముందు ప్రవేశపెట్టినప్పుడే నాఉపన్యాసంలో వివరించియే యున్నాను. ఇది Appropriation Bill మాత్రమే అవుతుందని నేను మనవిచేస్తున్నాను.

Mr. SPEAKER:— The Bill has been introduced.

Sri K. KRISHNA RAO:—ఆర్యా! మీరు దీనినిగురించి మీ ruling యివ్వాలని అడుగుతున్నాను.

Mr. SPEAKER:—I am ruling the Bill has been introduced.

Sri. G. YALLAMANDA REDDI:— అధ్యక్షా! నేను Appropriation Bill ను వ్యతిరేకిస్తూ మాట్లాడు తున్నాను. ఎందు వల్లనంటే ఇప్పటికి...

Mr. SPEAKER:—Hon. Members will have five minutes only.

Sri G. YELLAMANDA REDDI:— అధ్యక్షా! చాలా విషయాలు మాటాడుదామనుకొంటున్నాను. కాని నాకు time చాలదు. అయినా కొన్ని ముఖ్యవిషయాలను చెప్పదామనుకొంటు న్నాను. ఒకసారి చెప్పిన విషయాలను మరల చెప్పకుండా మాట్లాడ తానని నేను మనవి చేస్తున్నాను. ఆర్థికశాఖామంత్రిగారి బడ్జెట్ ఉపన్యాసములో మన ఆంధ్ర దేశంలోని ప్రజల సౌకర్యములు కలుగ జేయుటకు ఏమాత్రం సూచన ప్రాయంగాకూడా లేదు. ఇదివరలో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రపుబడ్జెట్ వలెనే యున్నది. దీనిలో ఏమీ క్రొత్తదనము లేదు. ఇందులో చాలా మొత్తం ప్రభుత్వ సిబ్బందికి, ఇతర అనవసరపు ఖర్చులకు కేటాయించ బడింది. కాని ప్రజోప యోగకరములైన పనులకు మాత్రము కొద్ది మొత్తాలను మాత్రమే కేటాయించారు. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలకు సంతృప్తి కరమైనటువంటి, ప్రజావసరమైనటువంటి పనులు చేయుటకు ఏమీ సూచనలైనా లేవు. మొత్తంమీద ప్రజా రోగ్యమునకు, వ్యవసాయాభి వృద్ధికి అవసరమైన పనులు చాలా తక్కువగా చేయుటకు ఏర్పాట్లు చేయబడినవి. ఇంక ఇర్రిగేషన్ ప్రాజెక్టుల విషయంలో చాలావరకు మన ఆంధ్రప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నది. పంచవర్ష ప్రణాళికలోగల 5 సంవత్సరములలో సుమారు 3 సంవత్సరములు గడచిపోయినా ఇంత వరకు ఆంధ్ర దేశంలోని ప్రాజెక్టులను చేర్పించి పని ప్రారంభించుటకు కృషి లేదు. అసలు పంచవర్ష ప్రణాళికలో చేర్చదగిన కృష్ణా ప్రాజెక్టులు ఇంతవరకు చేర్చబడలేదు. ఆంధ్రప్రజలందరికి సంబంధించిన నంది కొండ, సిద్ధేశ్వరం ప్రాజెక్టులు ఇంతవరకు పంచవర్ష ప్రణాళికలో చేర్చబడలేదు. ఈ రెండు ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చ

(Sri G Yellamanda Reddi) [11th January 1954

వలయునని ప్రజలు చాలాకాలంనుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటున్నారు. కాని వాటిని ఇప్పటివరకు పంచవర్షప్రణాళికలో చేర్చడానికి మన రాష్ట్రప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నది. వీటిని పంచవర్షప్రణాళికలో చేర్పించమని ప్రజల ఆందోళన ఎక్కువవుతోంది. కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి 4 కోట్ల రూపాయలు కేటాయించారు. కాని ఈ ఇరిగేషన్ స్కీములను పంచవర్ష ప్రణాళికలో చేర్చడం విషయంలో ప్రభుత్వం చాలా అశ్రద్ధగా ఉన్నది. ఈ బడ్జెట్‌లో దేశంలో పేదప్రజలకు లాభకరమయ్యే పనులను చేయడానికి ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. 3 సంవత్సరములైనా మన రాష్ట్రంలో ఉన్న పంచవర్షప్రణాళిక పనులే సరిగా పూర్తి అవలేదు. చాలా స్కీములు పంచవర్షప్రణాళికలో చేర్చబడలేదు.

ఆంధ్రరాష్ట్రం వచ్చింది. ఆంధ్రప్రజల అభివృద్ధికి ప్రభుత్వము కృషిచేస్తుందని అంతా ఆశించారు. ఆంధ్రప్రభుత్వము యిప్పుడే యీ పనులన్నీ చేయలేదని నా అభిప్రాయముకాదు. కాని ప్రజల్లో నూతనోత్సాహాన్ని రేకెత్తించేవిధంగా, విశ్వాసాన్ని కలిగించే విధంగా యీ బడ్జెట్ వుండాలని నా అభిప్రాయము. కాని అలాంటిదేదీ లేదు.

ముఖ్యంగా మదరాసు రాష్ట్రంలోకంటె ఆంధ్ర రాష్ట్రంలో జాస్తిగా మూడవభాగం వరకూ పెద్దపెద్ద estate లున్నాయి. ఆంధ్ర రాష్ట్రానికిదొక ప్రత్యేకత. ఎస్టేట్లు వశపరచుకొన్న తరువాత కూడా బాధలు ఎక్కువౌతున్నాయి. ఈ ఎస్టేట్ల సమస్య ఆంధ్ర ప్రజానీకానికి చాలా ముఖ్యమైన సమస్య. పూర్వం ఎస్టేట్లలో వ్యవహారాలు ఎట్లా జరుగుతున్నాయో ఈ నాడుకూడా అదే విధంగా ప్రభుత్వం నడుపుతోంది. కాని, ఆంధ్ర రైతాంగాన్ని ఎదుర్కొంటూ యున్న యీ ఎస్టేట్ల సమస్యలు పరిష్కరించుటకు ఈ బడ్జెటులో ఏమీ చెప్పబడలేదని తెలియజేస్తున్నాను. రీసెటిల్మెంటు విషయంలో, forest ల విషయములోగాని రైతాంగానికి ఎన్ని ఇబ్బందు లున్నాయో చెప్పడానికి వీలుకాదు. ఫారెస్టుల విషయంలో settlement ఈ విధంగా జరిగితే 15 సంవత్సరాలు జరుగుతుంది. బినామీ పట్టాలు పుట్టించడం వలన బంజర్ల విషయంలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రద్దుచేయబడిన ఎస్టేటు రైతుల ఇబ్బందులు పరిష్కరించుటకు శ్రద్ధ చూపించడం లేదని మనవి చేస్తున్నాను. కొన్ని

ఎస్టేట్లు Tribunal క్రింద కోర్టులలో వుండడంవల్ల ప్రభుత్వము తీసుకొనుటకు వీలు కాకుండా యున్నమాట నిజమే. కాని చెరువులు తెగిపోతే కూడా బాగుచేయించుటలేదు. మాకు వీలులేదని చెబుతున్నారు. పంటలు పండకుండా పోయినప్పుడు శిస్తు remission యిచ్చుటకు కూడా ప్రయత్నం చేయలేదని మనవి చేస్తున్నాను. ఈ సమస్యను ప్రభుత్వము పరిష్కరించుటలేదు. కాని జమీందార్లకు రావలసిన శిస్తు బకాయీలు నిర్బంధంగా వసూలుచేయటానికి తయారైంది. రాయలసీమ కళాశాలలు ఆంధ్ర విశ్వవిద్యాలయంతో అనుబంధంచేయాలనేది, మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయాలని, బంజరు భూములను సాగుచేయు వ్యవసాయ కూలీలకు, బీదరైతులకు పంపకము చేయాలనే యీ సమస్యలు ప్రస్తుతం అతిముఖ్యమైనవి. బడ్జెటు సందర్భంలో ఆర్థిక మంత్రిగారు చెప్పిన విషయాలు ఆంధ్ర ప్రజానీకం ఆందోళన చెందుచున్న ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పకుండా ఆలోచిస్తాం, పరిశీలిస్తాం, తీవ్రంగా ఆలోచిస్తామని చెప్పవలసిన అవసరం ఏముందో అర్థం కావడంలేదు. రాయలసీమ కళాశాలలను ఆంధ్రాయూనివర్శిటీలో చేర్చుటకు నిర్ణయం తీసుకున్నామని ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నిస్తున్నాను? ఉపన్యాసాలలో ప్రతి విషయంలో సర్కారువారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు, పరిశీలిస్తున్నారు, అని కాకుండా ఫలానా పనిని చేస్తాము అని స్పష్టముగా ఎందుకు చెప్పరు? ఈ విషయాలలో సంకుచితంగా చెప్పవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. ఈనాడు అనేక గ్రామాలలో వ్యవసాయ కూలీలు, రైతులు సాగుచేసే బంజరు భూములు ప్రభుత్వం నోటీసిచ్చి డబ్బు గుంజుకోడానికి చూస్తున్నారు. అనేక గ్రామాలలో ఈ assignments కోసం రెవిన్యూ ఇనస్పెక్టర్లను కూడా ప్రభుత్వము నియమించింది. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన అభిప్రాయానికి వచ్చేటంత వరకూ బంజరు భూములకు మార్కెట్ value వసూలు చేయము అని ఎందుకు చెప్పలేదో నాకర్థం కాలేదు. మద్యనిషేధ విషయంలో చాలావరకూ మాట్లాడినారు. ప్రభుత్వము ఆ విషయం పరిశీలించుటకై committee వేశామన్నారు. ఆ కమిటీ అభిప్రాయం ఎట్లా ఉన్నా administration reports చూస్తే గత 4, 5 సంవత్సరాలలో ప్రభుత్వం క్రింద పనిచేసే ఉద్యోగులు యిది సక్రమంగా పనిచేయడము లేదని Illicit distillation పెరిగిపోతోందని వారి report లలో స్పష్టపరిచియున్నారు. ఈ విషయాలు

ప్రభుత్వం గమనించకుండా మరల ఆలోచిస్తామనీ, చూస్తామనే వైఖరి తప్ప, ఆంధ్రజాతిని ఎదుర్కొంటూయున్న అన్ని సమస్యలూ తప్పకుండా పరిష్కారం చేస్తామనే ఖచ్చితమైన సమాధానం రావడంలేదు. ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటూయున్న సమస్యలలో నిరుద్యోగ సమస్యకూడా ముఖ్యమైనది. ఇది రోజుకు రోజూ పెరిగిపోతోంది. గ్రామాలలో యున్న బీద రైతాంగానికీ, వ్యవసాయ కూలీలకు నిరుద్యోగం పెరిగి పోతోందని కేంద్ర ప్రభుత్వంవారు అంగీకరించి, తీవ్రంగా ఆలోచించే దశ ఈనాడు వచ్చింది. ఆంధ్రదేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించుటకు ప్రభుత్వం తలపెట్టకపోవుట, కనీసం ఈ ఉపన్యాసంలో సూచన ప్రాయంగానైనా చెప్పకపోవడం అన్యాయం అని చెబుతున్నాను. మన ప్రభుత్వం చేసే ప్రతి పనీకూడా, Project ల వ్యవహారం కానివ్వండి, ఏ వ్యవహారం కానివ్వండి, ఆంధ్ర ప్రజలను సమైక్యం చేసే విధంగా కాకుండా, ఆంధ్ర ప్రజలలో చిక్కులు పెట్టడానికి వినియోగపడు తోంది. ఈ నాడు వెనుకబడిన రాయలసీమ జిల్లాలతో శ్రీకాకుళం, విశాఖ చేర్చారు. ఆంధ్ర దేశంలో ఇవేనా వెనుకబడిన జిల్లాలు? ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో కోవూరు తాలూకా తప్ప మిగిలిన తాలూకాలన్నీ మెట్టతాలూకాలే. రాయలసీమలో సగటు ఆదాయం కన్న అక్కడ తల ఒకటికి వచ్చే సగటు ఆదాయం చాలా తక్కువ. మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో ఏ ప్రాంతం వెనుకబడిందో ప్రభుత్వము సక్రమంగా ఆలోచించి, వాటిని అభివృద్ధిచేయుటకు ఒక board వేసి, ప్రాజక్టులు వగైరా నిర్ణయించడం బాగుంటుంది. కాని రాయలసీమ జిల్లాలు, శ్రీకాకుళం విశాఖ అని వ్యత్యాసం కల్పించడం అన్యాయం. మెట్ట తాలూకాలన్నిటికీ development plans వేసి ప్రభుత్వం ఆచరణలో పెడుతుందని ఆశిస్తున్నాను. మంత్రిగారు నెల్లూరు జిల్లా కలుపుతామని చెప్పుచున్నారు. సంతోషించవలసిన విషయమే. ఈ మూడు నెలలలోనే ఆంధ్రప్రజలు ఆశించిన అన్ని విషయాలూ నెర వేరతాయని మా అభిప్రాయం కాదు. కాని budget ప్రవేశపెట్టిన సందర్భంలో ఆంధ్ర ప్రజల అభిమతానికి అనుగుణ్యంగా ఆంధ్ర ప్రజల creative energy ఉపయోగమైన మార్గాల నడుచునట్లు చేయాలని కోరుతున్నాను. ఈ బడ్జట్‌లో మదరాసులో అనుసరింపబడుచున్న పాత పద్ధతిలోనే లెఖలు చూపించడం జరిగింది.

(Sri G. Nagabhushanam in the chair)

Sri T. N. VENKATASUBBA REDDI:—Mr. Chairman, Sir, before I begin my remarks on the Appropriation Bill, I would like to touch on a point, which I did not want to raise as a point of order, when the previous member was speaking. I would like to know, when we are discussiug the Appropriation Bill whether hon. Members of this House are justified in discussing the policy of the Government with respect to various departments of the State I would like to submit that when we are discussing the appropriation accounts we should discuss only what defects there are in the expenditure of the State, or what control over Government we should have over their expenditure.

Speaking on the subject now before the House I would like to draw the attention of the Government to the fact that the object control over expenditure is to secure as close an approximation as possible between the actual expenditure and the final grant or appropriation under each sub-head of appropriation. The degree of closeness with which the modified appropriation of the year approximated to the actual expenditure as finally recorded is an index of the measure of efficiency of control over expenditure. When such a thing does not obtain, we come across unnecessary or excessive supplementary grants reappropriations obtained unnecessarily or in excess of requirements, injudicious reappropriations and surrenders causing excesses over allotments, non-surrender of savings and unremedied or uncovered excesses. Now, Sir may I submit that with the sort of control over expenditure now in vogue I cannot agree. For, what Government say is :

The degree of closeness with which the modified appropriation of the year approximated to the actual expenditure as finally recorded is an index of the measure of efficiency of control over expenditure.

It is true that this is an index of control of the overall expenditure. What I want to point out is, that this control should be on the individual items of expenditure and not on the overall expenditure For it is because of this that we come across several instances of defective control enumerated at page 11 of the Appropriation Accounts for 1950-51 and the Audit Report, 1952. If only hon. Members refer to pages 11 to 14, they will find that there are as many as 14 cases of unnecessary or excessive supplementary grants, seventeen instances of reappropriations obtained unnecessarily or in excess of requirements, seventeen instances of injudicious reappropriations and surrenders causing excesses over allotments, 34 cases of non-surrender of savings and as many as 43 instances of unremedied of uncovered excesses. This is an important fact to be taken note of, inasmuch as the total of this, amounts to two and three-fourth crores. Now the various sums included in this big sum were originally sanctioned by this House for certain items of work in certain specific departments of the State, and it is because of lack of control by this House over each and every individual item of expenditure, such irregularities have happened. I would illustrate my point with an example. It generally happens that this House every year sanctions certain schemes to be executed under Public Works, and at the end of the year we hear complaints from Members of the House that such and such a scheme has not been executed or has only been partially executed. Why is it so? Because, the funds sanctioned for those works have been diverted to other schemes by Government, and this happens because there is not control by this House over expenditure over individual items of work; there is only control of overall expenditure.

Next, I would like to mention that most of the defects and defalcations pointed out refer to transactions which took place, not in the previous year, but

several years back, and in some cases, five years back, that is, from the date of their occurrence. This serves no purpose. Because in these five years, a lot of repetition of these defects would have occurred. So I would humbly request the Government to make efforts to see that the report on the defects the administration of the finances of the State should be reported at least within an year of their occurrence. It should be reported before the next budget comes up. Again, Sir, there are also administration reports of the working of various departments of the State published. Hon. Members would have observed that they are generally published two or three years late. We have not seen the administration report of the last year, for which expenditure has been incurred, even though we have now come to the succeeding year. So I would suggest to Government to try to make available to us the administration report of the passing year by the month of December of that year itself or by the month of January of the succeeding year, so that we may make useful comments on the expenditure incurred during the next budget debate. Sir I hope this will be done.

* Sri K. SUBBA REDDI — అధ్యక్షా! ఈ ప్రభుత్వం ఆమోదించమనేటటువంటి Appropriation బిల్లు నేను ఆమోదించ లేకుండా యున్నాను. కారణం ఏమిటంటే అన్ని demand లు agriculture, prohibition, police కు సంబంధించిన demand లు గాని, బంజరుభూముల విషయంలో గాని ప్రభుత్వానికి ఒక నిశ్చితమైన కార్యక్రమం లేదని స్పష్టపడుతోంది. ఉదాహరణకు నేనిప్పుడు ఇరిగేషన్ విషయం తీసుకుంటున్నాను. ఇంతకు పూర్వం మాట్లాడిన గౌరవ సభ్యులు మాట్లాడారు. ఇరిగేషన్ విషయంలో ఈ ప్రభుత్వ వైఖరి ఏమిటో, మామూలుగా minor irrigation works దగ్గరనుంచి major irrigation works వరకూ మేము కేంద్రానికి recommend చేశాం అంటారు. ఇందులో Krishna valley projects ని గురించికాని, గోదావరి projects గురించికాని, మేము ఫలానా

నూతన విద్యావిధానంలో ఒక మార్పు చేస్తే బాగుంటుంది. దీనిని వప్పుకుంటున్నాము. కాని దీనిని ప్రాథమిక విద్యార్థులకు కాకుండా సెకండరీ విద్యార్థులకు వర్తింపచెయ్యాలి.

Sri N. SIVARAMI REDDI :—అధ్యక్షా! ప్రభుత్వం యీ బిల్లు ద్వారా అర్థసంవత్సరానికి 27½ కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి అధికారం కోరుతున్నారు. ఇది రైతాంగానికి కార్మికులకు రక్షణ కల్పించడానికేమాత్రం ఉపయోగించడం లేదు. మంత్రిగారు బడ్జెట్ ఉపన్యాసంలో అనేకమైన బిల్లులు తీసుకొస్తున్నాము అంటున్నారు. ఈనామ్ రైతులకు గాని, factory కార్మికులకుగాని రక్షణ కేమీ అవకాశం కల్పించబడలేదు. ఈనాం రైతులను భూస్వాములు కోర్టుల కెక్కుతూ injunctions యిచ్చి బాధ పెడుతున్నారు. కాబట్టి ఈ అసెంబ్లీ సమావేశం అయిన తరువాతనైనా వారికి రక్షణ కల్పిస్తూ ఒక ordinance తీసుకురావాలి. ప్రొప్రైటరీ గ్రామాలలోను రైత్వారీ గ్రామాలలోను, విచక్షణ ఏమీ చూపకుండా రైతులను ఈనాందార్లు తప్పించకుండా ordinance తేవాలి. ఒక ప్రక్క రైతుల విషయం యిలా వుండాగా factory కార్మికులను నిర్బంధంగా పనులనుంచి తొలగిస్తున్నారు. మాచ్‌ఖండ్ ప్రాజెక్టులో నవంబరులో ఒక accident లో 7 గురు చనిపోవడం, 6 గురికి గాయాలు తగలడం జరిగింది. దీనికి బాధ్యత అక్కడ వున్న ఆఫీసర్లదే. ఈ విషయమై రిపోర్టు చేసినప్పటికి ప్రభుత్వం విచారించడానికి పూనుకోలేదు. కాబట్టి ఇప్పుడైనా వెంటనే చర్య తీసుకోవాలి.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు దగ్గర పవర్ హౌస్ కట్టించడానికి departmental గా execution చేయవలసింది. కాని ఇప్పుడు దీనిని కంట్రాక్టర్లకివ్వడానికి అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. అట్లా చేస్తే జనవరి 26 తేదీకి 600 మంది ఉద్యోగాలు లేకుండా పోతాయి. కంట్రాక్టర్ల ద్వారా చేయిస్తే పనిలో efficiency లేకపోగా సక్రమంగా వుంటుందని అనుకోకూడదు. దాని ఫలితాలు 6 జిల్లాలకు ప్రమాద కారణం కావడమే కాకుండా ఆంధ్ర దేశం మీద ప్రతిబింబిస్తుంది. కాబట్టి దానిని departmental గానే చేయించే యేర్పాట్లు చేయగోరతాను. ఒకవేళ కార్మికులను తగ్గిస్తే 45 రోజులు Wages యివ్వాలని కోరుతున్నాను.

ఈ మధ్య విజయవాడ కన్యకాపరమేశ్వరి నూనె మిల్లులో 57 మందిని అరెస్టు చేశారు. దానికి కారణం అక్కడ వుండే factory యజమాని ఆ కార్మికులను ఉద్యోగంనుంచి తీసివేస్తే అక్కడ వుండే లేబర్ ఆఫీసరు, అసిస్టెంట్ లేబరు కమీషనరుకు చెప్పుకోగా కార్మికుల కోరికలు న్యాయమైనవని వాళ్ళను తీసుకోమని చెప్పారు. కాని వాళ్ళను తిరిగి పనిలో చేర్చుకోలేదు. ఇప్పుడు ప్రభుత్వ కర్తవ్యం ఏమిటి? వాళ్ళను రక్షించడమా లేక యజమానులకు మద్దతు యివ్వడమా? కార్మికులను రక్షించాలి.

వెనుకబడ్డ ప్రాంతాల విషయమై ప్రభుత్వం ఒక కమిటీని నియమించామని చెప్తున్నారు. కాని ఇదివరలో రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు యేర్పడి 200 ప్రపోజల్సు ప్రతిపాదించింది. Co-operative Societies Enquiry Committee విషయములో B.V. నారాయణ స్వామి రిపోర్టువుంది. ఎన్ని రిపోర్టులు వున్నా వారి సూచనలు ఏవీ అసలు జరపబడ్డం లేదు. వాటికి ఆర్థిక స్తోమతు కల్గించకపోతే ఏ పనీ జరగదు. Back ward areas Committee కి ఇతర కమిటీలకు మొత్తం 20, 30 కోట్ల రూపాయలైనా సహాయం చెయ్యాలి

Sri L. LAKSHMANADAS:— అధ్యక్షా, ఈ బడ్జెటు సమావేశంలో అనేకవిధాలైన సూచనలు ఉభయపక్షాలనుంచి వచ్చాయి. ఈ బడ్జెటు ఆంధ్రదేశంలో వున్న రైంతాంగానికిగాని తక్కిన ప్రజానీకానికి గాని చాలా అనుకూలంగా వుందని రుజువైనది. ఒక్క విషయంలో మాత్రం ఉభయపక్షాలలోవున్న సభ్యులను కలచివేస్తున్నది. లంచగొండితనాన్ని ఏవిధంగా నిర్మూలించాలో మేము సూచనలు యివ్వలేకపోతున్నాము. ఇది బ్రిటిష్‌ప్రభుత్వ కాలంనుంచి పెరిగి యుద్ధకాలంలో బాగా ఎక్కువయింది. నేనొక సూచన యివ్వ దలుచుకున్నాను. ప్రతిజిల్లాలోను జరుగుతున్న దేమిటంటే ఒక చిన్న ఆఫీసరుమీద పెద్ద ఆఫీసరుకు పిటీషను పెడితే తిరిగి ఆ కాగితం ఆచిన్న ఆఫీసరు దగ్గరకే వచ్చి న్యాయం సక్రమంగా జరగడంలేదు. అందుచేత ప్రతిజిల్లాలోను ఒక Public Relations Officer ను వేసి అది ఏడిపార్టుమెంటుకు సంబంధం లేకుండాచేసి దానికొక ప్రత్యేకమైన advisory board ను కూడా వేసి పిటీషన్లు అందగానే శ్రద్ధ తీసుకొని C. I. D ల ద్వారా మంచిచెడ్డలు తెలుసుకుని పనిచేయించాలి.

ఈ జిల్లాబోర్డులకు సంబంధించినంతవరకు వీటిని రద్దుచేసి తాలూకా బోర్డులను ఏర్పాటుచేస్తే కొంత సౌకర్యం కలుగుతుందని ఇప్పుడు స్పష్టం అవుతున్నది. అందుచేత మన ప్రక్కనే ఉన్న మైసూరు మద్రాసు రాష్ట్రాల్లో తాలూకాబోర్డులను తిరిగి పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అలాగే మనంకూడ ఏర్పాటుచేస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఇప్పుడున్న చట్టప్రకారం కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్‌లో పోతున్న డబ్బు న్యాయంగా పట్టుకోడానికి వీలు లేక పోతున్నది. కాబట్టి దాని విషయంలో కూడా ఒక కమిటీని వేసి చట్టాన్ని సవరించాలని కోరుతున్నాను.

తరువాత ఈనాముల విషయంలో కూడా ప్రజలు చాలా బాధ పడుతున్నారు. దీనిలో చాలా జడ్జిమెంట్‌లు వచ్చాయి. ఈ Judgment లలో చాలా భేదం ఉండటంవల్ల ప్రజలు కోర్టులలో పడుతున్నారు. దాని విషయంలో వాళ్ళకు ఏమీ ప్రయోజనం జరగడం లేదు. కనుక వాటి విషయంలో వెంటనే ఒక ఆర్డినెన్సు తీసుకొనివచ్చి వారికి న్యాయం కల్పించాలని కోరుతున్నాను.

అందరి అదృష్ట వశాత్తు ఆంధ్ర రాష్ట్రంలో మనం ప్రథమ శాసన సభాసభ్యులం అయినాం. మన మీద ఎంతో బాధ్యత ఉంది. కాబట్టి మనం అంతా కూడా ప్రభుత్వానికి తోడ్పాటు ఇచ్చి రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పాలని కోరుతున్నాను.

*Sri VAVILALA GOPALAKRISHNAIAH.—నూతన ఆంధ్రరాష్ట్ర మొదటి బడ్జెటు పూర్తి అవుతున్నది. ఈ బడ్జెట్‌లో ఎక్కువ పనులు చేయలేక పోయినాం, ముందుచేస్తాం అని చెప్పారు. అందువల్ల నేను మనవిచేసేది ఒక్క విషయం. నందికొండ ప్రాజెక్టు రెండురాష్ట్రాలకు సమానమైనది కనుక వెంటనే పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించడానికి కృషిచేస్తారని కోరుతున్నాను. కమ్యూనిటీ ప్రాజెక్టుల అభివృద్ధి చేస్తాం అని చెప్పుతున్నారు. ఇంతవరకు గుంటూరు జిల్లాలో ఒకటీలేదు కాబట్టి అక్కడ ఒకటి పెట్టాలని కోరుతున్నాను.

ఆంధ్రరాష్ట్రంలో assets and liabilities ఏ పరిస్థితులలో ఎలాఉన్నది తెలుసుకోడానికి వీలుగా రాబోయే బడ్జెట్ సమయంలోనన్నా ఒక ప్రకటనచేస్తే తెలుసుకోడానికి వీలౌతుంది. భూసమస్యల విషయాలలో

శ్రద్ధతీస్కొంటారని చెప్తున్నారు. భూమిలేని వారికి భూమికలిగేట్లున్నా, భూమి శిస్తువిషయం లోను మార్పు తేవలసి ఉంది. 10 రూపాయలు శిస్తు ఇవ్వవలసినవాళ్ళను వదలివేసి మిగతావాళ్ళమీదపడేట్టు పన్నులవిధానం మార్పుచేసేట్టు చూడాలని కోరుతున్నాను. హరిజనులు, పేదజనం ఇళ్లు లేకుండా బాధపడుతున్నారు. మీరు ఇళ్లుకట్టిస్తే సంతోషిస్తాం. లేకపోతే స్థలాల ఇస్తేబాగుంటుంది. అన్నిటి ంకెముఖ్యమైనది నిరుద్యోగసమస్య. ఈ సమస్యగురించి ప్రకటన ఏమైనా ఇవ్వాలని కోరుతున్నాను. విద్యా విధానంలో ఈ నూతన విధానాన్ని మార్చవలసిఉంది. జిల్లాలో ప్లానింగు కమిటీలున్నవి. వాటన్నిటిని పునర్నిర్మించాలి. ప్రొహిబిషన్ విషయంలో మీరు ఆలోచిస్తున్నాం అని చెప్పారు. ఒక కమిటీని ఏర్పాటుచేసినట్లు ప్రకటించారు. దానిఫలితం మీరు చేయబోయేదిచూస్తాం. Bounday సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక కమిటీని వేస్తాం అని చెప్పారు. ఆకమిటీలో ప్రతిపక్షంలో ఉండే వాళ్ళను కూడా సభ్యులుగా వేయాలని కోరుతున్నాను. బళ్ళారిని తిరిగి తీస్కొచ్చే దానికి ప్రయత్నించాలని, తిరుత్తని విషయంలో వాళ్ళే వివాదం లేదని చెప్తున్నారు. ఒరిస్సాలో ఉన్న తెలుగు ప్రాంతాలకోసం ఒక కమిటీ వేయడమో ఏదో ఆలోచించి చేయాలి. ఒరిస్సాలో ఉండే తెలుగుప్రాంతాలు ఎలాఉన్నా మన తెలుగు భాగాలు పోయే ప్రమాదం తప్పించాలి. ఈ బడ్జెట్‌ను మాత్రం, ప్రయోజనకరమైన నూతన విషయాలేమీ లేనందున అపోజు చేస్తున్నాను.

Sri R. SIDDANNA GOWD :—అధ్యక్షా! ఈ విషయంలో మాట్లాడేటప్పుడు నాకు ఒక సామెత జ్ఞాపకము వస్తున్నది. అది యేమి టంటే "అంగిట్లో అన్నీ వున్నాయి అల్లుడు నోట్లో శనివుంది" అని, ఈ సామెత యిక్కడ అప్రస్తుత ని చెప్పడానికి వీలులేదు. ఇవన్నీ యేమాత్రమూ న్యాయంగా లేకపోవడమువల్ల నేను విచారపడవలసి వచ్చింది. ఎక్కడ చూచినను లంచగొండితనము ప్రభుత్వ డిపార్టు మెంట్సులో కనబడుచున్నది. దానిని ప్రభుత్వము శీఘ్రంగా నిర్మూలించాలి. ఈ విషయంలో రెండుమాటలు చెప్పదలచాను. ఈ లంచ గొండితనమును నిర్మూలించుటకై ప్రభుత్వము పూనుకొంటుందని ఆశిస్తున్నాను. వాటినిర్మూలన విషయమై ఒక కమిటీని నియమించ వలెనని యెన్నోసార్లు సూచించినా, ప్రభుత్వమువారు యిప్పటికిని అట్టిపని పూనుకొనలేదు. అది "గెజెటన్" చేయబడిందనికూడా

మాట్లాడాను. మెడికల్ విషయములో L. M. P. course ను re-introduce చేయవలసినదని ఆందోళన జరుగుతున్నదని చెప్పాను. కాని ప్రభుత్వమువారు యేలాంటి చర్యకూడ తీసుకోలేదు. పల్లెటూళ్ళలోకూడ వైద్యానికి చికిత్సా సౌకర్యాలు పెద్దగాలేవు. అక్కడ సాధారణంగా malaria మొదలైన వాటికి సంబంధించిన జ్వరాలు విరివిగా వుంటవి. అందుకు చికిత్సా సౌకర్యములు అవసరము. M. B. B. S. pass అయిన డాక్టర్లు లేకపోయిన L. M. P. pass అయిన డాక్టర్లునైనా వేయవలసి వుంటుంది. వాటికి M. B. B. S. pass అయిన డాక్టర్లు అవసరములేదు M. B. B. S. వంటి పెద్దపెద్ద పరీక్షలు pass అయిన వాళ్ళు పల్లెలలో వుండరుకాబట్టి పల్లెటూళ్ళలలోవుండి సాధారణ చికిత్సలను చేయుటకు L. M. P. వాళ్ళను పెడితే అనుకూలంగా వుంటుంది.

తరువాత Forest Department ను గురించి మాట్లాడేటప్పుడు, forest coupes విషయంలో రైతులకు కావలసిన సదుపాయములు కనుపించడములేదు. Forest guards రైతులను చాలా తొందర చేస్తున్నారు. ప్రభుత్వము వారు తొందర చేయకుండా వుండుటకు యేర్పాట్లు చేయాలి. Contractors వున్నప్పటికికూడా యీ forest guards యీ coupesను అమ్ముకొంటూవుంటారు. అందువల్ల forest ఒక ప్రక్కనుండి దొంగతనంగా నరికి అమ్ముకొనటం ఆపి, forests పునరుద్ధరింప చేయవలసినదని కోరుతున్నాను. Coupes అమ్మకము విషయములో రైతులకు కావలసిన కంచె కట్టెలు వదలకుండా చాల మంది రైతులకు తొందర కల్గిస్తున్నారు. కూపులను సరిగా యేర్పాటు చేయుడంలేదు. కొన్ని యేర్పాట్లను చేసినప్పటికిన్నీ contractors అక్రమంగా కొద్దిడబ్బుతో అమ్ముకొంటున్నారు. ఒక డిపార్టుమెంటు ద్వారా ఒక డివిజను యేర్పాటుచేసి, బండి ఒకటికి ఒకటి మొదలు రెండు రూపాయలు వరకు రుసుమును యేర్పాటుచేస్తే, ప్రభుత్వమునకు యెంతో డబ్బురావడానికి వీలువుంటుంది. అంతేగాకుండా, కొన్ని జిల్లాల్లో రైతులకు కట్టె కంప వారికి కావలసింది అమ్ముకొనుటకు యేర్పాటు చేస్తే, వారికి చాల సహాయంగా వుంటుందని మనవిచేస్తున్నాను. Mysore State లో వారు వుచితముగా కట్టెలు కంపలు, కర్రలు తీసుకొనిపోనిస్తున్నారు. అంతేగాకుండా, రైతులకు 'agriculture

implements కావలసినవి యిస్తున్నారు. Forest అధికారులు, గార్డులు రైతులను చాలా బాధపెడుతున్నారు. మైసూరు ప్రభుత్వములో, పల్లెలోని పశువులను అడవులలో మేపుకోనిస్తున్నారు. మన రాష్ట్రంలోకూడ ఆలాగున సాగించుకొనడానికి, పెద్దపెద్ద నల్లమలైలాంటి forest లో కాకపోయినా, చిన్నచిన్న forest ల లోనైనా పశువులను మేపుకొనుటకు ప్రభుత్వము వుచిత సౌకర్యములను యేర్పాటు చేయవలెనని నేను కోరుతున్నాను.

Cottage industries విషయములో, ప్రభుత్వము లక్షలకొలది డబ్బును ఖర్చుపెడుతున్నారు. కాని తగినంత శ్రద్ధ వహించడములేదు. రైతులు సాధారణముగా సంవత్సరములో 7, 8 మాసములు మాత్రమే సేద్యముచేస్తూ వుంటారు. మిగిలిన నెలలో పని లేకుండా వుంటారు. ఖాళీగా వుండే యీ నాల్గయిదు మాసములలో వీరికి గృహ పరిశ్రమలను కల్పించి వాటిని అభివృద్ధికి తీసుకురమ్మనమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

Community project విషయంలో నంద్యాల తాలూకాలో రెండు గ్రామాలలో జరుగుతున్న పనిని నేను స్వయంగా చూచివచ్చాను. పని యేమాత్రమూ సంతృప్తికరంగా లేదని నేను చాల విచారిస్తున్నాను. నేను స్వయముగా చూచిన 2,3 గ్రామాలలో పారిశుధ్యము విషయంలో చాల అధ్వాన్నంగా వున్నది. ఒక రోడ్డూకూడా శుభ్రముగా లేదు. త్రాగుటకు నీళ్ళు లేవు. బురదనీళ్ళను త్రాగుచున్నారు. మంచినీటి బావులను నిర్మించుటకు ప్రభుత్వము యత్నముచేయాలి. Villages లో spectacular effect కలుగచేస్తున్నవి కాబట్టి వీటిని అభివృద్ధి చేస్తేనే గాని బాగుపడవని నా వుద్దేశ్యము. పెద్ద పెద్ద projects కు డబ్బు ఖర్చు పెడుతున్నారేకాని, minor irrigation మొదలైన పనులకు గ్రామాభివృద్ధి చేయుటకు ఒక priority list తయారుచేసి ఈ పనులను త్వరగా చేస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

Sri P. KOTIAH :— అధ్యక్షా ! నేను ముఖ్యంగా ఒక చిన్న ప్రతిపాదన ప్రభుత్వంముందు పెట్టుటకు నిలబడుతున్నాను. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ చాల ప్రధానమైన పరిశ్రమ. చేనేత పారిశ్రామికులందరిని సహకార సంఘాలపరం చేయుట మేలని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుచున్నది. ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో 636

చేనేత సహకార సంఘాలున్నవి. వీటికి 50 లక్షలరూపాయలు మూల ధనము. 40 లక్షల రూపాయలు reserve నిధిన్నీ యున్నవి. కాని యదార్థంగా సహకార బ్యాంకులు వీటికి అప్పులు యిస్తే share capital కంటె కలిపిన మొత్తానికి ఎనిమిది రెట్లువరకు అప్పులు తీసుకొని పనిచేయటానికి అవకాశము వున్నది. కాని ప్రాథమిక చేనేత సహకార సంఘాలు, జిల్లా సహకార బ్యాంకులలోనూ, Central land Mortgage Bank debentures లోనూ, Government promissory notes క్రింద సుమారు నలభై లక్షలరూపాయలను invest చేసినవి. అందుకుగాను ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు, జిల్లా సహకార బ్యాంకులు పెట్టిన పెట్టుబడులు ఇరవై అయిదు లక్షల రూపాయలు. అనగా ప్రాథమిక సంఘాలు invest చేసింది నలభై లక్షలు కాగా, వాటికి యిచ్చిన అప్పులు 25 లక్షల రూపాయలు అంటే వారు పెట్టిన దానికంటె 15 లక్షల రూపాయలు తక్కువగా వచ్చింది. ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు అవసరమైన ఆర్థిక సహాయమును చేయుటకై ప్రత్యేకంగా ఒక Finance Corporation కావాలని నేను చాలా కాలంగా అక్కడ Composite State లోనూ, ఇక్కడ కూడా అడుగుతున్నాను. ఇది చేయటానికి యిప్పుడు వసతి వున్నది. అక్కడ ప్రభుత్వానికి డబ్బు లేదని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వానికి mill cloth మీద వేసే cess నుంచి యీ సంవత్సరానికి వచ్చినది 43 లక్షల రూపాయలు. అందులో 17,50,000 రూపాయలు అప్పుల క్రింద కేటాయించబడ్డవి. అందులో 13 లక్షలవరకూ ప్రాథమిక సంఘాలకు పెట్టుబడి క్రింద అప్పుగా యివ్వబడనున్నది. ఆ మొత్తాన్ని వాటా ధనముగా కేంద్ర ప్రభుత్వంనుండి తీసుకొని బొంబాయి ప్రభుత్వము యిటీవల ఏర్పాటుచేసిన విధంగా ఆంధ్ర ప్రభుత్వంకూడా ఒక ఫైనాన్సు కార్పొరేషన్‌ను నెలకొల్పాలి. ప్రాథమిక సంఘాలు డిపాజిట్లు రూపములో వుంచిన 38 లక్షల రూపాయలనుకూడా అందులో వాటాల రూపములో వేయటానికి వీలువున్నది. ఈ cess ధనము కనీసము నాలుగు, అయిదు సంవత్సరాలవరకు వస్తుంది. ఆంధ్ర ప్రభుత్వం కూడా పది లక్షల రూపాయలు ఈ Finance Corporation లో మూల ధనంగా యివ్వడానికి పూనుకుంటే ప్రథమంగా 60 లక్షలు మూలనిధిగా ఏర్పడి దానిమీద Reserve Bank నుండిగాని, ప్రభుత్వంనుండి గాని అవసరమైన అప్పు తీసుకొని ప్రాథమిక సంఘాలకు అవసరమైన

ఆర్థిక పరిశ్రమ సమకూర్చటానికి అవకాశం వున్నది. అందుకని 1954-55 సంవత్సరంలో వచ్చే cess నిధినుండి అయినా తప్పనిసరిగా మన ఆర్థిక మంత్రిగారు యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సహాయం చేస్తారని ఆశిస్తున్నాను. ఐతే దురదృష్టవశాత్తు ఈరోజు Co-operation Minister గారు ఒక ఆలోచన చేయడం, Industries Minister గారు ఒక ఆలోచన చెయ్యడం, వివిధ డిపార్టుమెంట్సువారు వివిధ రకాల అభిప్రాయాలు చెప్పడం జరుగుతున్నది. ఈ ఆలోచన అయిదు, ఆరు సంవత్సరాలుగా జరుగుచుండుట నాకు తెలుసును. మద్రాసులో Handloom Committee వారు ఒక State Finance Corporation కావాలని ఒక తీర్మానం చేయడం అయినది. ఇలాంటి State Finance Corporation అనేది సహకార విధానానికి ప్రతిబంధకంగా వుంటుందనే దురభిప్రాయముతో అక్కడ Registrar యీ proposals ను త్రోసివేయించినారు. మామూలుగా డిపార్టుమెంట్సు లెవెల్సులో యిట్టి ఆలోచనలు జరగాలని అనడం, తరువాత చివరకు Co-operative Department ఒక ఆలోచన Finance Department ఒక ఆలోచన, Industries Department ఒక ఆలోచన తెచ్చి చివరకు పరస్పరమైన భేదాభిప్రాయాలు తీసుకొనివచ్చి అసలు ప్రతిపాదనను త్రోసివేయడం జరుగుచున్నది. కాబట్టి యీ స్తారి యీ ప్రతిపాదనను ఒకేసారి సహకార సంఘాల రిజిస్ట్రారు యెదుట Development, Finance Department, Director of Controlled Commodities, Director of Industries and Commerce యింకా అవసరమైన డిపార్టుమెంట్సు సెక్రటరీల ఎదుటపెట్టి, పరిశీలన చేసి, అందరిని జాగ్రతగా convince చేసి, యీ ప్రతిపాదన అమలులోకి తీసుకురావలెనని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకని యింత విపులముగా చెప్పవలసి వచ్చిందంటే నా అనుభవములో ఒక stage లో అంగీకరించబడింది మరొక stage లో త్రోసివేయబడుతుంది. ఆ విధంగా జరగకూడదని నా విజ్ఞప్తి. మరొక విషయం. చిన్న చిన్న పరిశ్రమలకే కాకుండా కొన్ని కొన్ని ముఖ్యమైన విషయాలలో కూడా చాలా అన్యాయము జరుగుతున్నది. State Aid to Industries Act ప్రకారం పెద్ద పెద్ద భారీపరిశ్రమలకు అప్పు యిచ్చిన తరువాత చిన్న పరిశ్రమలకు కూడా యివ్వాలని చాలా ఆందోళన చేసినతరువాత చిన్న పరిశ్రమలకు అప్పులు యివ్వడానికి నిర్ణయించారు. Act ప్రకారం

500 రూపాయలు వారికి యిస్తామన్నారు. అవసరమైతే subsidies కూడా యిస్తామన్నారు. కాని ఆంధ్ర దేశములో రాయలసీమ శ్రీకాకుళం, విశాఖపట్టణం ప్రాంతంనుండి యీ చేనేత పరిశ్రమమీద ఆధారపడి వుండేవారు. యింకను కమ్మర, కుమ్మర, వడ్రంగి, చాకలి వగైరా కుటుంబాలు అప్పులు యివ్వమని ధరఖాస్తులు అనేకము పంపారుగాని, యింతవరకు ఒక ధరఖాస్తుకూడా పరిశీలించినట్టు కని పించదు. Technicalities కూడ observe చేయకుండా, వీళ్ళకు అప్పులు యిస్తే recover చేయడానికి వీలుండదని యిక్కడ Finance Department చెబుతుంది. కాని వీరందరికి ఒక పెద్ద factory పెట్టించి వృత్తులు కల్పిస్తామని ఒక పెట్టుబడిదారుకు అంటే State Aid to Industries Act క్రింద ఒక కోటి రూపాయలు కేటా యించడమయిందని ప్రభుత్వం చెప్పుతుంది. అందుచేత నేను చెప్పిన విషయాలు పరిశీలించి, సరిగా అమలుపరచడానికి మంత్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేనేత పారిశ్రామికులలో అసంతృప్తి తొలగించటానికి ప్రయత్నించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri A. VENKATARAMA RAJU.— అధ్యక్షా, ఈ సందర్భములో Irrigation డిమాండు మీద వివరంగా చర్చించకుండా బడ్జటు ప్యాస్ కాబడింది కాబట్టి ముఖ్యమైనవి కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచాను. ముఖ్యంగా గోదావరి డెల్టాకు సంబధించిన ఉభయ గోదావరి జిల్లాలలో 11 లక్షల యకరాల భూమిసాగు అవు తున్నది. Department వారు అంగీకరించిన ప్రధానమైన మార్పులు ప్రభుత్వం యిప్పుడు చేసినవి కూడ సద్వినియోగం చేయమని చెబు తున్నాను. వ్యవసాయానికిగాను సప్లయిచేసేనీటి capacity ని మించి ఈరోజున మనవ్యవసాయము పెరిగిపోయింది. అందుచేత head sluice capacity పెంచవలసిన అవసరము వున్నది అని ఇరిగేషను డిపార్టు మెంటు అంగీకరించడం జరిగింది. దీన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం బడ్జటునుంచి రాబోయే బడ్జటునుంచి కొంత వరకు యిచ్చి యీ మార్పు చేస్తారనేది నా మొదటి సలహా.

రెండవది, గోదావరిడెల్టాక్రింద ప్రతి సంవత్సరం రెండవ పంట పండించే విషయములో పెద్ద dispute వస్తూవుంటున్నది. ప్రతి సంవత్సరం 10, 15 దళాలువచ్చి అనేక రకాలుగా కైంకర్యాలు చేస్తున్నారు. 1945వ

సంవత్సరములో యీ localization స్కీము ప్రవేశ పెట్టబడింది. ఆరు సంవత్సరాల experience చూచిన తరువాత యీ డెల్టా క్రింద రెండవ పంటకు నీరు విభజించి ఏఏ పంటకు ఏఏ రకంగా యీ zonal system ఉపయోగపడినదో అనేది తీసుకున్నప్పుడు యీ ఆరు సంవత్సరాల experience వచ్చినప్పటికిని ప్రభుత్వము ఏ పద్ధతి అవలంభించితే బాగుంటుందోననే plan వేయనందువల్ల యీనాడు యీ రెండవ పంటమీద ఆదాయము రాకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం అని నేను చెప్పడము కాదు. అందరు M. L. A. లు కూడా దీన్ని అంగీకరిస్తారు. అందుచేత యీ localization scheme పరిశీలించి వెంటనే చేయవలసి వుంటుందని ప్రభుత్వానికి నేను సూచిస్తున్నాను. గోదావరిజిల్లాలలో indiscipline విపరీతంగా పెరిగి పోయింది. గోదావరి నీటిసరఫరా క్రమంలో జరగకుండా గండ్లుపెట్టుట పరిపాటై పోయింది. అందుచేత remodelling చేయాలి. ఇంతవరకు ఏపని కూడ జరగలేదు. రైతాంగం దీనివల్ల కష్టాలు పడకుండా పంటలు వేసుకోటానికి వీలుగా యీ డెల్టా ప్రాంతము అంతయు remodelling చేయాలి. Dams కట్టడానికి ప్రయత్నించాలి. ఈ dams కట్టి నీరును సద్వినియోగం చేయనందువల్ల indiscipline పూర్తిగా పెరగడానికి అవకాశం ఇచ్చింది. 10, 12 సంవత్సరాలుగా యిది మూలబడుతున్న విషయము. ప్రభుత్వంవారు మామూలుగా యిచ్చే allotment దృష్టిలో వుంచుకొని, యీ విషయములో తగు శ్రద్ధ తీసుకుంటారని ఆర్థికమంత్రిగారికి చెబుతున్నాను. ఈ రెండవ పంటనుగురించి వెంటనే ప్రభుత్వమువారు పరిశీలన చేయించి నీరును సద్వినియోగము చేయటానికి వీలుగా పరిస్థితులు బాగుపరచడానికి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత irrigation works విషయములో ఈ రోజున జరిగేపనిలో ముఖ్యంగా labour societies ద్వారా మట్టిపని చేయిస్తే బాగుంటుంది. ప్రభుత్వంవారి డబ్బు దుబారా చేయటాన్ని అరికట్టవచ్చును. యిందుకుగాను labourers కు సొసైటీలో share ఒకటింటికి ఏ 0-4-0, 0-8-0 లో, యింత అని నిర్ణయించి. P. W. D. వారు చేయించే irrigation works, society ద్వారా యీమట్టి పనులు చేయిస్తే మంచిది. ప్రభుత్వమువారు యీ సూచన పరిశీలించి

తగుచర్య తీసుకొంటారని ఆశిస్తూ, వెంటనే Labour Societies ఏర్పాటుచేసి పనులు సాగించాలని కోరుతున్నాను.

అంతర్వేది G. M. F. Campaign క్రింద యింతవరకు ప్రభుత్వమువారు 160 వేలరూపాయలు ఖర్చుపెట్టారు. ఈ స్కీము ప్రవేశపెట్టి యిప్పటికి ఎనిమిది సంవత్సరాలు అయింది. ఇది ఏరకంగాను ఉపయోగపడడంలేదు. ఈ scheme ఒక Superintending Engineer చేశారు. వారు వెళ్ళిన తరువాత యింకొక యింజనీరువచ్చి, ఆ plan తప్పు అంటున్నారు. ఈ విధంగా ఒక యింజనీరు చేసింది యింకొక యింజనీరు తప్పు అని చెప్పి, ఒకరు ఒకరు ఎంచుకొనడంవల్ల యీ అంతర్వేది స్కీముక్రింద చేయించే కాలవ పనులు సక్రమంగా జరగకుండా యింతవరకు దీనికి ఒకటిన్నర లక్షలరూపాయలు ఖర్చు అయింది కాబట్టి పనులు నిలిచిపోయినవి. దీనికి వెంటనే పూనుకొని ప్రభుత్వంవారు చర్యతీసుకోవాలని చెబుతున్నాను.

శబరి రిజర్వాయరు విషయములో ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాధంగారికి ఒక విషయము తెలియజేస్తున్నాను. ఈ రిజర్వాయరు క్రింద ఏర్పరచబడ్డ society లో వున్న share-holders ను యింకను 3,4 shares అదనంగా తీసుకునే ఏర్పాటు చేయమని శ్రీ రంగారెడ్డిగారు P. W. D. Minister. గా వున్న టైములో, అడగగా, వారు చేయిస్తామన్నారు. అదికూడా మూలబడింది. ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించాలంటున్నాను.

ఆలమూరు level bridge కు గాను proposals కేంద్ర ప్రభుత్వంవారి దృష్టిలో వున్నవి. ఈ విషయంలో నేను కొన్ని సూచనలు చేయదలచాను. ఇప్పుడు ప్రభుత్వంవారు కట్టించబోయే కృష్ణా regulator bridge మాదిరిగా గోదావరి నదిమీద కట్టినట్లైతే, యీ ఆలమూరు బ్రిడ్జితో అవసరముండదు. ఈ regulator bridge గోదావరి ఆనకట్టపై కట్టినట్లైతే ఆలమూరు బ్రిడ్జియొక్క ఉపయోగాన్ని తీరుస్తూ వ్యవసాయానికి ఉపయోగ పడగలదు. యిప్పుడు కేంద్రప్రభుత్వము వారు ఏటికట్టలకు యిస్తూవున్న డబ్బున్నూ, ప్రజలు యిస్తామంటున్న డబ్బున్నూ, చేర్చి శబరి రిజర్వాయరు కట్టినట్లైతే, రామపాదసాగరు మరి పదిసంవత్సరములు ఆలస్యమైనా పరవాలేదు. ప్రభుత్వం యీ విషయములో తగు శ్రద్ధతీసుకొని యీ గోదావరి రెగ్యులేటరు బ్రిడ్జిని

కూడా నిర్మింపచేయాలని కోరుతున్నాను. ఆర్థికమంత్రి విశ్వనాథంగారు యీ విషయంలో తగు శ్రద్ధవహిస్తారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri P. GUNNAYYA:— అధ్యక్షా! ప్రస్తుతం హరిజన సమస్యచాల ముఖ్యమైనది అని అందరకు తెలిసినదే. అందుచేత మీరు శ్రద్ధగా ఆలోచించవలెను. గతములో మన ఆంధ్రదేశంలో పూజ్యులైన ప్రకాశం పంతులుగారు మద్రాసు మంత్రివర్గంలో వుండగా హరిజనులకు ఒక కోటిరూపాయలు ఇచ్చారు. వారు చేసినఏర్పాటుల వల్ల హరిజనులకు విద్యా సౌకర్యములు కలిగి ముందుకువచ్చారు. వచ్చేబడ్జెటులో హరిజనులకు ఇంకో కోటిరూపాయలు కేటాయించవలయును. ప్రతి గ్రామంలోను హరిజనులకుగాను ప్రకాశంపంతులుగారి పేరున పది యిండ్లను కట్టించవలెను. పెంకుటిళ్ళు 500/— రూపాయలకు కట్టించి ఇప్పించవలెను. ప్రతి తాలూకాలోను ప్రకాశంగారిపేరుతో హరిజన పేటలను కట్టించడానికి మన మంత్రులు 140 మంది శాసన సభ్యులు తగిన ప్రయత్నంచేయవలెనని ప్రార్థించుచున్నాను.

తదుపరి కో-ఆపరేటివు సొసైటీలు పెద్దవారికి మాత్రం సహాయం చేస్తున్నవి. కాబట్టి హరిజనులకు ఇంటికి 500/— చొప్పున పెంకుటిళ్ళు కట్టించి 20 సంవత్సరాలలో తీర్చుకొనేటట్లు ఏర్పాటు చెయ్యాలని శ్రీ ప్రకాశంపంతులుగారి మంత్రివర్గానికి చెప్తున్నాను. బంజర్ల విషయమై చెప్పాలి. సుమారు 30 లక్షల ఎకరాలు ఉన్నవి కాబట్టి ఒక్కొక్క హరిజనుడుకి 5 ఎకరాలైన ఇప్పించాలని ప్రార్థించుచున్నాను.

తదుపరి అస్పృశ్యతా నివారణగురించి శ్రీ ప్రకాశం మంత్రివర్గం వారు కొన్నిచట్టాలు చేసినారు కాని అవి అమలులో పెట్టడములేదు. ప్రతినెల 30 వ తేదీన హరిజనదినోత్సవము జరుపుటకుగాను ఎస్టేటుఆఫీసర్లు తాహశీల్దార్లు గ్రామమునసబు, కరణములకు ఉత్తర్వులు ఇప్పించాలని ప్రార్థించుచున్నాను. డిన్నర్లు టీపార్టీలు కూడ ఏర్పాటు చేయించాలి అని ప్రార్థించుచున్నాను.

గ్రామములలో కుష్టు మొదలగు జబ్బులు ఎక్కువగా ప్రబలు చున్నవి గాన పంచాయితి గ్రామములలో తెలుగు వైద్యులనుగాని సీనియర్ కాంపౌండర్సునుగాని ఏర్పాటు చేయించి హరిజనులకు తదితర ప్రజలకు వైద్య సౌకర్యములు కలుగ చేయ వలయును.

గ్రామ రైతుల ఎడ్లు, బండి loans గురించి ప్రభుత్వము వారు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయుచున్నారు. Loans గురించి ఇంతవరకు కొంతమంది చెప్పేఉన్నారు. ప్రభుత్వంవారు కొన్ని కోట్ల రూపాయిలు ఎద్దు బండి కొనుక్కునేందుకున్ను ఇప్పించాలి. 500/- రూపాయిలు అప్పు అంటే 200/- ఖర్చు అగుచున్నది. గవర్న మెంటుడబ్బు ఆవిధముగా దుర్వినియోగము అగుచున్నది. కాబట్టి తాలూకాలో ఒక కమిటీద్వారా యీ అప్పులను యిప్పించే ఏర్పాటు చేయగోరు చున్నాను.

నా స్వంత విషయం మొన్న 29 వ తేదీన పెంటన్నాయడుగారు K. L. P. నుండి కాంగ్రెసులోనికి రావడం గురించి మాట్లాడినారు. ఇది పొరపాటు. ఆయన భూమితగాయిదా గురించి కురుపాం రాజా గారితో మాట్లాడినారు. ఏపార్టీలతోను సంబంధం లేదు నేను ఉపకారం చేస్తానని కురుపాం రాజాగారు అన్నారు. ఇద్దరికి కలిసి కురుపాం రాజా గారు భోజనము ఏర్పాటు చేనారు. అయితే ఆ భోజనంలో విషం పెట్టేరన్నారు. పెడితే ఇద్దరికి విషంపెట్టి ఉండాలి. ఈ విషయం శాసన సభలో చెప్పడం పొరపాటు. పెంటన్న నాయుడుగారి పనిమాత్రం జరగ లేదని చెప్తతూ విరమించుచున్నాను.

మార్కెటింగు సొసైటీలద్వారా గ్రామాలలో యిండ్లు కట్టు కొనుటకు పది సంవత్సరములు వాయిదాలపైని అప్పులు మంజూరు చేయించగలందులకు కోరుచున్నాను.

Sri P. V. PUNDARIKAKSHACHARYULU :— అధ్యక్షా. ఈ అప్రోప్రియేషను బిల్లును వ్యతిరేకిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచు కొన్నాను. బడ్జటు చర్చ సందర్భంలోకూడా చెప్పే ఉన్నాను. మా విశాఖ, శ్రీకాకుళం జిల్లాలమీద అభిమానం చూపుతూ కాపిటలు, హైకోర్టు ఇస్తామన్న సభ్యులు చాలామంది ఉన్నారు. కాని కార్యరూపములో ఒకటీ కనబడలేదు. విశాఖపట్నం ఆసుపత్రి improvement గురించి తప్ప మరేమిలేదు బడ్జటులో. వచ్చే

బడ్జెటులో నైనా చిన్న చిన్న స్కీములను గురించి విచారించమని మా విశ్వనాథంగారిని కోరుచున్నాను.

మరొక సంతోష కరమైన విషయం. ప్రకాశం పంతులుగారు మా జిల్లా వెళ్ళి వంశధార, నాగావళి స్కీముల గురించి చర్చలు జరిపేరు. నాగావళికి సముద్రానికి 10 మైళ్ళు మాత్రమే మార్గంలో వున్న నారాయణ పురం వద్ద ఆనకట్ట కట్టవలెను అని భక్తవత్సలంగారు ఎస్టేట్ల abolition తరువాత వచ్చినప్పుడు కాదు. నందివాడ సముద్రానికి 28 మైళ్ళలో వుంది అక్కడ ఆనకట్ట కడితే మంచిదని చెప్పుచున్నాము. ఆలాగే నందివాడ స్కీము పరిశీలన జరిగినది. బొబ్బిలి సిరిపురం ఎస్టేట్లలో కాలువలు సరిగా లేవు. ఆ కాలువలకు ఆధారభూతంగా వుండుటకు, సుమారు 30 వేల యకరాలు సాగులోనికి వచ్చే నందివాడ ప్రాజెక్టు అమలు పరచాలని కోరుచున్నాను. దీని detailed investigation పూర్తికూడా అయినది.

ప్రెస్సువారు నందివాడ అంటే నందికొండ అని వ్రాసుకోవద్దని మనవి చేస్తున్నాను. నందివాడ స్కీము నారాయణపురం ప్రోజెక్టుస్కీము కంటె more economical and more advantageous అని నిపుణులు కూడ చెప్పుచున్నారు. Wet land 8 00 వేల ఎకరాలు పాత Channel క్రింద సాగు కావచ్చును. టాంకు క్రింద wet మరి 8 వేల ఎకరాలు సాగుకు వస్తాయి. అంతేకాదు 10,15 వేల ఎకరాల మెట్టభూమి పల్లపుసాగుకు రావచ్చును. నందివాడ స్కీము వచ్చే బడ్జెటులో విశ్వనాథంగారు ఏర్పాటు చేస్తారని ఆసించుచున్నాను.

క్రిందటి సంవత్సరం బడ్జెటులో వోపెను గ్రాంటుగా ఇచ్చారు. నాగావళికి సంకిలివద్ద బ్రిడ్జికట్టడానికి అది ఆపడానికి ఆర్డర్లు పంపించినాము. కాని తిరిగి ఆ ఆర్డర్లు రద్దుచేసి బ్రిడ్జికట్టడానికే యేర్పాటు చేశారు. 27 వ తేదీన బ్రిడ్జికి శ్రీ సంజీవరెడ్డిగారు శంకుస్థాపన కూడా చేస్తారట. దీనికి P. W. D. శాఖవారిని అభినందించుచున్నాను. వచ్చే బడ్జెటులో మంత్రిగారు తగినంత పైకం allot చేయిస్తారని ఆశించుచున్నాను.

Sri K. VARADACHARI:— అధ్యక్షా! నేను విపులంగా మాట్లాడే యోచన లేదు. అలవాటుకూడా లేదు. మా జిల్లాలో ఏ ప్రాజెక్టూ లేదు. ఆంధ్రదేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా మా జిల్లాకు ఉపయోగపడదు. ఇక irrigation కు సంబం

ధించిన విషయము చాలా ప్రమాదం అయిపోతూ యున్నది. ఈ ఆంధ్ర రాష్ట్ర విభజనతో దీనిని మనం త్వరలో పరిష్కరించ డానికి వీలుకలుగుతుందని నా అభిప్రాయము. చిత్తూరు జిల్లాకు ఆంధ్ర రాష్ట్రంలో ఏ ప్రాజెక్టుకట్టినా అంత ఉపయోగపడే మార్గం ఏమీలేదు. ఇంజనీర్లను అడిగితే అక్కడ ప్రాజెక్టుకే అవకాశం లేదన్నారు. కాని అక్కడ ఒక డామ్ ఉన్నది. అది ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉండిన ఒక మంత్రి జనన స్థానమయిన తిరువళ్ళూరు (తిరుత్తణి). ఆ గ్రామమునకు నీటి వసతి కల్గించేందుకుగాను చిత్తూరు జిల్లాలో ప్రవహించే అరణియార్ నదికి డామ్ కట్టి ఆ మూలకంగా తిరువళ్ళూర్ తాలూకాలో కొన్ని గ్రామాలకు నీటి సరఫరా scheme sanction చేసుకున్నారు. ఈ స్కీమువల్ల మా ప్రాంతములలో కొన్ని భూములకు, కొన్ని గ్రామాలకు నీటి వసతి లేకుండా పోయింది. ఆ dam ఎత్తు తగ్గించినట్లైతే మా ప్రాంతములలో 30,40 గ్రామాలకు నీటి వసతికల్గి భూములు నిండా సారవంతమగును. ఆ dam యొక్క ఎత్తు తగ్గించినట్లైతే చాలా గ్రామములకు నీటివసతి కల్గుతుంది. ఈ విషయంలో ఇంజనీర్లనుకూడా సంప్రతించనక్కర లేకుండానే ఆ డామ్ ఎత్తు తగ్గించి వేయవచ్చు. దీనివల్ల చాలాభూమి నిండా సారవంతమై చాలా గ్రామాలకు నీటి వసతి కల్గుతుంది. అందుచేత ప్రభుత్వం ఆ పనిని వెంటనే ఆరంభించ వలయును. ఈ విషయమై అప్పుడు మన P. W. D, శాఖమంత్రిగా ఉన్న మా కోటిరెడ్డిగారికి ఒక కాగితం వ్రాసి యిచ్చాను. ఈ మధ్య portfolios మారాయి. ఆ కాగితం సంగతి ఏమయిందో తెలీదు. ఆ Dam ఎత్తు తగ్గిస్తే దానిపై పారే నీటిని చీలికాలువలద్వారా పారించినట్లైతే, వాటిలోని నీరు మాప్రాంతానికి ఉపయోగ పడుతుంది. ఈ కాలువలకు 1 లక్షరూపాయలు ఖర్చుఅవుతుంది. Dam height ను తగ్గించడం విషయంలో మద్రాస్ గవర్నమెంట్‌తో అవసరంగా correspondence జరిపి, సాధ్యమైనంత త్వరలో ఆనకట్ట ఎత్తును తగ్గించి నీటివసతి లేని గ్రామాలకు, భూములకు నీటివసతి కలుగజేయు వలయును. మొత్తం కాలువలకు Dam ఎత్తు తగ్గించడానికి 1 లక్ష రూపాయలు శెలవుచేస్తే చాలు. ఆనకట్ట ఎత్తుతగ్గిస్తే నీరు దానిపైనుంచి పార్లిపోతే పోనివ్వండి. వాటిని వాళ్ళు ఉపయోగించు కొంటారు. Dam ఎత్తుగా ఉండడంవల్ల అక్కడ కొన్ని గ్రామాలకు నీటివసతి లేక పోవడమేగాక అక్కడ కొన్ని సారవంతమైన భూములు మునిగి పోవడం జరుగుతోంది, అందువల్ల అక్కడ వారిని బాధలనుండి తొల

గించుటకు శీఘ్రంగా ఈ విషయంలో చర్యలు తీసుకోవలసిందని, P. W. D. శాఖ మంత్రిగారిని కోరుచున్నాను. ఆ dam height ను తగ్గించడానికి మద్రాస్ గవర్నమెంటుతో correspondence చేయ వలయునని కోరుతున్నాను. కాలవలకుగాను 1 లక్షరూపాయలు ఖర్చు పెట్టి కాలువలు త్రవ్వించి నట్లయితే గ్రామాలకు నీటివసతి కలిగి భూములు నిండా సారవంత మవుతాయి. ప్రభుత్వం ఈ విషయంలో త్వరలో చర్యలు తీసుకొనవలసినదని కోరుతున్నాను.

Sri S. NARAYANAPPA:— అధ్యక్షా! ఆంధ్ర రాష్ట్రంలో ఇక్కడ 6 మాసముల బడ్జెట్ పైన వివిధ Demand ల పైన సభ్యులు చాలా దీర్ఘంగా విమర్శించినారు చర్చించి నారు. ఇప్పుడు Appropriation Bill మాత్రము సభ ఎదుట వున్నది. దీనిపైన సమగ్రంగా సమాలోచన, చర్చ జరుపుకొని, రాబోయే బడ్జెట్లో ఆంధ్ర ప్రభుత్వం చేయవలసిన పనులు గురించి కొన్ని సూచనలు చేయవచ్చును. ప్రభుత్వమునకు రెండు విధానా లున్నవి (1) ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టకుండానే పరిష్కారము చేయు పనులు కొన్ని వున్నాయి. డబ్బు ఖర్చుపెట్టి ప్రభుత్వం చేయవలసిన కార్యములు మరికొన్ని వున్నాయి. డబ్బు ఖర్చుచేయకనే కొన్ని ముఖ్య సమస్యలను పరిష్కరించి, యిప్పుడు రాష్ట్రంలో ప్రజలలో వున్న అతి వివిధ క్లిష్టసమస్యపైకి కొంత సంతుష్టి కలుగజేయవచ్చునని ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సంబంధించినంతవరకు, సమానమైన తూనికలు, కొలతలు లేవు. ఒక ప్రాంతానవున్న కొలతలు, తూనికలు మరియొక ప్రాంతాన లేక, ప్రజలు చాలా యిబ్బందికి గురియగుచున్నారు. రాష్ట్రమంతటా తూనికలుగాని, కొలతలుగాని ఒకేవిధంగా వుంటే రైతులకు గాని వర్తకులకు గాని, సామాన్య ప్రజలకుగాని, దేశంలో ఎవరికైనా న్యాయం జరుగుతుంది. ఒక్కొక్క చోట ఒక్కొక్క తూకం, ఒక్కొక్క కొలత ఈ విధమైన పద్ధతి ఉంటే పట్టపగలే దోపిడీ విధానము జరుగు తుందని నా అభిప్రాయము. ఇప్పుడీ పద్ధతిని ప్రభుత్వం ఏ విధమైన ఖర్చు చేయక, కేవలం ఒక administrative executive orderతో రద్దుచేసి రాష్ట్రమంతా ఒక పద్ధతిలో తూకములు, కొలతలు వుండునట్లు చేయవచ్చును. ప్రభుత్వం ఏమీ డబ్బు ఖర్చుచేయ పనిలేదు మన

రాష్ట్రంలో వున్న క్షామ ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలంటే మాత్రం చాలా డబ్బు ఖర్చుచేయవలసి వస్తుంది. కాని పై సమస్యను పరిష్కరించడానికే మాత్రం ద్రవ్యం వ్యయం కాదు. అందువల్ల ఈ విషయమై మంత్రివర్గం సమగ్రంగా యోచన చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఒక్కొక్కచోట ఒక్కొక్క పద్ధతిలో తూనికలు, కొలతలు వుండడంవల్ల అమాయకపు రైతులు, కూలీలు చాలా నష్టములకు గురిఅవుతున్నారు. కష్టపడి పంటలు పండించు వ్యవసాయదారులకు ఈ విధంగా తూనికలు, కొలతలు అసమాన పరిస్థితులలో వుండడంవల్ల వారికి చాలా నష్టము కలుగుతుంది. కష్టించి పండించిన పంటలను వేరు ప్రాంతములనుండి వర్తకులు వచ్చి వారివద్దనుండి ఆ పంటలను వేర్వేరు కొలతల ప్రకారంగా వారిని విక్రయించుకుపోతారు. ఈ విధంగా విక్రయించడంవల్ల వ్యవసాయదారులకు చాల నష్టం వస్తుంది. పట్టపగలే దోపిడీ జరుగుచున్నదనుటకు సందేహములేదు. రాష్ట్రములో ఈ విధానమునకు స్వస్తిచెప్పి మొత్తంమీద అన్ని పట్టణాలలోను, అన్ని పల్లెపట్టులలోను ఒకే విధమైన పద్ధతిని ఏర్పాటుచేసినట్లైతే వ్యవసాయదారులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, వర్తకులకు చాలా ఉపయోగకరముగా నుండగలదు.

అందుచేత దీనిని పరిష్కరించుటకు ప్రభుత్వం సత్వరచర్య జరపించి, శాసనము చేయవలయును. ఈ విధానం వ్యవసాయదారుల, వ్యవసాయకూలీల, కార్మికుల ఆర్థికపరిస్థితిని చక్కబరచి వారిజీవన ప్రభృతి పెరుగుటకు ఎంతో తోడ్పడునని సలహాయిచ్చుచున్నాను. తరువాత బంజరు భూముల సమస్య రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించవలసిన, ముఖ్య సమస్యలలో నొకటి. మన రాష్ట్రము అవతరించిన తరువాత మన ప్రభుత్వమును ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ యిబ్బందులకు గురియైనది. యిబ్బంది పెట్టిన ప్రతిపక్షములు ప్రభుత్వం త్వరలో బంజరు భూముల సమస్య పరిష్కరించడం అత్యావశ్యకము. ఈ సమస్యకు సంబంధించిన వివిధపద్ధతులద్వారా రాష్ట్ర ప్రభుత్వం దీనిని పరిష్కరించ వలయును. ఈ బంజరు భూములను పెద్దపెద్ద పట్టాదారులు కొందరు ఆక్రమించుకొని సాగుచేసుకొనుచున్నారు. చాలా సంవత్సరములుగా పేదరైతాంగం సాగుచేసుకొనుచున్న బంజరు భూములకు పట్టాలు యివ్వలేదు. రాజకీయ బాధితులను, దురాక్రమణ చేసినవారితో పోల్చడం సమంజసముకాదు.

ఇదివరలో సాగుచేసుకొనుచున్న భూములకు సేదర్లై తాంగమునకు పట్టాలను యివ్వవలయును. ఈ సమస్యను పరిష్కరించుటకు కూడా ప్రభుత్వం డబ్బును ఖర్చుచేయ నవసరంలేదు. ఒక్క executive order తో యీ సమస్యను పరిష్కరించ వచ్చును. ఇక కౌలుదారుల సమస్యను, బంజరు భూముల సమస్యతోపాటు సమగ్రంగా ప్రభుత్వం విచారణ జరిపించి యోచించి సక్రమమైన పద్ధతిద్వారా పరిష్కరించి నట్లైతే ఈ ప్రభుత్వమునకు ప్రజామోదం ప్రజాసహకారం లభించి సుస్థిరంగా ఉండి, ప్రజాహర్షమును పొందగలదని మనవిచేస్తున్నాను. ఇక వెనుకబడిన జాతులకు విద్యా సౌకర్యములు వున్నత స్థాయిలో జరపించవలసిన అవసరమున్నది. ప్రస్తుతపు సహాయము చాలతక్కువ. మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో 10 లక్షల రూపాయలను కేటాయించారు ఆంధ్ర ప్రభుత్వం వెనుకబడిన వివిధమైన జాతులకు విద్యా సౌకర్యములకు వాటి అభివృద్ధికిగాను వచ్చేబడ్జెట్ లో ఎక్కువమొత్తమును కేటాయించ వలయునని కోరుచున్నాను. వెనుకబడిన జాతుల విద్య విజ్ఞానములతో అభివృద్ధి పొందుటఅవసరము. వారికి తగుఆర్థిక పరిస్థితులు, సౌకర్యములు కల్గించుటకు, బంజరు భూములను పంచవలయును. వారికి ఉద్యోగములుకూడ యివ్వవలసివున్నది. వారి జనసంఖ్య ప్రాధాన్యాన్నిబట్టి ప్రభుత్వం గుర్తించి, యివ్వడం లేదు. ఇది ప్రమాదకరమని మనవి చేయుచున్నాను. వీరివిషయములో ప్రభుత్వం అలక్ష్యము చేయక, తగినంత సంతృప్తి విధానమును అమలుజరిపి వీరి సానుభూతి సంపాదించుటకు గడంగవలయునని తెలుపుచున్నాను.

తరువాత వెనుక బడిన జాతులకు, అనగా, కుమ్మరి, రజక, మంగలి, వీరికి మాత్రము విద్యాలయాలలో school fees లేకుండా III Form వరకు exemption ఇచ్చారు. కాని చేనేతవారికి ఈలాంటి concession ఇవ్వలేదు. నేడు, ఈ చేనేత పారిశ్రామికులస్థితి ఏవిధంగా ఉన్నదో ఇటు రాష్ట్రప్రభుత్వముగాని, అటు కేంద్రప్రభుత్వముగాని గుర్తించింది, ఈ విషయమై వివిధ ప్రజాసంస్థలు ఆందోళన చేస్తున్నవి. అటువంటి దుస్థితిలో ఉన్న వీరికి కూడ III Form వరకు గాని లేక S. S. L. C. వరకు గాని విద్యాశాలలో జీతాలు లేకుండా చేసినట్లైతే, ఈ చేనేత పారిశ్రామికులను కూడ విద్యావంతులను చేసినవారవుతారు. కనుక రాబోయే బడ్జెట్ లోనైనా ఈ విషయాలను యోచించి, వీరికి విద్యాసౌకర్యాలు కలుగచేయవలెనని మనవి చేస్తున్నాను.

తరువాత స్త్రీలకు పాఠశాలలోను, కళాశాలలోను, డబ్బు ఇవ్వవలసిన అవసరం లేకుండా విద్యా సౌకర్యములను వారికి కలుగజేస్తే బాగుంటుందనే విషయాన్ని ప్రభుత్వము ఆలోచిస్తున్నదని ఆర్థికమంత్రి గారు గౌ॥ శ్రీ. తెన్నేటి విశ్వనాధంగారు తమ ఉపన్యాసములో సెలవిచ్చారు. ఆ విధంగా రాష్ట్రప్రభుత్వము దీనిని అమలు పరచినట్లైతే, రాష్ట్రములో ఉన్నటువంటి 50% మహిళలు ఎంతో సంతోషించి విద్య నేర్చుకొనుటే కాకుండా అన్నివిధాలా ప్రభుత్వానికి కూడ వారి సహాయము సహకారములు లభించగలవని నమ్ముతున్నాను. కనుక ప్రభుత్వము వెంటనే ఆవిధముగా చేసి స్త్రీలోకమును ఉద్ధరించెదరని ఆశిస్తున్నాను.

తరువాత, గ్రామాలను గురించి కొంత మనవిచేయవలసియున్నది. గ్రామాలలో కొన్ని పంచాయితీలు గల గ్రామాలుంటాయి, కొన్ని పంచాయితీలు లేని గ్రామాలుంటాయి. ముఖ్యంగా గ్రామాలలో ఎరువులు వేసుకోవడానికి ప్రత్యేకంగా భూమిలేకుండా చిక్కులు కలుగుచున్నవి. మరియు గ్రామాలలో వైద్యశాలలు లేక, ప్రజలు చాలా కష్టపడుచున్నారు. సాధారణంగా ఒక గ్రామంలో ఒక వైద్యశాలను ఏర్పాటుచేయవలసివస్తే, దానికి కావలసిన భూమిని acquire చేయడానికే ఆరు లేక ఏడు ఏళ్ళుపడుతుంది. ఇట్లనే యిండ్ల స్థలములకు యిబ్బందులు కలుగుచున్నవి. ఈ చిక్కులన్నీ గ్రామాలకు నిర్దుష్టమైన, సరియైన పద్ధతులు లేనందువలననే కలుగుచున్నవి. కనుక గ్రామాలను నిజముగ అభివృద్ధి పరచవలెనంటే పంచాయితీలు ఉన్న గ్రామాలలో, సమగ్రంగా కొంతభూమి రైతాంగం ఎరువులు వేసికొనుటకని, కొంత భూమి వైద్యశాలకని, మరికొంత భూమి పాఠశాలకని, ఇండ్లు కట్టడాలకు మరికొంతస్థలం ఈవిధంగా పంచాయితీలు కేటాయించునట్లు, ఒక సమగ్రమైన చట్టాన్ని చేసి, ప్రభుత్వము అమలు జరుపవలయునని కోరుతున్నాను. పంచాయితీలు నిర్మాణము కానటువంటి గ్రామాలలో, ప్రభుత్వమే దీనికి పూనుకొని, పై సౌకర్యములు చేయవలసి యుంటుంది. ఈప్రకారం చేసినట్లైతే, ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామాలు కూడ చాలా అభివృద్ధి చెందుతాయి. లేకపోతే, ఇప్పుడు జరుగుచున్నది, ఒక స్థలమును వైద్యశాలకు కాని, స్కూలు భవనమునకుగాని, లేక గ్రామాభివృద్ధికి అవసరమునకు acquire చేయవలసివస్తే, 6 ఏళ్ళు 8 ఏళ్ళు, 10 ఏళ్ళు పడుతూ యున్నది. తరువాత, బిల్డింగు కట్టడానికి

డబ్బు వసూలుచేసి అదంతా అయ్యేపాటికి మరికొన్ని సంవత్సరాలు పడుతుంది. ఆ తరువాత డాక్టరును నియమించి మందులు, మొదలగునవి సప్లైచేయడానికి మరికొంతకాలము పడుతుంది. ఈ విధముగా అంతా పూర్తి అయ్యేటప్పటికి ఒక పాతిక సంవత్సరాలు పడుతుంది. కాబట్టి ప్రతిగ్రామములోను, వైద్యశాలకని, పాఠశాలకని, ఎరువులు వేసుకోడానికని సమగ్రంగా కొంత కొంత భూమిని కేటాయించేటట్లు ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక ఒకటి చేయవలసిందని కోరుతున్నాను. ఇప్పుడు ముఖ్యంగా గ్రామాలలో రైతాంగం ఎరువులు వేయడంవిషయంలోచాలా తగాదాలు తంటాలు పడుతున్నారు. చిన్నరైతులు పేదరైతులు మిక్కిలి ఇబ్బంది పడుచున్నారు. కేసులు పెట్టుకొని కోర్టులకు వెళ్ళవలసి వచ్చుచున్నది. కనుక రైతాంగము ఇటువంటి అనవసరమైన తగాదాల్లో తగుల్కొనడం జరుగకుండా వీటికి ప్రత్యేకంగా గ్రామాలలో కొంత భూమిని కేటాయించుట ద్వారా యీ సమస్య పరిష్కరించవచ్చును.

తరువాత irrigation విషయములో ప్రత్యేకముగ రాయలసీమకు తుంగభద్ర ప్రాజెక్టు వుపయోగపడునని తలంచి దాదాపు 20 కోట్లు ఖర్చుపెట్టినప్పటికినీ, మన ఆంధ్రరాష్ట్రములో కొద్ది భూభాగము మాత్రమే ఈ ప్రాజెక్టు నీరువల్ల సాగు అయ్యేటటువంటి పరిస్థితి ఉన్నది. అయితే తుంగభద్ర ఎగువకాల్వ త్రవ్వినట్లైతే, రాయలసీమలో ఎక్కువ ప్రాంతానికి చాలా ఉపయోగ పడుతుంది. త్రాగుడునీటికి బాధపడు ప్రజల యిబ్బందులు తీరును. కనుక ఈ ఎగువ కాల్వను పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు Planning Commission వారికి యీ ప్రభుత్వము వారు సిఫార్సు చేయవలెనని మనవి చేస్తున్నాను. ఈ 6 మాసముల బడ్జెటులో అందుకుగాను ఏలాటి సూచనలుగాని డబ్బు కేటాయించడం కన్పడలేదు. ఇది విచారకరమైన విషయము. కాబట్టి వచ్చేబడ్జెట్టులోనైనా, తుంగభద్ర ఎగువ కాల్వను ప్రభుత్వం మరుపులేక పరిశోధనలు విషయం పనిపూర్తి చేయించి సకాలములో ప్లానింగు కమీషనువారికిపంపి కేంద్రప్రభుత్వపు ఆమోదంతీసికొని పనిని ప్రారంభించవలెనని మనవి చేస్తున్నాను. తరువాత భైరవానితిప్ప ప్రాజెక్టు విషయం చెప్పక తప్పదు. మూడు సంవత్సరములనుంచి ప్రతిసంవత్సరం బడ్జెటులో కొంత డబ్బు కేటాయిస్తున్నప్పటికిని ఆ డబ్బు అందుకొరకు ఖర్చు పెట్టడం లేదు. దాన్ని నిర్లక్ష్యం చేయడం

జరుగుతుంది. ఈ ప్రాజెక్టుకు ఎప్పుడో శంకుస్థాపన జరిగినది. పనిని యింత వరకు ప్రారంభించలేదు. వచ్చే బడ్జెట్‌లో ఈ భైరవాని తిప్ప ప్రాజెక్టును శీఘ్రకాలములో కట్టించుటకు కలిగిన అభ్యంతరాలు తొలగించి ప్రారంభము చేయుటకు కావలసిన ద్రవ్యమును కేటాయించవలెనని మనవి చేయుచున్నాను. ఈ ప్రాజెక్టు రా.వ. దుర్గం, కళ్యాణదుర్గం రెండు తాలూకాలకు ఉపయోగము. ఆ ప్రాంతాల రైతుల అందోళన, ఆక్రందనాలు ఆవేదన కలిగించక తప్పదు. ప్రభుత్వం శీఘ్రకాలంలో పనిని ప్రారంభించి ప్రజలను తృప్తి పెట్టవలయునని కోరుచున్నాను. తరువాత విద్యుచ్ఛక్తి సరఫరాను గురించి ఒకమాట మాత్రము చెప్పదలచుకొన్నాను. ప్రాజెక్టులవల్ల నీటి సదుపాయములు లేని పల్లెప్రాంతాలకు ముఖ్యముగ ఉరవకొండ, కళ్యాణదుర్గం, అనంతపురం తాలూకా కూడేరు ఫర్కాలవంటి ప్రదేశములకు ఈ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించితే అక్కడ ఉన్నటువంటి బావుల ఆసరాతో ఎక్కువ భూభాగాన్ని సాగులోనికి ఉపయోగించుకో వచ్చును. ఇది రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కనుక ఆ విధంగా చేయుటకు ప్రభుత్వము వెంటనే ప్రయత్నించవలెనని మనవి చేయుచున్నాను.

Sri KAVALI NARAYANA.— అధ్యక్షా, ప్రస్తుతము, ఈ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వము వచ్చిన తరువాత, ఇక్కడైన హరిజనులకు మేలు కలుగుతుందని చెప్పి హరిజనులు ఎంతో నమ్మకంతో ఉంటున్నారు. భూముల విషయములో వారికి చాలా అన్యాయాలు జరుగుచున్నవి. ఉమ్మరవల్లి అనే గ్రామములో 50 ఎకరాల బంజరు భూమి ఉన్నది. దానిని 50 పేదకుటుంబాలవారు సాగుచేసుకొంటూయుండగా, అక్కడ ఒక 50 ఎకరాలుగల పెద్దరైతు వారిని ఆ భూములనుండి తొలగించడానికి చూస్తున్నాడు. ఆ భూములు కాళీచేయవలసిందని చెప్పారు. ఇది ప్రభుత్వానికి కూడ తెలుసుననుకొంటాను. ఈ విధంగా హరిజనుల స్వాధీనములో ఉన్నటువంటి భూములను, వారు సాగుచేస్తూ ఉన్నటువంటి వాటిని, పెద్దభూస్వాములు ఏదో ఒక విధముగా స్థానిక ఉద్యోగులను కలుపుకొని ఆ భూములకు పట్టాలు పుట్టించుకొని, హరిజనులను ఆ భూములనుండి తొలగించడానికి రకరకాలు ప్రయత్నము చేస్తున్నారు. దాని ఫలితముగా, ఈ హరిజనులు పోలీసుల రివిన్యూ ఉద్యోగస్థులు పెడుతున్నటువంటి బాధలకు గురి అవుతున్నారు. కనుక ప్రభుత్వము వారు హరిజనులకు కలుగుచున్న ఈ అన్యాయాలను గుర్తించి, వాటిని

తొలగించి, వారికి తగు సహాయం చేయడానికి వెంటనే చర్యలు తీసుకో వలసిందని ప్రార్థిస్తున్నాను.

తరువాత నరసింహపేటలో లంక భూములున్నాయి. వాటిని 30 పేద కుటుంబాలు భాగించుకొని సాగుచేసుకొంటున్నవి. వారివద్ద 6 సంవత్సరాలనుండి శిస్తుకూడ వసూలు చేస్తున్నారు. కాని వారిని ఈనాడు ఆ భూములనుంచి తొలగించడం జరుగుచున్నది. ఈ విషయములో కలెక్టరు ఆర్డర్లు కూడ జారీచేశారు. అదే రకంగా, మా తాలూకాలో ఉన్నటువంటి బంజరు భూముల విషయంలోను తరువాత బొబ్బిలి, విజయనగరం ఎస్టేట్లలోను ఉన్నటువంటి బంజరు భూముల విషయములోను పేదరైతులను తొలగించడం జరుగుచున్నది. తట్టాడ అనే గ్రామములో కొన్ని జమీందారీ భూములున్నవి. వాటిని హరిజనులు ఎన్నో సంవత్సరాలనుంచి సాగుచేసుకొంటున్నారు. అవి ఈనాడు అగ్రహారాలని చెప్పి వాటిని ఇవ్వటానికి లేదని ఆ భూములను ఎన్నో సంవత్సరములనుండి సాగుచేసుకొన్నటువంటి హరిజనులను, చాకలి, మంగలి మొదలగు పేదవారినందరిని తొలిగించడం జరుగుచున్నది. ఈవిధంగా అనేకసంవత్సరములనుండి ఈ పేదవారి స్వాధీనములో ఉన్నటువంటి భూములను పలుకుబడిగల పెద్దవారు స్వాధీనము చేసుకొంటున్నారు. ప్రభుత్వమువారు ఇటువంటి అన్యాయాలు జరుగకుండా పేదరైతులకు, హరిజనులకు ఆభూములు తిరిగిఇప్పించి వారిని కాపాడవలెనని ప్రార్థిస్తున్నాను. తరువాత ఈ పేదరైతులు 3 సంవత్సరములు శిస్తు చెల్లించ నవసరంలేకుండా చేయవలెనని మనవిచేస్తున్నాను. మంతెన గ్రామంలో 18 ఎకరాల భూమిని 20 కుటుంబాలు 1947 లో కొన్నారు. ఆ భూమికి, ఆ గ్రామమునసబు వారివద్దనుండి 2½ రూపాయలు, 5 రూపాయలు ఆ ప్రకారం శిస్తువసూలు చేశారు. తరువాత రివిన్యూ ఉద్యోగస్తులు కూడ వీరివద్దనుంచి ఎక్కువ శిస్తువసూలు చేశారు. వారికి ఆ విధంగా చాలా అన్యాయం జరుగు చున్నది. కనుక ప్రభుత్వంవారు ఈ లాంటి అన్యాయాలు ఏవి జరుగకుండా, పేదరైతులకు భూములిప్పించి వారికి తగిన సహాయము చేసి ఇది ప్రజాప్రభుత్వము అనుకొనేందుకు అవకాశము కలుగజేస్తారని ప్రార్థిస్తూ ఇంతటితో విరమించుకొంటున్నాను.

Sri P. GOPALAKRISHNA REDDI: అధ్యక్షా! ఈ చర్చ సందర్భంలో జమీందారీలలో వుండే ప్రాంతాలు కొన్ని ప్రభుత్వంవారి

దృష్టికి తీసుకు రాదలిచాను. ముఖ్యంగా వెంకటగిరి జమీందారీలోవుండే అడవులు సందర్భంలో చాలా ఇబ్బందులు వున్నాయి. జమీందారీ రద్దు చట్టంలో కూడా జమీందారీలలో వుండే రైతులు అనాది ఆచారంగా అనుభవిస్తున్న హక్కులు forest settlement పూర్తి అయ్యేవరకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని సూచిస్తూ sub clause కూడా చేర్చారు. ఇది సక్రమంగా అమలు జరగని కారణంచేత జమీందారీ ఇలాకాలో ఏర్పడిన ఆందోళన ఫలితంగా మద్రాసు ప్రభుత్వంవారు 11-12-51 న ఒక ఉత్తరువుకూడాచేశారు. జమీందారీ ప్రాంతాల్లో అనాదినుంచి ఆచారంగావచ్చే హక్కులు స్వేచ్ఛగా అనుభవించుటకువీలులేకుండా ఉన్నదని ఈ ఉత్తరువులు సక్రమంగా అమలు జరుపబడ్డం లేదని ప్రభుత్వంవారి దృష్టికి అనేకసార్లు తెలియచేసాము. ఈ మధ్యనే ఆటవీశాఖా మంత్రిగారు forest settlement పూర్తి అయ్యేవరకు మామూలుపద్ధతిగానే జరగాలి అని ఉత్తరువులు ఇస్తామని హామీఇచ్చారు. అందుకు నాఅభినందనలు తెలుపుతున్నాను. పశువుల మేతగురించి వెంకటగిరి జమీందారీ ఏరియాలో కొన్ని established rights వున్నాయి. High court లో కూడా అటువంటి established rights వున్నవని స్థిరపరుపబడినవి. కాని ఇప్పుడు forest department వారు reserved forest లో అనుసరింప బడే విధానం జమీందారీల్లో వుండే అడవుల్లో అమలు జరుపుతుండే కారణం చేత అది సక్రమం కాదని settlement పూర్తి అయేవరకు జమీందారీల్లోని అడవి ప్రాంతాలు కూడా unreserved గానే ఎంచవలసిందని, reserved forest లో మాదిరి పశువుల మేతను పుల్లరి చెల్లించే విధానం అమలు జరపడం న్యాయంకాదని, ప్రతి గ్రామంలో ఇది వరలో చెల్లిస్తుండే మామూలు మొత్తాన్ని మాత్రమే చెల్లించే ఏర్పాటు settlement పూర్తి అయ్యేవరకు గ్రామ పశుసంపద ననుసరించి వేయవలసిందని అనేకమార్లు representation చేసినప్పటికి forest department వారు దీనిని అమలు జరుపడంలేదు. దీన్ని అనుసరించి పశువులను ప్రతి దినము దొడ్డికి తోలిస్తుండడం చేత అనేక వేలరూపాయలు వసూలు అవుతోంది. ప్రజానీకం చాలా బాధపడుతోంది. కాబట్టి ప్రభుత్వంవారు దీన్ని దృష్టిలోకి తీసుకుని stay order ఇవ్వకపోతే ఇంకనూ అనేకవేల రూపాయలు వసూలు చేయడమే కాకుండా, Cattle Tresspass Act క్రింద అన్నేక,

కేసులు రావడం జరుగుతుంది. వీటిని న్యాయంగా పరిశీలించి stay orders ను జారీ చేయవలసిందిగా ప్రభుత్వంవారిని ప్రార్థిస్తున్నాను. వెంకటగిరి జమీందారీ గ్రామాలలో సుమారు 500 మంది కుటుంబాలవారు కట్టెలు కొట్టుకొని జీవితం గడుపు కుంటున్నారు. జమీందారులు కూడా వారి హక్కులును గుర్తించి యున్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం వారిని అడవులలోకి ప్రవేశించకుండా ఆటంకం పెడుతున్నారు. ముఖ్యంగా వెంకటగిరి ఏ పరిశ్రమలేక వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఈ విషయాన్ని శ్రద్ధతో పరిశీలించి వారికి మామూలుగా వుండే హక్కులను ప్రస్తుతం అనుభవించేట్లు ఏర్పాటు చేసి తరువాత వేరే తగినజీవనాధారం కుదుర్చ వలసిందిగా ప్రభుత్వంవారిని ప్రార్థిస్తున్నాను.

Sri T. NAGI REDDI:— అధ్యక్షా, ఈ బడ్జెటు ఆంధ్ర ప్రభుత్వం తయారుచేసినది కాదని ఈ బడ్జెటు మద్రాసు ప్రభుత్వంవారే తయారు చేసిందని ఆనాటిదే ఈనాడు క్రొత్తగా తయారు చేయడానికి వీలుకానందువల్ల 2 నెలలకు సంబంధించి మాత్రమే యధాతధంగా ఇక్కడ తెచ్చిపెట్టడం జరిగిందని చెప్పడం జరుగుతోంది. కాబట్టి వచ్చే budget కాని ఈ బడ్జెటు మాది కాదని చెప్పారు. అందుచేత ప్రత్యేకంగా నేను ఈ బడ్జెటు వివరాలలోనికి పోవాలనుకోడంలేదు. కాని ఒక విషయాన్నిమాత్రం ముఖ్యంగా ప్రభుత్వంతమపోలసీలను నిర్ణయించుకొనడానికి తమ కార్యక్రమాలను అమలుజరపడానికి వీలైన విషయం మాత్రం చెప్పాలిఅని అనుకుంటున్నాను. మనం ఈ బడ్జెటును ఇక్కడ pass చేసిన తరువాత డబ్బు ఎలా ఖర్చు అవుతోంది, జాగ్రత్తగా ఖర్చు అవుతోందా లేదా అనే విషయం తెలుసుకోడానికి వీలులేని పద్ధతుల్లో ఈ విషయాన్ని నడుపుకొంటున్నాం. అటువంటి విధంగా ప్రభుత్వం జరిపించుకోడానికి ఒక విధానం వున్నది. నేను రెండు సంవత్సరాలబట్టి చూస్తున్న దానిని బట్టి అటువంటి విధానం అనుసరించడానికి వీలులేకుండా వున్నదని నా అభిప్రాయం. Auditor's report వస్తే ఏ విధంగా pass చేసిన పద్దులు ఖర్చుపెడుతున్నారో చర్చించడానికి వీలు వుంటుంది. మనం అను కున్నట్లుగా డబ్బు ఖర్చు అవుతోందా; లేదా అనే విషయం చర్చించడానికి వీలు కాని పరిస్థితుల్లో రెండు సంవత్సరాలు మద్రాసు ఎసంబ్లీలో గడచిపోయాయి. ఆ విధంగా కాకుండా ఆంధ్రప్రభుత్వం శాసనసభకు సంవత్సరం త్వరితంగా అటువంటి వీలు కలిగిస్తారని, అటువంటి వీలు కల్గించని పక్షంలో ప్రజాస్వామికం అమలు

జరపకపోవడం అవుతుందని నా అభిప్రాయం. ఇక మనం సాధారణముగా ప్రభుత్వం యొక్క పాలసీ ను చర్చించడానికి దొరికే ముఖ్యమైన అవకాశం బడ్జెటు సమావేశాలు కనుక ఈ బడ్జెట్టు సమావేశంలో ముఖ్యమైన విషయాలుగురించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ఆ విషయాలు గుర్తుకుతీసుకొని ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలు అనుకునేట్లుగా వ్యవహరించవలసిందిగా ప్రభుత్వానికి గుర్తుచేయడం ప్రథమంగా opposition పార్టీలకర్తవ్యం దాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి ఆచరణలో పెట్టి విమర్శను జాగ్రత్తగా తీసుకోడం అవసరం. ముఖ్యమైన సంఘటనలు ఈ కొద్ది కాలంలో ఎన్నో జరిగినాయి. ఈ సంవత్సరంలో తన వైఖరిని ప్రజలకు సక్రమంగా తెలియచేసి ప్రజల ప్రభుత్వం అని అనిపించుకోవలసిన విధి ప్రభుత్వంపై వున్నది. నావద్ద ఒక మహాజరువున్నది. ఇది నరసాపురం భీమవరం మోటారు వర్కర్సు పంపించిన విజ్ఞప్తి. ఇందులో మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఆంధ్రపత్రికలో పడిన విషయం వున్నది. అది ఏమిటంటే ఆ ప్రాంతానికి వీరు వెళ్ళినప్పుడు ఒక బహిరంగసభలో కొందరు బస్సుకార్మికులు బస్సులను నడవనీయకుండా వున్నారని బస్సు యజమానులు బస్సుకార్మికులకు గుణపాఠం నేర్పాలని సలహా ఇచ్చినట్లుగా ఆంధ్రపత్రికలో పడింది. దీనిని ప్రభుత్వం ఇంతవరకు కాదని ఏ విషయం చెప్పలేదు. అయితే ఒక విషయాన్ని నేను ఇక్కడ ప్రభుత్వం గుర్తుకు తీసుకురావాలి అని అనుకుంటున్నాను, ఒక ప్రాంతానికి పోయినప్పుడు ప్రభుత్వం రెండు వైపుల అభిప్రాయాలు కనుక్కొని తరువాత ప్రభుత్వం తన అభిప్రాయాన్ని చెప్పడం న్యాయమని నేను నిశ్చయంగా అభిప్రాయ పడుతున్నాను. అక్కడ బస్సుయజమానులు చెప్పినదానిని బట్టి ఈవిధమైన అభిప్రాయాలు కలుగచేయుడంవల్ల పోలీసులు యజమానులు సన్నిహితమయ్యే అవకాశం ఎక్కువ అవుతుంది. అసలులో అక్కడఉన్న సమస్య ఏమిటి? బస్సు యజమానుల సంఘ అధ్యక్షుడు తాను రాజీనామా ఇవ్వడానికి పూర్వం చేసినస్టేటుమెంటు ఏమిటి? నోటీసు ఇవ్వకుండా అయిదు నెలలజీతం ఇవ్వకుండా కార్మికులను ఉద్యోగంనుంచి తొలగించారు. దాని ఫలితంగా ఏర్పడినది నరసాపురం ప్రాంతంలో బస్సుయజమానులు కార్మికుల తగాదా. అయిదు నెలల జీతం ఇవ్వకపోడం, పైగా ఉద్యోగంనుంచి నోటీసు ఇవ్వకుండా తొలగించడం. ఈ వివాదంలో ప్రభుత్వంవారు ఏవైపున వుండాలి? ఎవరికి రక్షణ ఇవ్వాలి? నాకు ఎక్కడా ప్రభుత్వం

యజమానుల వైపున కాకుండా కార్మికులవైపున వున్నట్లుగా ఒక దృష్టాంతంకూడా కనిపించలేదు. దానికి నిదర్శనం ఈ తగాదా ఒకటి. ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగా వుండాలంటే యజమానులవైపు మాట్లాడడం గాని వారి తరఫున తీర్పుచెప్పడం కాని న్యాయంకాదని తెలియచేస్తున్నాను. భూపతిరాజు సుబ్బతాతరాజుగారు ఒక ప్రకటన చేసారు. ఆయన ఎన్నోసార్లు రాజీచేయడానికి ప్రయత్నం చేసారు. ఆయన రాజీ సూచనలను అమలుపరచడానికి బస్సుయజమానులు నిరాకరించినారు. నేను రాజీచేయడానికి ప్రయత్నం చెస్తే బస్సుయజమానులు వినలేదని ఆయనకూడా చెప్పారు. అంటే అర్థం? యజమానులు రాజీకి ఒప్పుకోలేదు. ఇప్పుడు రాజీ జరిగింది. యజమానులకు కార్మికులకు ప్రభుత్వానికి మధ్య ఒక ఒడంబడిక జరిగింది. దానిని కూడా అమలులో పెట్టడానికి యజమానులు నిరాకరిస్తూ వచ్చారు యజమానులు కలెక్టరు, కార్మికుల, తమ మధ్య జరిగిన ఒడంబడికను నిరాకరించి, సుబ్బతాతరాజుగారివంటి మధ్యవర్తి తీర్పునుకూడా నిరాకరించి, అయిదు నెలలు జీతం ఇవ్వకుండా నోటీసులేకుండా ఉద్యోగంనుంచి తొలగిస్తే, గాంధీజీచెప్పిన సత్యాగ్రహం కూడా చేయకూడదు, జైల్లో వేస్తామని బెదరించడం జరుగుతోంది. తమతో చేసుకున్న ఒడంబడికను భగ్నంచేసినా ప్రభుత్వం యజమానులను జైల్లో పెట్టడానికి సిద్ధంగాలేదు. కార్మికులు తమహక్కులను రక్షించుకోనడానికి చేసే ప్రయత్నాలు భగ్నంచేయడం చాలా అన్యాయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు విజయవాడలో జరిగేది జాగ్రత్తగా పరిశీలించండి. ప్రభుత్వం యజమానులవైపున వున్నదా, కార్మికుల వైపున వున్నదా అనే విషయం జాగ్రత్తగా చూడండి. ఈనాడు జరిగిన lock-outs వల్ల ఏర్పడిన పరిస్థితుల్లో 67 మందిని arrest చేసారని తెలియ చేస్తున్నాను. ఇది ప్రజల ప్రభుత్వం అని అనిపించుకునేందుకు ప్రభుత్వం అనుసరించవలసిన policy ఏమిటి? విజయవాడ లేబరు ఆఫీసరుకు union వెంటనే తెలియజేసింది 11 మందిని ఉద్యోగంలోనికి తీసుకోడానికి యజమానులు నిరాకరించారు. పోతే Assistant Labour Commissioner విచారించి ఏమి చెప్పారు? దానిని అనుసరించి యజమానులు 11 మందిని ఉద్యోగంలోనికి తీసుకున్నారా? లేదు అంటే ఏమిటి? ప్రభుత్వోద్యోగులు చేసిన conciliation ను నిరాకరించే యజమానులమీద ప్రభుత్వానికి కనికరం వున్నది. ప్రభుత్వోద్యోగులు చెప్పినవి అంగీకరించి, పోట్లాడవక ఎక్కడ

ఏమేమి చేయాలో తెలియక అన్యాయం చేసినారని lockout చేసిన ప్రాంతాల్లో సత్యాగ్రహంచేస్తే, ఆ కార్మికులను అణచడానికి యజమానులకు సహాయంగా పోలీసులు తక్షణం వస్తారు. వారిని జైల్లో వేయడానికి పోలీసులకు సంకోచంలేదు. అంటే అర్థం? యజమానులు ప్రభుత్వం చేసిన సూచనలను నిరాకరిస్తే వారిని శిక్షించడానికి గాని సూచనలను అమలు పరచడానికి హక్కులేదు. కాని, అయ్యా, అన్యాయంగా నన్ను తొలగించారని చెప్పకోడానికి హక్కులేదు. పోలీసులు సర్వదా సిద్ధం. ఎక్కడా సంకోచం అనేది వుండదు. ఈ ప్రభుత్వం యజమానుల వైపున ప్రవర్తిస్తోందా, కార్మికుల వైపున ప్రవర్తిస్తోందా అనే విషయంనేను చెప్పనవసరంలేదు. దీన్ని ప్రజల ప్రభుత్వం అని చెబితే ప్రజలు అంగీకరించరు. మాటలకు తగినట్లు చేతలు వుండాలి. యూనియను వారిని విడుదల చేయవలసిన కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వం వారిపై వున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం దీనినిగురించి చర్యలు తీసుకోకపోతే మనది ప్రజాప్రభుత్వం అని చెప్పినా ప్రజలు అంగీకరించరని మనవి చేస్తున్నాను.

హరిజన విద్యార్థులకు పెద్యార్థులుకాస్టు విద్యార్థులకు డబ్బు యిస్తున్నాము అంటున్నారు. నాకు అనంతపురం కాలేజీ విద్యార్థుల దగ్గరనుంచి అక్కడ స్టూడెంట్సును డబ్బుకట్టకపోతే తీసివేశారని ఒక వుత్తరం వచ్చింది. స్టూడెంట్సును బయటకు పంపించు నంతవరకు ప్రభుత్వం చర్య తీసుకోలేదు. 70,80 మంది విద్యార్థులకు కష్టనష్టాలు కల్గించిన దానికి బాధ్యులెవరు? దీనిని గురించి వెంటనే విచారణ జరిపించమని అడుగుతున్నాను. రెవెన్యూబోర్డులోవుండే గుమాస్తాలకు రానున్న సంక్రాంతి పండుగలకు శెలవులు లేవని ఈరోజు ఉదయం ఒకవార్త వచ్చింది. సంక్రాంతి శెలవలలో పనిచెయ్యడానికి ఉద్యోగస్తులు అంగీకరించారా? ఒకవేళ అంగీకరిస్తే వాళ్ళకి అదనపుజీతాలు యిస్తారా? మంత్రిగారు కాని రెవిన్యూబోర్డు సభ్యుడుగాని వెళ్ళి అడిగితే వారికి భయపడి సిద్ధంగానే వున్నామని చెప్పవచ్చు. ఆంధ్రులకు చాలా ముఖ్యమైన యీ పండుగకు శెలవులు యివ్వక పోవడం మంచిదికాదు.

అసాధారణ పరిస్థితుల్లో తప్ప ఒక ఉద్యోగికి ఉద్యోగకాలం, ఆయిపోయాక అతని ఉద్యోగకాలాన్ని పెంచకూడదు. కాని మన రాష్ట్రంలో Director of Medical Services యొక్క ఉద్యోగకాలాన్ని ఒక సంవత్సరం పొడిగించ నున్నట్లు తెలిసింది. అదినిజమైతే చాలా

విచారకరం. ఈ డైరెక్టరు మీద ఎన్నో charges వున్నాయి. వాటికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటో చెప్పలేదు. ఈయననే తిరిగి వేసుకోక పోతే ఆంధ్రదేశంలో ఇంతకంటె సమర్థులులేరా? ఏదో ఒక కారణంవల్ల వుంచామని చెప్పక అతనిమీద వున్న charges ను బట్టి అతడు ఉద్యోగంలో వుండడానికి అర్హుడు కాడని నిర్ణయించాలి. అతని మీద వున్న Charges ఇవి :— (1) అతను విశాఖపట్నం హాస్పిటల్‌లో Superintendent గావుండగా ఒక సం॥లో రు 5000/- లో involve అయ్యాడని.........

Hon. Sri T. VISWANATHAM :— అధ్యక్షా, ఇక్కడ Appropriation Act చర్చించే సమయంలో దానికి సంబంధం లేకుండా ఒక పబ్లిక్ ఆఫీసరుమీద 1 2, 3 అని charges చదివిఇక్కడ insult చేయడం మంచిదికాదు. ఇది ఏకపక్షం అవుతుంది. ఆయనమీద ఏమైనావుంటే మాకు తెలియపర్చాలి. ఇట్లా ఇక్కడ చెప్పడం అసమంజసము out of order అని మనవి చేస్తున్నాను.

Mr. CHAIRMAN —When the party is not here the allegations against him are uncalled for.

Sri T. NAGI REDDI —ఒక లంచగొండి ప్రభుత్వోద్యోగిని గురించి ప్రభుత్వానికి తెలియజేసిన తర్వాతకూడా ఏమీ చర్యతీసుకోక పోతే ఏమి చెయ్యాలి. దీనిని prove చెయ్యడానికి సిద్ధంగా వున్నప్పుడు నేను మాట్లాడడానికి అవకాశం లేదని చెప్పడం న్యాయంకాదు. ఏ ఉద్యోగస్తుడు ఇక్కడ మెంబరుగా వుంటాడు? ఏ ఉద్యోగస్తుని గురించి కూడా ఇక్కడ చెప్పడానికి వీలులేకపోతే M. L. A. గా ఎందుకుండాలి. ప్రభుత్వం ఎందుకు ఇవన్నీ ఇతని జీవితాన్ని పొడిగించడానికి...

The Hon. Sri T. VISWANATHAM :— Do not ask for such conditions. It is blackmailing

Sri T. NAGI REDDI :— నా అభిప్రాయాన్ని చెప్పడానికి నాకు స్వతంత్రంవుంది. ఇంకొక సంవత్సరం అతని జీవితాన్ని పొడిగించడానికి ప్రభుత్వం పూనుకుంటోందా?

Mr. CHAIRMAN :— The hon. Member should finish his speech soon.

Sri T. NAGI REDDI:—When interruption takes place and my speech is not over; I request that I should be given another five minutes. I cannot be stopped like this. The Hon. Finance Minister is going to increase the term of office of a particular man. I am saying that his term should not be extended. I leave it at that. If I am not allowed, I will publish all these things even if I am thereby to be taken to a court of law and accused there. But I must tell you one thing that I must have the right to speak of such things in future.

జిల్లాలనుంచి 200 మంది ఉద్యోగస్తులను మనం secretariat కు తీసుకున్నాం. వారి వెనకటి ఉద్యోగం consider చెయ్యకుండా new recruits గానే తీసుకున్నట్లు వార్తవచ్చింది. వాళ్ళు ఇటువరకెన్ని సంవత్సరాలు పనిచేసినా ఎంత అనుభవంవున్నా అది లెక్కలోకి రాదని చెప్పడం చాలా అన్యాయం. కాబట్టి వారి వెనుకటి సర్వీసుకూడా లెక్కలోకి తీసుకుని వాళ్ళకు న్యాయం కలగచెయ్యాలి. అందుకు అనుగుణంగా service rules ను మార్చాలి.

బడ్జెటులో రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఏయే ప్రణాళికలు గత సంవత్సరం అమలు చేశాము, ముందేమి చెయ్యబోతున్నాము, అభివృద్ధి ఏమిటి మొదలైన వివరాలు ప్రజాదృష్టికి తీసుకురావడానికి వచ్చే బడ్జెటు సమయానికైనా ఆర్థిక మంత్రిగారు ఒక రిపోర్టు మన యెదుట పెట్టగలరని ఆశిస్తున్నాను.

The Hon. Sri T. VISWANATHAM — అధ్యక్షా, ఈ సమావేశంలో చాలా మంది మిత్రులు విమర్శలు చేశారు. Appropriation Act సందర్భంలో ప్రభుత్వం బడ్జెట్‌లో సూచించిన policies గురించిగాని, సూచించవలసిన policies గురించిగాని చెప్పడం సమంజసము. ఆ విధంగా చెప్పిన సభ్యులకు నా కృతజ్ఞత. కొందరు తమ మనస్సులలో వున్న ఆపేక్షను వెల్లడిస్తూ ప్రసంగించారు. మరికొందరు కొంచెం కోపం వెల్లడించారు. కోపం రావడంవల్ల లాభంలేదు. సభాసాంప్రదాయాల ప్రకారంగా కొన్నిరకాలైన చర్చలు ఇక్కడ చేయకూడదని స్పీకరుగారు చెప్పారు. ప్రత్యేకంగా ఏఉద్యోగస్తుని మీదనైనా complaints

ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే అయనమీద చర్య తీసుకోవచ్చు. దానిని గురించి దురభిప్రాయాలు వుండకూడదు. శాసనసభలో వొక్కొక్కసారి వొక్కొక్క ఉద్యోగస్తుని గురించి allegations చేయడం దానికి మంత్రి సమాధానం చెప్పడం చేస్తూకూర్చుంటే మనపని సాగదు. పరికదా ఇది వొకకోర్టుగా తయారవుతుంది. ఇది శాసనసభ అని దీనికి కొన్ని సాంప్రదాయాలున్నాయని, వాటిని మనం పాలించాలని మరచిపోకూడదు. 42 వ Head క్రింద పోవలసింది 45 వ head క్రింద పోతోంటుంది ఇవన్ని లెక్కచూచుకొనేసరికి చాలా ఆలస్యం అవుతుంది. అయితే ఆలస్యం తగ్గించవలసి ఉంది. ఇకపైన ఎక్కువ ఆలస్యం అవుతుందనే భ్రమలో మనం ఉండక్కరలేదు.

కోటయ్యగారు చేనేతవారిని గురించి చెప్పారు. వారుచెప్పింది Finance Corporation ఏర్పాటు చేయవలసినదని. కాని కేవలం వీవర్సు కోసం అయితే అది సర్వజన ప్రయోజనకరం ఔనా కాదా అని కూడా ఆలోచించాలి. ఇవన్నీ చేయడానికి ఆలోచిస్తాం అని మనవి చేస్తున్నాను. చేనేత పారిశ్రామికులకు డబ్బు ఇవ్వవశం లేదని చెపుతున్నారు. సెస్ ఫండులోనించి వచ్చే డబ్బు ఉపయోగించడానికి గవర్నమెంట్ ఆలోచిస్తున్నది. అసలు ఈ ఇండస్ట్రీస్‌నిధి కోసం కేటాయించిన మొత్తం నుండి సహాయం లేనటువంటి వాళ్ళకోసం అనిచెప్పి 5 వేల రూపాయలకు తక్కువ మొత్తం ఇవ్వడానికి ఏర్పాటైనది. ఈ వీవర్సుకు కావలసిన సహాయం కోసం ఒక సమగ్రమైన ఏర్పాటుచేసి మీకు మళ్ళీ బడ్జెట్ రోజున కనపరుస్తాం.

Boundary ప్రాంతాల్లో మనవాళ్ళకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కొందరు మిత్రులు మాట్లాడారు. ఆవిషయమై మన ప్రభుత్వంవారు చర్య తీసుకుంటున్నారని అందరికీ కూడా తెలిసే ఉంటుంది. అది పత్రికల్లో కూడా వచ్చింది. దానివిషయమై విమర్శ సేకరణ అయిన తరవాత ఒక కమిటీని వేస్తాం, అని చెపుతున్నాను. బంజరు భూముల పట్టాలగురించి కూడా చెప్పారు. మీరు చెప్పిన విమర్శనలు అన్నీ కూడా ఆయాశాఖ మంత్రులకు పంపిస్తాను.

నందికొండ విషయమై విలంబం జరుగుతున్నదని చెప్పారు. వాటివిషయమై ఏ విధమైన విలంబన జరగదనీ high level canal విషయములో ఈ గవర్నమెంటు చేయవలసింది చేసినది. Planning Commission వారి approval రాకముందే ఖర్చుకు మంజూరు అయింది. దాని విషయంలో కూడా వేరే భ్రమలో ఉండక్కరలేదని చెప్తున్నాను. ప్రతి పక్షంలో ఎవరెవరు ఏవిధంగా చెప్తున్నారో గవర్నమెంటు వారు ఆలోచిస్తూనే ఉంటారని మీకు తెలుసు. మీరు ప్రతి విషయంలోను అంతా ఆలోచించడమే తప్ప మరేమీ లేదని కొందరు మిత్రులు చెప్పారు. కాబట్టి ఈ ఆలోచనను అంత సులభంగా చూడవద్దని చెప్తున్నాను. ఈ test తిరిగి మీరు రెండు మూడు నెలల్లో ఎలాగు చూస్తారు. అప్పుడు ఈ అడుగు ఎంత ముందుకు వెళ్ళిందో తెలుస్తుంది. అందుచేత మళ్ళీ మార్చి నెల్లో వచ్చేటప్పటికి విమర్శకు వేరే కారణాలు ఏమైనా దొరుకుతాయేమో కాని ఇప్పుడు ఉన్న ఆలోచనల విషయమేమీ దొరకవు. ఇప్పటి కారణాలు అప్పుడు మాత్రం ఉండవని నేను మనవి చేస్తున్నాను.

Backward areas కు ఒక కమిటీ వేసి ఇదివరకు వేసిన ప్రణాళికలు ఉన్నాయి. వాటన్నిటిని మార్చి నెలాఖరుకు కొంత కార్యక్రమము నడపడానికి ప్రభుత్వం పూనుకొన్నదని నేను మనవిచేస్తున్నాను. నందికొండ విషయం ఏ విధంగాను జాగు జరగదని మనవి చేస్తున్నాను. Assets and liabilities విషయమై ఒక స్టేట్‌మెంటు ఇప్పటివరకు జరిగిన కార్యక్రమము, మార్చి నెల్లో మీరు మళ్ళీ వచ్చినప్పుడు ఎంతవరకు ఏ కార్యక్రమం జరిగిందో ఇంకా ఎంత జరగాలో మీకు తెలియ చేస్తాం.

Land revenue విషయంలో బంజరుల పోలసీ గురించి ఏడాది లోపున చేస్తాం అనిచెప్పాము. కాబట్టి అందులో ఆలస్యం అయింది ఏమీ లేదు. మిగులు భూమి అంతా కూడా భూమిలేని వాళ్ళకు అందచేద్దాం అని గవర్నమెంట్ అనుకొంటోంది. కాని మరొక విధంగా గవర్నమెంట్ అనుకోవడం లేదు.

శ్రీ సిద్ధన్న గౌడుగారు చాలా పెద్దవారు. వారు మామూలుగా అన్నీ చెబుతూవుంటారు. వారు ఆరంభములోనే ఒక సామెతతో ప్రారంభించారు. "అన్నీ వున్నాయి, అల్లుని నోట్లో శని వుంది" అని చెప్పారు. వారు యేయింటికి పెద్ద అల్లుడోయని నేను ఆలోచించాను. ఆయన అన్ని సంగతులు చెప్పి చివరకు ఆయనకూడ ఒక పెద్ద అల్లుడు లాగున కనుపిస్తున్నాడు కదా అని నేను ఆలోచించాను. హరిజన మిత్రులు కొందరు మాట్లాడుతూ, శ్రీ ప్రకాశం పంతులుగారు వచ్చారు. కాబట్టి, హరిజన అభ్యుదయానికి నిధి ఒక కోటి రూపాయలవరకు కేటాయిస్తారని అనుకొంటున్నామని చెప్పారు. ఒక కోటిరూపాయలు మాత్రము అని నేను వివరించలేదు. నేను మొదట నా వుపన్యాసంలోనే చెప్పాను. అంత పెద్ద మొత్తంగా వుండదు. మన యొక్క స్థితి, మన State యొక్క స్థితి మనందరికి బాగా తెలుసు. మనరాష్ట్రానికి వచ్చే ఆదాయము 20 కోట్ల రూపాయలు, ఖర్చు 22 కోట్లు వరకు అవుతోంది. ఇట్టి పరిస్థితులలో మనం వారికి యెంతవరకు ఆ నిధిని యేర్పాటు చేయగలమో చెప్పలేను గాని, మొత్తం మీద ఒక కోటి రూపాయలు కాకపోయిన, దాదాపు అంత పెద్ద మొత్తంగానే కేటాయించబడుతుందని చెప్పగలను.

శ్రీ గున్నయ్యగారు మాట్లాడుతూ, గ్రామ గ్రామానికి ఒక్కొక్క యిల్లు సుమారు 5 వందల రూపాయలు ఖరీదుచేసే 10 యిండ్లు చొప్పున అన్ని గ్రామాలలోను కట్టవలసిందిగాను చిన్న చిన్నవి 10, 15 కు తక్కువగాకుండాను కట్టించ వలసినదిగా సూచించారు. Housing scheme ఒకటి ప్రభుత్వ కార్యక్రమాలలోవుంది. హరిజనులు సాధారణంగా మంచి స్థలములలో వుండరు. గ్రామాల బయట ఒకమూలగా మురుగు ప్రదేశాలలో చాల కిక్కిరిసి వుంటారు. మొట్టమొదట, వారికి housing scheme ఒకటి ముఖ్యంగా యేర్పాటు చేసి, ఒకనిధి కేటాయించి, ఆనిధినుండి ఒకే సంవత్సరములో గాకుండా ఆలాగున ప్రతి సంవత్సరము యింతంత ఖర్చు అని యేర్పాటు చేస్తూ, యీ housing scheme ను successful గా చేయాలని ప్రభుత్వము ఆశిస్తున్నది.

హరిజన వాడలలోను, ప్రతి గ్రామంలోను తగినంత medical facilities కూడా వారు ప్రత్యేకంగా చేయమంటున్నారు. మామూలుగా ఎలోపతి డాక్టర్లనే గాకుండా, ఆసుపత్రులలో ఆయుర్వేద డాక్టర్లను కూడా వేయమని చెప్పారు. అది నాకు కూడా సంతోషమే. దానిని గురించి మేము ఆలోచిస్తున్నాము. కొన్ని గ్రామాలలో, అంటేకొమరవోలు తోటూడ గ్రామములను గురించి, కొన్ని instances చెపితే, వాటికి ప్రత్యేకంగా సౌకర్యములను యేర్పాటు చేయడం కష్టం. కాని, యెక్కడెక్కడ హరిజనులకు అన్యాయములు జరుగుతున్నవో, వారిని భూములనుండి తొలగించుచున్నారో, అట్టి విషయములన్నీ ప్రభుత్వమువారికి తెలియపరుస్తే, అప్పటి కప్పుడు ప్రభుత్వము చర్య తీసుకొనుటకు వీలవుతుందని నేను చెబుతున్నాను.

తరువాత, శ్రీ సరదా వారిగారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఆరనియార్ ప్రాజెక్టును గురించి మాట్లాడారు. అందులో 100 కి 5% అయినా వస్తుందోర్వాదో నాకు తెలియదు. మన చిత్తూరు ప్రాంతమువారికే కొంచెము నష్టము వచ్చేటట్లుగా తెలుస్తుంది, ఈ విషయమై మద్రాసు ప్రభుత్వముతో సంప్రదించి ఆ dam height raise చేయవలసిందిగా చెప్పారు. దీని విషయములో మద్రాసు ప్రభుత్వమువారితో సంప్రదించ గలనని చెప్పుతున్నాను.

చాలమంది మిత్రులు forests ను గురించి చెప్పారు. Forests లో పూర్వముపుండే grazing facilities లేవని చెప్పారు. నాకు వాటిని గురించి స్వయముగా తెలుసు. వాటి విషయమై వెంటనే ప్రభుత్వము తగినంత చర్యలు తీసుకొని, కొంతవరకు ఆ యిబ్బందులు తొలగించుటకు ప్రయత్నము చేస్తుందని నేను మనవిచేస్తున్నాను.

మిత్రులు కొందరు unemployment గురించి చెప్పారు. దానిని గురించి నేను వెంటనే చెప్పలేను. కాని, అది నేను వ్యక్తిగతంగా చెప్పడం యిష్టంలేక, ఆ సంగతి విషయమై మాట్లాడుటకు యిష్టంలేక వదలిపెట్టాను. ఈ విషయం ప్రభుత్వమువారి ఆలోచనలోవుంది. వచ్చే మార్చి నెలలోగా కొంత

వరకు ఒక విధమైన ప్రణాళిక తయారు చేయుడానికి ప్రయత్నం చేస్తాను. అది మాత్రము నేను యింకా ఆరభించలేదని మనవిచేస్తున్నాను.

క్రిందటి నెల 28-వ తేదీన యీ అసెంబ్లీ సమావేశమునకు వచ్చాము. ఇప్పటికి 14 రోజులుగా ఇక్కడ కూర్చున్నాము. మిత్రులకు తగినంత సదుపాయాలు లేకుండా యీ ఎసంబ్లీలో కూర్చున్నాము. అయినప్పటికి మీరందరు శాంతితో, ఓరిమితో కూర్చున్నందులకు మీ అందరికి నా అభివందనలు. ఈ సభా కార్యక్రమమును జయప్రదముగా నడిపించినందులకు, మీకు, స్పీకరుగారికి నా కృతజ్ఞతాభి వందనములు. ఆలాగుననే, డిప్యూటీ స్పీకరుగారు ఆ అధ్యక్షస్థానములో కూర్చున్నపుడు, వారు సభకు, మనకు కన్నుల పండువుగా వుంటారు. వారికికూడా నా కృతజ్ఞతాభి వందనలు తెలియ జేస్తున్నాను. ఇక్కడ తగినంత సౌకర్యాలు లేకపోయి నప్పటికీ Press విలేఖరులు కూడా మనతోపాటు యిక్కడ కూర్చుని, యీ ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భంలో మనతోపాటు కష్టసుఖాలు అనుభవిస్తున్నారు. వారందరికీ నా అభినందనలు. వారియొక్క సానుభూతి,సహకారంతో యిప్పటికి యీ Budget passఅయింది. ఈ Appropriation Bill ను కూడా, మీరంతా pass చేస్తున్నారు కాబట్టి, అందుకు నా ధన్యవాదాలు సభవారందరికీ, అధ్యక్షులవారికి తెలియ జేస్తూ, యింతటితో ముగిస్తున్నాను.

Mr. SPEAKER :— The question is :

"That the Andhra Appropriation Bill, 1954, be taken into consideration at once."

The motion was carried.

Mr. SPEAKER :— I will now put clause 2 to the vote of the House.

Clause 2 was then put and carried.

The Schedule was put and carried.

Clause 1 was put and carried.

The Preamble was put and carried.

The Hon. Sri T. VISWANATHAM :— Sir, I move :

"That the Andhra Appropriation Bill, 1954, be passed into law".

Mr. SPEAKER :— The question is :

"That the Andhra Appropriation Bill, 1954, be passed into law."

The motion was carried and the Bill was passed into law.

Announcement re : RULES COMMITTEE.

Mr. SPEAKER :— Before I adjourn the House and before we disperse I am announcing the names of the hon. Members who are on the ad hoc Committee of Rules.

1. The Hon. Sri T. Prakasam.
2. The Hon. Sri N. Sanjeeva Reddi.
3. The Hon. Sri T. Viswanatham.
4. Sri T. Nagi Reddi.
5. ,, P. Venkateswarlu.
6. ,, K. Krishna Rao.
7. ,, Vavilala Gopalakrishnaiah.
8. , P. Suryachandra Rao.
9. ,, P. V. G. Raju.
10. ,, R. Lakshminarasimham Dora.
11. ,, Y. Audinarayana Reddi.
12. ,, P. Pundarikakshacharyulu.
13. ,, M. R. Appa Rao.
14. ,, M. Ramalinga Reddi.
15. ,, K. Varadachari.
16. ,, P. Ranga Reddi.
17. ,, M. Veerabhadram.
18. ,, P. Venkatasubbayya.

I now adjourn the House *sine die*.

The House then adjourned.

APPENDIX I

[Vide answer to starred question No. 105 put by Sri K. Krishna Rao in the Legislative Assembly held on 11-1-54]

GOVERNMENT OF ANDHRA

Education, Health and Local Administration Department.

(Copy of Rule 3 of rules issued with G. O. No - 520: Local Administration Dated 24th March, 1951)

* * * *

3. The President, Vice - President, temporary President, President - delegate or other member of a Panchayat, the Special Officer of a Panchayat or an outsider appointed as a member of the committee or a member appointed to constitute a Panchayat Court, may travel on business connected with the Panchayat or the Panchayat Court, as the case may be, to places outside the jurisdiction of the Panchayat and claim travelling allowances for journeys so performed, if such journeys were undertaken with the previous permission of the District Panchayat Officer concerned

Provided that such previous permission shall not be necessary :—

(a) for any journey undertaken by the President of the Panchayat to draw land-cess, surcharge on stamp duty and other amounts due to the Panchayat from the Government sub-treasury if the amount of travelling allowance claimed would not exceed the money order commission payable on the amounts due to the Panchayat from the Government sub-treasury and

(b) for the journey undertaken by the Presidents and vice-Presidents of Panchayats in connection with the work relating to Panchayat courts.

(True Extract)

APPENDIX II

A Bill to authorize the appropriation of certain moneys out of the Consolidated Fund of the State for the service of the half-year commencing on the 1st October 1953.

WHEREAS it is necessary to authorize the appropriation of certain moneys out of the Consolidated Fund ot the State for the service of the half-year commencing on the 1st October 1953; It is hereby enacted as follows:—

1. Short title.—This Act may be called the Andhra Appropriation Act, 1954.

2. Appropriation out of the Consolidated Fund for the half-year commencing on the 1st October 1953.—The State Government may appropriate out of the Consolidated Fund of the State for the half-year commencing on the 1st October 1953 a sum not exceeding twenty-seven crores, forty-five lakhs, forty-four thousand and eight hundred rupees to meet.—

(a) the grants made by the Andhra Legislative Assembly for the said half-year, as set forth in column (3) of the Schedule; and

(b) the expenditure charged on the Consolidated Fund of the State for the said half-year, as set forth in column (4) of the Schedule.

THE SCHEDULE

(see section 2)

Demand number	Services and purposes	Sums not exceeding: Voted by the Legislative Assembly	Charged on the Consolidated Fund of the State	Total
[1]	(2)	[3]	[4]	[5]
		RS.	RS.	RS.
I	Land Revenue ...	29,28,000		29,28,000
II	State Excise Duties	16,40,600		16,40,600
III	Stamps	5,12,800		5,12,800
IV	Forest	12,47,700		12,47,700
V	Registration... ...	7,19,800		7,19,800
VI	Motor Vehicles Acts	2,44,500	12,23,500	14,68,000
VII	General Sales Tax and Other taxes and duties.	24,46,100		24,46,100
VIII	Irrigation	65,84,400	69,10,600	1,34,95,000
	Debt Charges ...		55,20,200	55,20,200
IX	Heads of States, Ministers and Headquarters Staff. ...	17,67,300	4,52,100	22,19,400
X	State Legislature ...	5,05,000	5,800	5,10,800
XI	District Administration and Miscellaneous.	1,31,72,500		1,31,72,500
XII	Administration of Justice.	24,15,000	10,300	24,25,300
XIII	Jails	13,68,400		13,68,400
XIV	Police	1,23,33,500		1,23,33,500
XV	Education	2,37,96,000		2,37,96,000
XVI	Medical	39,64,600		39,64,600
XVII	Public Health ...	21,33,000		21,33,000
XVIII	Agriculture and Fisheries	61,84,700		61,84,700
XIX	Veterinary	9,66,300		9,66,300
XX	Co-operation ...	34,91,000		34,91,000
XXI	Industries	24,17,500	1,34,300	25,51,800
XXII	Harijan Uplift ...	22,80,100		22,80,100
XXIII	Labour including Factories ...	3,31,100		3,31,100

Demand number	Services and purposes	Sums not exceeding		
		Voted by the Legislative Assembly	Charged on the Consolidated Fund of the State	Total
(1)	(2)	[3]	[4]	[5]
		RS.	RS.	RS.
XXIV	Civil Works—Works	1,54,71,500		1,54,71,500
XXV	Civil Works—Establishment and Tools and Plant	38,76,500		38,76,500
XXVI	Civil Works—Grants-in Aid	15,05,000		15,05,000
XXVII	Electricity	48,91,800	63,87,400	1,12,79,200
XXVIII	Famine	14,99,200	5,00,000	19,99,200
XXIX	Pensions	39,64,200	63,800	40,28,000
XXX	Stationery and Printing	7,80,000		7,80,000
XXXI	Miscellaneous ...	52,87,900		52,87,900
XXXII	Community Development Projects ...	20,68,900		20,68,900
XXXIV	Compensation to Zamindars	8,00,000		8,00,000
XXXV	Capital Outlay on Irrigation	1,62,71,500		1,62,71,500
XXXVI	Capital Outlay on Industrial Development	7,35,000		7,35,000
XXXVII	Capital Outlay on Civil Works ...	55,09,700		55,09,700
XXXVIII	Capital Outlay on Electricity Schemes.	4,19,25,100		4,19,25,100
XL	Commuted Value of Pension	3,78,000	1,800	3,79,800
XLI	Capital Outlay on Schemes of State Trading	3,71,03,200		3,71,03,200
XLII	Loans and Advances by the State Government ...	1,78,17,600		1,78,17,600
	Grand Total ...	25,33,35,000	2,12,09,800	27,45,44,800